
(ఆంధ్రజ్యోతి- రాజమహేంద్రవరం)

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
మంగళవారం 22 ఆగస్టు 2017 • 16





ఈ కష్టాలు దేవుడెరుగు

ఎన్నికల ప్రచారం, విశేషాలు - 8,9,16ల్లో

ఇంకా పనిచేయని సర్వర్.. రిటర్న్స్ దాఖలకూ తిప్పలు


25 వరకూ గడువు పెంపు.. ఎంత అమ్మారో తెలియదు

ఎంత జీఎస్టీ చెల్లిస్తున్నారో తెలియదు.. మారని ఎంఆర్పీలు

తగ్గిన ధరలూ అమలు కావడంలేదు



వస్తు,సేవల పన్ను (జీఎస్‌టీ) అమల్లోకొచ్చి 50 రోజులు దాటింది. ఈ నెలాఖరుకి రెండు నెలలు పూర్తవుతాయి. కానీ అధికార్లకే అవగాహన లేదు. వ్యాపారుల్లో గందర గోళం. వినియోగదారులకు అయోమ యం. రాష్ట్ర పన్నుల శాఖాధికారులు, సర్వీసు టాక్స్ అధికారులు కేవలం వ్యాపారుల మీదే దృష్టిపెట్టారు. వారు జీఎస్టీ పరిధిలోకి వచ్చారా లేదా, రిటర్న్స్ దాఖలు చేశారా లేదా అనే విషయాల వరకే పరిమితం అవుతున్నారు. కానీ జీఎస్టీలేని బియ్యం, పప్పుల వంటి ధరలు తగ్గాల్సివుంది. వాటి ఫలితం వినియోగదారులకు చేరుతుందా లేదా అని పట్టించుకునే వారే లేరు. - 15లో



అధినేతలు వస్తున్నారు



ఎన్నికల ప్రచారంలో మంత్రి రాజప్ప



మంత్రి మాణిక్యాలరావు

ఈనెల 24న చంద్రబాబు కాకినాడ రాక

23న వైసీపీ అధినేత జగన్ పర్యటన

ఐదు డివిజన్లకు ఒక మంత్రి, డివిజన్‌కి ఎమ్మెల్యే

జోరుపెంచుతున్న టీడీపీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ అధినేతలు ప్రచారానికి రావడానికి రంగం సిద్ధమైంది. ఈనెల 23న నంద్యాల పోలింగ్ జరుగుతోంది. ఇప్పటికే అక్కడ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈనెల 23 బుధవారం వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి తమ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయడానికి కాకినాడ వస్తున్నట్టు ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. 23న వచ్చి 24, 25 తేదీలలో జగన్ ఇక్కడే ప్రచారం చేస్తారని చెప్తున్నారు. రోడ్‌షోలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాలని వైసీపీ భావిస్తోంది. వైసీపీ కూడా ఇతర జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు, పార్టీ నేతలను - మిగతా 15లో



యువతి మృతదేహం

- 7లో

పాడుబడిన బావిలో యువతి మృతదేహం.. హత్యచేసి గోనె సంచిలో మూటకట్టి పడేశారు

అంబులెన్సులో గంజాయి



రూ. 40 లక్షల గంజాయి పట్టివేత

అంబులెన్సులో రవాణా.. పోలీసుల అదుపులో అంబులెన్సు, మరో వాహనంతోపాటు ఆరుగురు నిందితులు - మెయిన్X లో

'ఇంటి'కి రండి!

HOUSING FOR ALL

ఇళ్ల నిర్మాణానికి ముందుకురాని లబ్ధిదారులు

మెటీరియల్ ధరల పెరుగుదలే కారణమా

కాగితాలకే పరిమితమవుతున్న గృహనిర్మాణాల ప్రగతి

పట్టణ హౌసింగ్‌కు స్పందన అంతంతమాత్రమే

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న గృహనిర్మాణ పథకాల పట్ల లబ్ధిదారులు ఆసక్తి కనబర్చకపోవడంతో మంజూరైన ఇళ్లకు పునాదులు పడడంలేదు. జిల్లాలోని వివిధ మండలాలతోపాటు మున్సిపాలిటీల్లో అమలుచేస్తున్న గృహనిర్మాణ పథకాల లబ్ధిదారుల కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు. గడువులపై గడువులు పొడి గించినా స్పందన తక్కువే. హౌసింగ్ లోన్లు మంజూరు విషయంలో విధించిన సవాలక్ష నిబంధనలతోపాటు ప్రస్తుతం గృహ నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ నుంచి మేస్త్రీల వరకు ధరలు పెంచేయ డంతో నిరుపేద లబ్ధిదారులు ఇళ్లు నిర్మించు కునేందుకు వెనుకడుగు వేస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన మూడేళ్ల అనంతరం జిల్లాలో గృహనిర్మాణ పథకా లను భారీగా అమలుచేయడానికి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణంతో పాటు అర్బన్ హౌసింగ్ పథకం కింద జిల్లాలో వేలాది ఇళ్ల - మిగతా 15లో

మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో సోమవారం 408 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.5లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.32వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	25
ఓల్డ్‌సీసీ	47	19
న్యూసీసీ	47	14
ప్రకాశ్‌సదన్	86	20
ఎస్‌జీహెచ్	59	22
హరిహరసదన్	140	115
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి సోమవారం 608మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.30001 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.21136 వచ్చినట్లు ఇఎ్స్ చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్ రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్ రైతు ధర రూ.3.59

స్మార్ట్ పవర్!

- సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ సేవలు మరింత సులభం
- పూర్జామిత్ర యాప్‌తో కరెంటు సమస్యలకు చెక్
- నూతన సర్వీసు నమోదు నుంచి ఫిర్యాదుల వరకు ఆన్‌లైన్‌లోనే..



సామర్లకోట: విద్యుత్‌శాఖ సాంకేతిక పరిజ్ఞానంతో ముందడుగు వేస్తోంది. మెరుగైన సేవలు అందుబాటులోకి తెస్తోంది. విద్యుత్ బిల్లుల వివరాలు, చెల్లింపులు మొదలైన వివరాలు ఆన్‌లైన్‌లో చూసే విధంగా పూర్జామిత్ర, భీమ్ వంటి యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ కోతల సమయాలను కూడా స్మార్ట్‌ఫోన్‌ ల ద్వారా తెలుసుకోవచ్చు.

గతంలో విద్యుత్ బిల్లు చెల్లించాలంటే గంటల కొద్దీ వరుసల్లో నిలుచొని వేచి ఉండాలి. ఎప్పుడు విద్యుత్ కోతలు ఉంటాయో తెలియదు. ఇప్పుడు ఆ సమస్యలకు విద్యుత్‌శాఖ చెక్ పెడుతోంది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారులకు విద్యుత్ సేవలను అందించేందుకు ముందడుగు వేస్తూ ఉంది. నూతన విద్యుత్ సరఫరా పొందేందుకు కనెక్షన్ దరఖాస్తు నుంచి బిల్లులు చెల్లింపులు, ఫిర్యాదులు నమోదులు ఇలా అన్నీ ఇంటి వద్ద కూర్చొనే ఆన్‌లైన్ చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉన్నతాధికారి ఆంధ్రజ్యోతికి అందించిన సమాచారం మీ ముందుంచింది.

- పూర్జామిత్ర యాప్ మీ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే విద్యుత్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చు. మీకు సంబంధించిన విద్యుత్ లైనులో ఎన్ని గంటలు విద్యుత్ కోత విధించేది ఇందులో తెలుసుకోవచ్చు. ఓల్టేజీ హెచ్చు, తగ్గుల సమస్యను ఇందులో పరిష్కరించుకోవచ్చు. ఇందులో రిజిష్టరు అయితే ఏ సమయంలో విద్యుత్ కోత విధిస్తున్నదీ ఫోన్‌కు మేసేజ్ రూపంలో వస్తుంది.
- బిల్లు చెల్లింపుల విధానాన్ని సరళీకృతం చేసేందుకు ఏపీఈపీడీసీఎల్ పేమెంట్ యాప్, భీమ్‌యాప్‌ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా వినియోగదారులు ఆన్‌లైన్‌లో తమ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా బిల్లులు చెల్లించే వీలుంటుంది. దీంతో వినియోగదారులకు సమయం వృథా కాకుండా ఉండడంతోపాటు కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పుతుంది. ఈ నూతన విధానంలో ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో, విద్యుత్ సర్వీసు నెంబర్, డోర్ నెంబర్, సెల్ నెంబర్ సహా వివరాలు నమోదు చేస్తే వారికి ఆ నెలలో విద్యుత్ వినియోగంపై ఎంత బిల్లు వచ్చిందో ఎప్పటిలోగా గడువు ముగుస్తుందో యూనిట్ల వాడకం ఎంత తదితర వివరాలను చూసుకోవచ్చు.
- విద్యుత్‌శాఖ వినియోగదారుల విద్యుత్ సర్వీసు నెంబర్లకు వారి ఆధార్ ఫోన్ నెంబర్లకు అనుసంధానం చేయడం ద్వారా వారికి ఎప్పటికప్పుడు సంబంధిత సమాచారం వారి సెల్‌ఫోన్‌లకు మేసేజ్‌ల రూపంలో సమాచారం చేరుకుంటుంది. గడువు తేదీలోపు విద్యుత్ బిల్లులు చెల్లించకున్నా లేక బిల్లు బకాయిలు ఉన్నా వినియోగదారులకు సమాచారమిస్తూ అప్రమత్తం చేస్తుంది.
- కొత్త విద్యుత్ సరఫరా కనెక్షన్ పొందేందుకు నేరుగా మీ సేవలో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలు, ఆధార్ పరిశీలించిన వెంటనే విద్యుత్ సర్వీసు మంజూరు చేస్తుంది. అందుకు సంబంధించిన మొత్తాన్ని కూడా ఆన్‌లైన్ విధానంలోనే కిలో వాట్ల చొప్పున సొమ్ము చెల్లించవచ్చు. విద్యుత్ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదుల్లో కూడా వినియోగదారులకు తెలియజేసేందుకు టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. విద్యుత్ బకాయిలను నివారించేందుకు త్వరలో ప్రీపెయిడ్ మీటర్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నారు.

● మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కాకినాడ డీఈ ప్రసాద్ అన్నారు. తమ పరిధిలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులోకి రానుందన్నారు. వినియోగదారులు వారి సమస్యలు పరిష్కారం కోసం విద్యుత్ కనెక్షన్లు, బిల్లు వివరాలు, చెల్లింపులు మొదలైన సమాచారం ఆన్‌లైన్‌లోనే చూసుకునేలా పూర్జామిత్ర, భీమ్ వంటి యాప్‌లను అందుబాటులో తెచ్చిందన్నారు. విద్యుత్ కోతల వివరాలను తమ ఫోన్‌ల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. విద్యుత్‌శాఖ సేవలను వినియోగదారులు సద్వినియోగపరచుకోవాలన్నారు.

ఇక నిత్య పర్యవేక్షణ

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై ప్రభుత్వం దృష్టి
త్వరలో సామాజిక తనిఖీలు.. లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ

మండపేట: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతంపై దృష్టిసారించింది. ఇప్పటికే వాటి నిర్వహణకు ప్రభుత్వం ప్రతిఏటా కోట్లాది రూపాయల నిధులు వ్యయం చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు పౌష్టికాహారం చాలాకేంద్రాల్లో సక్రమంగా అందడం లేదనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కేంద్రాల పనితీరు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇక అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు ఎప్పటికప్పుడు నెట్‌లో కంప్యూటర్ ద్వారా పొందుపర్చనున్నారు. నిత్యం కేంద్రాల పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేస్తారు. ఇపుడు ఉపాధి హామీ పథకం తరహాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా సామాజిక తనిఖీలు చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అధికారులు విధివిధానాలను రూపొందిస్తున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు చేరాయి. ఆంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారుడి వద్దకు వెళ్లి పనితీరు ఎలా ఉంది. కేంద్రాల ద్వారా పౌష్టికాహరం అందుతుందా? లేదా? లోపాలు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలిస్తారు. ఏమైనా లోపాలు ఉంటే సామాజిక తనిఖీ బృందాలకు ఫిర్యాదు చేయవచ్చు. దీనికి ఉపాధి హామీ సామాజిక తనిఖీల తరహాలో బృందాలను నియమిస్తారు. వారికి శిక్షణ ఇచ్చి వారితో ఆడిట్ చేయిస్తారు. ప్రతి కేంద్రానికి బృందాలు వెళ్తాయి. గతంలో అయితే కేంద్రానికి ప్రపంచ బ్యాంకు నిధులు వచ్చినపుడు మాత్రమే సామాజిక తనిఖీలు చేశారు. ఇపుడు ఆ విధానం అమలులోకి తీసుకువచ్చి అమలు చేయనున్నారు.

ఏఏ అంశాలు తనిఖీలు చేస్తారంటే..

కేంద్రాల పనితీరుతోపాటు వాటిని ఇంకా బలోపేతం చేయాలంటే ఏం చేయాలనే దానిపై సామాజిక తనిఖీలు ఉంటాయి. ప్రజలనుంచి కూడా అభిప్రాయాలను సేకరిస్తారు. ప్రధానంగా పౌష్ఠికాహారం అమలు ఎలా ఉంది? అసలు లబ్ధిదారులకు అందుతుందా లేదా? అనే అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి ఆ మేరకు అవసరమైన ప్రశ్నలను లబ్ధిదారులను అడిగి సమాధానం రాబడతారు. దాని ద్వారా బోగస్ లబ్ధిదారులు లేకుండా ఆరికట్టడంతోపాటు సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు వీలుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. గుడ్లు ఇస్తున్నారా లేక భోజనం కేంద్రాల్లోనే తింటున్నారా లేదా ఇంటికి తీసుకువెళ్తున్నారా, వడ్డించే భోజనం రుచిశుచిగా ఉంటుందా లేదా అనే అంశాలను చూస్తారు. పూర్వపువిద్య అమలు ఎలా ఉంది? ఇప్పుడు ఎలా ఉంది? అనే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. వాటితోపాటు కేంద్రాలను బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునే వీలుంది.



అంగన్‌వాడీ కేంద్రాల్లో సామాజిక తనిఖీలు

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు 5,546 వరకు ఉన్నాయి. వాటిలో పట్టణాల్లో 700 వరకు ఉన్నాయి. ఇప్పటికే పట్టణాల్లో 75 మోడల్ చంద్రన్న ప్రీస్కూల్స్‌గా తయారుచేశాం. అంగన్‌వాడీ కేంద్రాలను త్వరలో సామాజిక తనిఖీలు జరగనున్నాయి. లబ్ధిదారులకు కేంద్రాలనుంచి పౌష్ఠికాహారం సక్రమంగా అందుతుందా లేదా అన్న అంశాలను పరిశీలిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం విధివిధానాలను విడుదల చేసింది. సామాజిక తనిఖీ బృందాలను నియమించారు. వారు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి లోపాలను గుర్తించి తప్ప జరిగితే కేంద్రాల నిర్వాహకులపై కచ్చితంగా చర్యలు ఉంటాయి.

-డి.శారదాదేవి, జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖాధికారిణి

పశువులకు పౌష్టికాహారంగా అజోల్లా గడ్డి

- తక్కువ ఖర్చుతో తయారీ ● అందరికీ సులువుగా ఉపకరణాలు



అజోల్లా పిట్లను తయారు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖాధికారులు

తొండంగి అర్బన్: ప్రస్తుతం ఎక్కడ చూసినా పశువులకు ఆహార కొరత ఉంది. ఖాళీ స్థలాలన్నీ నివాసాలుగా మారిపోతుండడంతో పశువులకు గడ్డి దొరక్క అల్లాడిపోతున్నాయి. కొన్నిచోట్ల మృత్యువాత కూడా పడుతున్నాయి. కృత్రిమంగా తయారుచేసే ఏ ఆహారమూ వాటి ఆకలిని తీర్చలేకపోతున్నాయి. అంతకుమించి పౌష్టికాహార సమస్యను పరిష్కరించలేకపోతున్నాయి. పశువుల పెంపకందార్లను అజోల్లా గడ్డి పశువుల ఆహార సమస్య నుంచి సులువుగా గట్టెక్కించగలదని నిపుణులు చెబుతున్నారు. రైతులు, పశువుల పెంపకందారులు సులువుగా దీన్ని పెంచుకోవచ్చంటున్నారు. ఇందుకు విశాలమైన భూభాగం అక్కర్లేదని, చిన్న ఖాళీ స్థలమున్నా పెంచుకోవచ్చంటున్నారు.

అజోల్లా పిట్ల తయారీ

అజోల్లా పిట్లను ఇటుకలతోగానీ, గొయ్యి తవ్విగానీ తయారు చేసుకోవాలి. ఆరడుగుల వెడల్పు, 12అడుగుల పొడవుతో పిట్‌ను తయారు చేసుకుని దాన్ని టార్పాలిన్‌తో కప్పాలి. అంగుళం మందం ఉండేలా మట్టిని నింపాలి. ఇందులో 4కిలోల పేడను కూడా వేయాలి. దానిలో నాలుగు అంగుళాల నీటి మట్టం ఉండేలా నీరు పోయాలి. ఇందులో కిలో అజోల్లా విత్తనాలు వేసుకోవాలి.

అజోల్లాతో ఉపయోగాలు

పశువులకు ఇది పౌష్టికాహారంగా ఉపయోగపడుతుంది. పాలను అధికంగా ఇస్తాయి. పశువులు బలిష్టంగా తయారవుతాయి. ఆహార సమస్యను సులువుగా ఎదుర్కోవచ్చు. పొలంలో వరినాటిన తర్వాత కిలో అజోల్లాను వేస్తే 15రోజుల్లో పొలం అంతా పాకి ఒక బస్తా యూరియాతో సమానమైన నత్రజని పంటకు అందిస్తుంది. ఇందుకు అవసరమయ్యే ఉపకరణాలను సులువుగా సమకూర్చుకోవచ్చు. టార్పాలిన్‌ తోపాటు విత్తనాలు, ఇతర ఉపకరణాలను ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా పూర్తి ఉచితంగా అందిస్తోంది. పూర్తి వివరాలకు రైతులు సమీపంలోని వ్యవసాయశాఖాధికారులను సంప్రదించవచ్చు.

క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ల వేతనం పెంపు

అమలాపురం టౌన్: అతితక్కువ వేతనంతో సర్వశిక్షాభియాన్‌లో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ల వేతనాన్ని రూ.17,500కు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపట్ల జిల్లా సీఆర్‌పీల సంఘం హర్షం వ్యక్తం చేసింది. జిల్లావ్యాప్తంగా 287మంది సీఆర్‌పీలు పనిచేస్తున్నట్టు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెండు శ్రీనుబాబు తెలిపారు. సీఆర్‌పీల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం వేతనాన్ని పెంచడంపట్ల సంఘ ప్రతినిధులు హర్షం తెలిపారు. వేతనాల పెంపుదలకు కృషిచేసిన ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ మేకా శేషగిరి, ఏఎంవో చామంతి నాగేశ్వరరావు, విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఆర్‌పీలకు రవాణా భత్యాలతోపాటు సెల్‌ఫోన్ అలవెన్స్‌లు చెల్లించేలా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.రాంజీప్రసాద్, అధ్యక్షుడు గిరి శ్రీనివాస్, గూటం నాగన్న, అనూష పాల్గొన్నారు.

ఇగ్నో ప్రవేశాలకు 28 వరకు గడువు పొడిగింపు

రాజమహేంద్రవరం అర్బన్: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జులై 2017 ప్రవేశాలకు ఈనెల 28 వరకూ గడువు పొడిగించినట్టు ఇగ్నో కో ఆర్డినేటర్ డాక్టర్ పడాల షణ్ముఖరావు తెలిపారు. మాస్టర్స్, డిగ్రీ, పీజీ డిప్లమో కోర్సులతోపాటు డిప్లమో ప్రోగామ్స్ (సర్టిఫికెట్ కోర్సులు కాకుండా) లలో ప్రవేశానికి గడువు పెంచామన్నారు. ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యు తోపాటు 15 రకాలైన పీజీ కోర్సులు, ఆరు రకాల డిగ్రీ కోర్సులు, మరెన్నో డిప్లమోలు, పీజీ డిప్లమోలు ఇగ్నో ద్వారా చేసే వీలుందన్నారు. దరఖాస్తులను ఇగ్నో వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. అలాగే, డిగ్రీ డిప్లమో, పీజీ డిప్లమో ప్రోగ్రామ్స్ కోర్సులు చేయాలనుకునే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను రాజమహేంద్రవరం ఆర్ట్సు కళాశాలలోని ఇగ్నో ప్రాంతీయ అధ్యయన కేంద్రం నుంచి పొందవచ్చన్నారు. ఆదివారం కూడా అధ్యయన కేంద్రం పనిచేస్తుందని, వివరాల కోసం ఇగ్నో అధ్యయన కేంద్రం, 0883-2433002, 9440323606 ఫోన్ లో సంప్రదించాలని కోరారు.

నేడు బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలు, ప్రైవేటీకరణ, బడా పారిశ్రామికవేత్తల నుంచి బాకీలు వసూలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆరోపించింది. దీన్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా యూనియన్ అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని సుమారు 600 బ్యాంకుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొంటున్నారని యూనియన్ జిల్లా కన్వీనర్ కె.ఆదినారాయణమూర్తి తెలిపారు. సమ్మె వల్ల బ్యాంక్‌లు మూతపడతాయని, లావాదేవీలన్నీ నిలిచిపోతాయన్నారు. ఖాతాదారులు సహకరించాలని కోరారు. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, పట్టణాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖల వద్ద నిర్వహించే ఈ ఆందోళనకు బ్యాంక్ ఉద్యోగులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యేశ్వరరావు

పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలకు రుణాలివ్వాలి

మెప్మా రాష్ట్ర అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు విరివిగా రుణాలిచ్చి, వారి ఆర్థిక పురోభివృద్ధికి సహకరించాలని మెప్మా రాష్ట్ర అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు బ్యాంకర్లను కోరారు. సోమవారం డ్వామా సమావేశ హాలులో ఎల్‌డీఎం అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా సమావేశం జరిగింది. మెప్మా పీడీ కేవీకే రత్నబాబు, రాష్ట్ర మెప్మా అధికారులు దామోదరచౌదరి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, వివిధ బ్యాంక్ కోఆర్డినేటర్లు, బ్యాంక్ మేనేజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ పట్టణాలలోని పేదరిక నిర్మూలన కోసం బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన లక్ష్యం కోసం రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకొన్న వారికి వ్యక్తిగత రుణాలు అందించాలని వారికి మెప్మా సబ్సిడీ అందిస్తుందన్నారు. రికవరీలో సమస్యలు ఉంటే మెప్మా సిబ్బంది సహకరిస్తారన్నారు




అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా. ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ మల్లికార్జున

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం ప్రజావాణిలో వచ్చిన అర్జీలు, సమస్యలను కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, జేసీ-2 జె.రాధాకృష్ణమూర్తి, డీఆర్‌వో ఎం.జితేంద్ర స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం వాటిని అందజేశారు. సుమారు 416 మంది అర్జీదారులు ప్రజావాణిలో తమ అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జేసీ-2, డీఆర్‌వోకు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, పరిష్కారంలో జాప్యమైతే అందుకు గల కారణలను అధికారులు తెలపాన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేషన్ పాత కార్యాలయంలో ఒక వైపు శ్లాబ్ కూలిపోయిన దృశ్యం

మొన్న అగ్ని ప్రమాదం..ఇప్పుడు శ్లాబ్ కూలింది

ప్రమాదంగా మారిన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పాత భవనం

రాజమహేంద్రవరం సిటీ: ఇటీవల రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పాత భవనంలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. అదే భవనం శ్లాబ్ సోమవారం కొంత మేరకు కూలిపోయిన వైనమిది. ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. 1816లో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఈ భవనం అతి పురాతనమైంది. ఎనిమిదేళ్లుగా ఈ భవనం వినియోగాన్ని క్రమంగా తగ్గించి వెనుక వైపు మెయిన్ ఆఫీసు, కమిషనర్ కార్యాలయం మాత్రమే వినియోగిస్తున్నారు. రెండురోజులుగా కురిసిన కొద్దిపాటి వర్షానికే ఇప్పటికే సగం కూలి ఉన్న ఆ పాత భవనం శ్లాబ్ మరికొంత కూలింది. చెక్కలు, మట్టిపెళ్లలు ఊడి పడ్డాయి. సాధారణంగా కూలిన ప్రదేశానికి కూత వేటు దూరంలోనే ఉద్యోగులు బైక్‌లు పార్క్ చేసి మెట్లపై కూర్చుంటూ ఉంటారు. అది కూలింది ఉదయమే కావడం అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇటీవల అగ్ని ప్రమాదం, ఇప్పుడు ఈ ఘటన. రెండూ పాత భవనంలోనే జరగడం గమనార్హం. ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోకముందే పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్

ఆనందసూర్య నేడు కాకినాడ రాక

తిమ్మాపురం(ప్రతాప్‌నగర్): రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ అధ్యక్షుడు వేమూరి ఆనందసూర్య మంగళవారం కాకినాడ వస్తున్నారని ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.సోమసుందరం తెలిపారు. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడిని కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలోని ఆయన నివాసంలో ఆనందసూర్య కలవనున్నారన్నారు. అనంతరం గొల్లల మామిడాడలో నిర్వహించే అర్చకుల సమావేశం, మధ్యాహ్నం కాకినాడ పిండాల సత్రంలో బ్రాహ్మణ సంఘాలతో నిర్వహించే సమావేశంలో ఆయన పాల్గొంటారని సోమసుందరం తెలిపారు.

తగ్గుతున్న వరద ప్రవాహం

2లక్షల 63వేల 55 క్యూసెక్కుల ప్రవాహం సుముద్రంలోకి

ధవళేశ్వరం: గోదావరి వరద ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం ధవళేశ్వరం చేరుతూండటంతో సోమవారం సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లను కొంతమేర లేపి 2 లక్షల 63వేల 55 క్యూసెక్కుల ప్రవాహాన్ని సముద్రంలోకి విడుదల చేస్తూ ధవళేశ్వరం వద్ద నీటిమట్టం పెరగకుండా నియంత్రిస్తున్నారు. దీంతో దవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 10.10 అడుగులుగా నమోదైంది. ఎగువన అన్ని ప్రాంతాల్లో నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. వ్యవసాయ అవసరాల నిమిత్తం తూర్పుడెల్టాకు 4.500 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 1900 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 4000 క్యూసెక్కుల చొప్పున సాగు నీటిని విడుదల చేస్తున్నారు.

మోతుగూడెం ఏపీ జెన్‌కో చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

ఏఎస్‌వో బాసవ శ్రీనివాసరావు

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెం వద్ద ఉన్న ఏపీ జెన్‌కో చెక్ పోస్టు వద్ద జరిగే తనిఖీలకు వాహనదారులు ప్రజలు సహకరించాలని ఏఎస్‌వో బాసవ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన మోతుగూడెంలో మాట్లాడుతూ ఏపీ జెన్‌కోకు సంబంధించిన ఆస్తులను పరిరక్షించే చర్యల్లో భాగంగా ప్రతీ రోజు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈతనిఖీలకు వాహనదారులు ప్రజలు సహకరించాలని కోరారు.

గుణాత్మక విద్యనందించాలి

వై.రామవరం: గిరిజన గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడానికి ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని ఎంఈవో ప్రసాద్‌బాబు అన్నారు. సోమవారం ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని పలు పాఠశాలల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా పిల్లల్లో నైపుణ్యాలకు పదునుపెట్టి, వారి విద్యా సామర్థ్యాలను మెరుగుపర చాలని, పాఠశాలల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు సక్రమంగా జరపాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పీవీఆర్‌కి ప్రసాద్ మృతి రాష్ట్రానికి తీరనిలోటు

సమరసత సేవా ఫౌండేషన్

వై.రామవరం/గంగవరం: దేవాదాయ శాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు (హెచ్ డీపీటీ) చైర్మన్ పీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరని లోటని సమరసత సేవా ఫౌండేషన్ రంపచోడవరం డివిజన్ ఇన్‌చార్జి కె.సన్యాసి రెడ్డి అన్నారు. సోమవారం సంస్థ ఆధ్వ ర్యంలో ప్రసాద్ మృతిపట్ల ప్రగాఢ సం తాపం తెలియజేశారు. స్వర్గీయ ప్రధాని పీవీ నరసింహారావు వద్ద పనిచేసిన అను భవం ఉన్న ఆయన టీటీడీ ఈవోగా, విశాఖ పట్నం పోర్టు చైర్మన్‌గా పనిచేశారని, ఆయన మరణం ఆంధ్రరాష్ట్రానికి తీరని లోటన్నారు. సంస్థ డివిజన్ ధర్మప్రచారక్ ఎం.పోతిరెడ్డి, మండల ప్రచారక్ మూర్తి సూరిబాబు, గంగవరం మండల ప్రచారక్ అబ్బాయిరెడ్డి, హెచ్ డీపీటీ జిల్లా కన్వీనర్ తణుకు వెంకట రామయ్య, ఫౌండేషన్ గంగవరం మండల కన్వీనర్ కత్రం చిన్నాలురావుదొర పాల్గొన్నారు.

'రహదారి విస్తరణకు సహకరించాలి'

కోటనందూరు: కోటనందూరు నుంచి తుని రహదారి విస్తరణకు వ్యాపారస్తులంద రూ సహకరించాలని తహసీల్దార్ ఎడ్బ్యా రూజ్‌వెల్ట్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికా రులు వ్యాపారస్తులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి రోడ్డు శిథిలావస్థలో ఉన్న సంగతి గుర్తెరిగి విస్తరణకు వ్యాపారస్తు లందరూ సహకరించాలన్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ ఈ రోడ్డు విస్తరణకు రూ.18కోట్లతో టెండర్లు పిలిచామ న్నారు. ముందుగా కాకరాపల్లి, కోటనందూరు లో భాగంగా నాలుగు లైన్లు రోడ్లు వేయడాని కి సన్నాహాలు చేస్తున్నామని ముందుగా రెవె న్యూ సిబ్బంది సహకారంతో రోడ్డు సర్వే చేస్తు న్నామన్నారు. ఇందుకు రెండు గ్రామాల వ్యా పారస్తులు సహకరించాలన్నారు. ఈ రోడ్డు సర్వేను సోమవారం నుంచి ప్రారంభమవు తుందని, ఈ నెలలో పనులు మొదలు పెట్టే ం దుకు అన్నీ చర్యలు చేపడుతున్నామని అన్నా రు. ఆర్‌అండ్‌బీ స్థలంలో ఎంత వరకు ఉంటే అంతవరకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఉప్పరగూడెం నుంచి తుని వరకు 7.5 మీట ర్లు వెడల్పున రోడ్డును విస్తరిస్తామన్నారు. కార్య క్రమంలో శేషగిరిరావు, తిరుమలరావు, వ్యాపా రస్తులు కొండలరావు, కృష్ణ, రమణ, సూరి బాబు పాల్గొన్నారు.

'సంకల్పసిద్ధి'తో రైతుల సర్వతోముఖాభివృద్ధి

ఎంపీ కొత్తపల్లి గీత



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపీ గీత

రంపచోడవరం: నవ భారత నిర్మాణానికి దృఢమైన సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని అరకు ఎంపీ కొత్తపల్లి గీత పిలుపునిచ్చారు. సోమవారం రంపచోడ వరం కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'సంకల్పంతో సాకారం-నవ భారత నిర్మాణం' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ టి.రత్నాబాయితో కలిసి జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రానున్న ఐదేళ్లలో రెట్టింపు చేయడానికి ఏడు సూత్రాలు ప్రవేశపెట్టిందన్నారు. ఆ లక్ష్యాన్ని కృషి విజ్ఞాన కేంద్ర సహకారం, వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో అందరూ కలిసి సాధించాలన్నారు. గిరిజనులు సేకరించే వస్తువులకు మార్కెట్, విలువ ఆధారిత వస్తువుల తయారీ విధానాల ద్వారా మరింతగా ప్రోత్స హిస్తే వీరి ఆదాయం సులభంగా రెట్టింపు అయ్యే అవకా శాలు ఉన్నాయన్నారు. వీరు సేకరించే వస్తువులకు సరైన ధర వచ్చేందుకు అనువైన వసతులు కల్పించాల్సి వుందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి గిరి జన కుటుంబానికి నెలకు రూ.పది వేల ఆదాయం సమ కూర్చడానికి ఏడు సూత్రాలు ఎంతగానో ఉపకరించగల వన్నారు. ఎమ్మెల్సీ టి.రత్నాబాయి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో సాగునీటి వసతులు చాలా వరకు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవడంలో గిరిజన రైతులు వెనుకబడి ఉన్నారన్నారు. వాటిని సమృద్ధిగా అందించగల్గితే మంచి ఫలితాలు వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల స్థానికంగా మంజూరైనప్పటికీ రాజమహేంద్రవరంలో నిర్వ హిస్తున్నారని, దానిని స్థానికంగా నిర్వహిస్తే మరింత మంది గిరిజన యువత లబ్ధి పొందుతారని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఐటీడీఏ పీవో దినేష్ కుమార్ మాట్లాడుతూ గిరిజన రైతులకు జీడిమామిడి పంట జీవనా డని, సుమారు 60వేల ఎకరాల విస్తీర్ణంలో జీడిమామిడి సాగువుందన్నారు. రైతులు సంవత్సరం పొడవునా ఎంత పెట్టుబడులు పెడుతున్నారు, ఏ మేరకు ఆదాయం సమకూ రుతుందో బేరీజు వేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏడు సూత్రాల ద్వారా ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలన్నారు. 23 ఎత్తిపోతల పథకం ద్వారా ఆరు వేల ఎకరాల్లో ఆయకట్టు స్థిరీకరించబడిందన్నారు. నీటి వనరులు ఉన్నచోట్ల సాగును ప్రోత్సహించడానికి చర్యలు చేపట్టామన్నారు. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, ఉద్యాన రంగా లకు మంచి ప్రాధాన్యత నిస్తుందన్నారు. జాతీయ స్థాయిలో ఉద్యాన పంటల్లో మనదేశం రెండవ స్థానంలో వుందని, మేలైన విత్తనాలు, అంటు మొక్కలు రైతులు ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు పొందాలని అన్నారు. ఐటీడీఏ ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ ద్వారా బిందు, తుంపర్ల సేద్యం ద్వారా సాగునీటి వినియోగాన్ని గరిష్టతరం చేసే విధంగా అనేక కా ర్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ఉపాధి హామీ ద్వారా సేద్యపు నీటికుంటలు, జలసిరి బోరుబావులు ఏర్పాటు చేస్తూ నీటి సంరక్షణ పనులకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తోందన్నారు. అంతర్ జిల్లా రైతు విజ్ఞానంపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను వారు తిలకించారు. అలాగే పెట్టుబడులు లేని వ్యవసాయం, వ్యవసాయాంత్రీకరణ, మైక్రో గిరిగేషన్ ఎగ్జిబిషన్‌లను తిల కించారు. 30 మంది మహిళలకు కుట్టు మిషన్‌లు, 2 వందల కుటుంబాలకు అసీల్‌కోడిపిల్లల యూనిట్లు, జాతీయ ఆహార భద్రత మిషన్ క్రింద వంద ఎకరాలకు చిరుధాన్యాలు విత్త నాలు పంపిణీ, 10 మేకల యూనిట్లు, రెండు రబ్బరు ప్రోసె సింగ్ యూనిట్లు, విస్తరాకుల తయారీ యూనిట్లను ఎంపీ గీత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా సంచాలకులు గిరిబాబు, విస్తరణ సంచాలకులు ఆర్‌విఎస్‌కె రెడ్డి, జెడ్పీటీసీ పి.భారతి, ఎంపీపీ అరగాడ సత్య నారాయణరెడ్డి, ఎంపీటీసీలు పూజ, కారం శేషాయమ్మ, సర్పంచ్ వై.నిరంజనీదేవి, కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎ.శ్రీనివాసు, పీహెచ్‌వో శ్రీనివాసులు, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టరు పద్మ, నాబార్డు ఏజీఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోరుకున్నచోట పునరావాసం కల్పించాలి

పీవోను కలిసిన పోలవరం నిర్వాసితులు



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

దేవీపట్నం: ఇళ్ల నిర్మాణం కోసం సేకరించనున్న భూమి తమకు ఆమోదయోగ్యం కాదని పోలవరం ప్రాజెక్టు గిరిజనేతర నిర్వాసితులు పేర్కొన్నారు. దేవీపట్నం మండలంతో పాటు విలీన మండలాల్లోని గిరిజనేతరులకు గోకవరం మండలంలోని కృష్ణునిపాలెం పంచాయతీ శివారు ఫోక్సుపేట వద్ద సుమారు 2వేల కుటుంబా లకు మెగాటౌన్‌షిప్ నిర్మించాలని అధికారులు నిర్ణ యించారు. నిర్వాసితుల నుంచి అభిప్రాయాలను తీసుకోకుండా నోటిఫికేషన్ జారీ చేశారు. ఒక్కో కుటుంబానికి 3సెంట్ల భూమిని కేటాయిస్తామని అధికారులు చెప్పడం, దానికి తోడు నిర్వాసితులౌ తున్న 2వేల కుటుంబాలకు అక్కడ ఉపాధి అవకా శాలు లేకపోవటంతో దేవీపట్నం, తొయ్యేరుకు చెందిన సుమారు 100మంది నిర్వాసితులు ఐటీడీఏ పీవోను కలిసి విన్నవించారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో పోలవరం నిర్వాసితులకు 5 సెంట్లు లెక్కన ఇళ్ల స్థలాలు ఇచ్చి పునరావాసం చేప ట్టగా తమకు 3 సెంట్లు స్థలం ఇవ్వటంపై నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు 5 సెంట్లు స్థలంతో పాటు కోరుకున్నచోట పునరావాసం కల్పించాలని పీవో ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీరు మోహనరావు



సమావేశంలో మాట్లాడుతున్న సీఈ మోహనరావు

మోతుగూడె: ఏపీ జెన్కోకు చెందిన సీలేరు కాంప్లెక్స్ పరిధిలో తాత్కాలిక ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు నమ్మ బలికి సొమ్ములు కాజేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, అయితే దళారుల మాటల ఎవరూ నమ్మవద్దని ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీరు ఎల్.మోహనరావు పేర్కొన్నారు. సోమ వారం మోతుగూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఈ మాట్లాడారు. ఇప్పటికే కొంతమంది గిరిజన, గిరిజనేతరులు మోసపోయినట్లు సమాచారం ఉందన్నారు. ఇకపై ఏఒక్కరూ దళా రుల చేతిలో మోసపోవద్దన్నారు.


విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ దిలీప్‌కిరణ్

ఎటపాక: మండల పరిధిలోని నెల్లిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం వసుధ ఫౌం డేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. చింతూరు డీఎస్పీ దిలీప్‌కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాలను విద్యా ర్థులకు అందజేశారు. ఈసందర్భంగా డీఎస్పీ దిలీప్‌కిరణ్ వసుధ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను కొనియాడారు. వసుధ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. కార్యక్ర మంలో ఎస్ఐ నాగరాజు, వసుధరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీల్లో మంచి ఆహారం అందించాలి'



కూనవరం: మండలంలోని శబరి కొత్తగూడెం, కొండ్రాజుపేట, పూసుగూడెం అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం జడ్పీటీసీ సభ్యు రాలు యడవల్లి కన్యకాపరమేశ్వరి సందర్శించారు. ఈసందర్భంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు బాలింతలకు, గర్భి ణులకు అందుతున్న పౌష్టికాహారంపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. క్రమం తప్పకుండా ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచి ఆహారం అందించాలన్నారు. నాణ్యమైన గుడ్లు కూడా అందించా లన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి

దేవీపట్నం: సమాజంలో యువత అసాంఘిక కార్యక లాపాలకు దూరంగా ఉండి, సమాజసేవకు పాటు పాటుపడాలని దేవీపట్నం ఎస్ఐ రాజు హితవు పలికారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. నాటుసారా, పేకాట, జూదం వంటి కార్యకలాపాలపై యువత ఉక్కుపాదం మోపాలని, అటవీపల్లి గ్రామాల్లో లేకుండా చూడా లన్నారు. ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. సోదరభావంతో మెలగాలని హితవు పలికారు. విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



ఏడుకొండలకు పదవిపై పలువురు హర్షం

అడ్డతీగల: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మానవ హక్కుల చైర్మన్‌గా గుల్లా ఏడుకొండలను ఎంపిక చేయడం పట్ల ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు దంగేటి సత్తిబాబు, పల్లాల రామలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అడ్డతీగలలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు నిస్తుందన్నారు. ఏడుకొండలు సాధారణ కార్యకర్త నుంచి సర్పంచ్, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఏడుకొండలకు పదవి రావడానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజుకు, జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీకు కృతజ్ఞతలు తెలిపారు.

ఐఎస్ఎల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

ఎంపీడీవో సూర్యనారాయణ

మారేడుమిల్లి: మండలంలో అన్ని పంచాయతీలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి కెఎస్ సూర్యనారాయణ మండలంలోని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సర్పంచ్‌లు, గ్రామ దత్తతాధికారులు, ఉపాధి హామీ, వెలుగు సిబ్బందితో ఐఎస్ఎల్‌పై సమీక్ష నిర్వహించారు. మండలంలో అన్ని పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసి వోడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, ఉపాధి హామీ ఏపీవో సాయిబాబు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి పథకంపై అవగాహన సదస్సు



తుని రూరల్: విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కార్యక్రమం తేటగుంటలో జరిగింది. వ్యవసా యాధికారి అరుణ్‌కుమార్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జునరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. విత్తనోత్ప త్తి పథకంలో భాగంగా మండలంలోని పి.పోలవరం, తేటగుంట గ్రామాలను ఎంపిక చేశామ న్నారు. రైతులను చైతన్య పరుస్తు కార్యక్రమా లు చేపడుతున్నామని చెప్పారు. 20ఎకరాల రైతులను పథకంలో చేర్చి వ్యవసాయశాఖ అధికారుల సూచనలతో విత్తనోత్పత్తి చేసే దిశగా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. దిగుబ డికి వచ్చిన విత్తనాలను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర ఇస్తుందని మల్లికార్జునరావు అన్నారు. కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ గొల్లపల్లి రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లపల్లి నూకరాజు పలువురు రైతులున్నారు.

ఆంధ్రా వారిగా గుర్తించండంటూ రాజుపేటవాసుల ధర్నా

- రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల అధికారులు పట్టించుకోవడం లేదు.
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రాజుపేట వాసులు

ఎటపాక: తమను ఆంధ్ర వాసులుగా గుర్తించి, జనాభా లెక్కల సర్వే నిర్వహించి, రాజుపేట వాసులను ఎటపాక మండల వాసులేనని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో రాజుపేట వాసులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాజుపేటవాసులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత తమను రెండు రాష్ట్రాల అధికారులు పట్టించుకోవడం లేదని, తెలంగాణ అధికారుల వద్దకు వెళ్తే మీరు మా రాష్ట్ర వాసులు కాదని, విభజనతో ఆంధ్రాలోకి వెళ్లారని భద్రాచలం (తెలంగాణ) అధికారులు సూచిస్తున్నా రన్నారు. ఎటపాకలో అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దీంతో మూడేళ్లుగా అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. రేషన్ కార్డుల కోసం ఇటీవల ఎటపాక అధికారులకు దరఖాస్తులు చేసుకున్నా, ఇప్పటివరకు మంజూరు కాలేదన్నారు. గ్రామంలో రోడ్లు, బోర్లు, డ్రైనేజీవ్యవస్థ లేక గ్రామం అస్తవ్యస్తంగా ఉందని, పట్టించుకున్న నాథుడే లేడన్నారు. వెంటనే అధికారులు గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని నినాదాలు చేశారు. ధర్నాలో 80కు టుంబాల వారు పాల్గొన్నారు. తహసీల్దార్ చింతా మణికి వినతి పత్రం అందించారు. సమస్యలు పరిష్కరిస్తామని వారికి ఆయన హామీ ఇచ్చారు. సీపీఎం మండల కార్యదర్శి ఐ.వెంకటేశ్వర్లు, భద్రాచలం పట్టణ సీపీఎం నాయకులు స్వామి, లీలావతి, హుస్సేన్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

సైకలాజికల్ కౌన్సెలింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎంఈవో ఎంటిఎస్ రస్కిన్

చింతూరు: చింతూరు భవిత ఐఈఆర్‌సీ కేంద్రంలో సోమవారం సైకలాజికల్ కౌన్సెలింగ్ క్యాంపు నిర్వహించారు. కార్యక్ర మంలో పాల్గొన్న ఎంఈవో ప్రత్యేక అవస రాల పిల్లల తల్లిదండ్రులకు పలు సూచ నలు ఇచ్చారు. ప్రధానంగా చింతూరు కేం ద్రంలో ప్రతి నెలా రెండో సోమవారం ప్రత్యేక అవసరాల పిల్లల తల్లిడంద్రులకు కౌన్సెలింగ్ సహకారం అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఎంఈవో కోరారు. సర్వశిక్షాభియాన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సేవను విలీన మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాల పిల్లలు వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. పిదప సైకాలజిస్టు ఆర్.ఆనంద్‌దీపక్ కౌన్సెలింగ్ సేవలు అందించారు. భవిత సెంటర్ రిసోర్సు టీచర్ ఆర్.శ్యాంసుందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ తప్పనిసరి

పీవో దినేష్‌కుమార్



అర్జీలను స్వీకరిస్తున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా అమలు చేయాలని, ఈ- ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్‌లో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో సుమారు 70 మంది గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని, పునరావాస సమస్యలపై స్పష్టత కోసం అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఉద్యోగ అవకాశాల కల్పన, సామాజిక భద్రతా పించన్ల మంజూరు, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇప్పించాలని అర్జీదారులు కోరారు. దీనిపై పీవో స్పందిస్తూ గిరిజనుల విన్నపాలపై సకాలంలో పూర్తి స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ నాయుడు, ఈఈ నాగేశ్వరరావు, డీఎం జోగేశ్వరరావు, డీఈవో ప్రసాదబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి జి.రాజ్యలక్ష్మి, సీడీపీవో రేణుక, ఈఈ హౌసింగ్ గణపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

గంగవరం: ప్రభుత్వం ద్వారా పొందుతున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తీగల ప్రభ అన్నారు. సోమవారం గంగవరం స్టేట్ బ్యాంకు పరిధిలో వివిధ కార్పొరేషన్లకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి, లబ్ధిదారులను గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిణి, మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

గంగవరం: తహసీల్దార్ చిన్నారావును సోమవారం రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న నేపథ్యంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ చిన్నారావును సిబ్బంది ఘనంగా సత్కరించారు. విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే వారికి ఎప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని, తహసీల్దార్ సేవలను పలువురు కొని యాడారు. కార్యక్రమంలో ఆర్ఐ చిరంజీవిబాబు, వీఆర్వోలు వెంకాయ్యమ్మ, అప్పలకొండ, గ్రామ సేవకులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

గుణాత్మక విద్యనందించాలి: ఎంఈవో



గంగవరంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ టెలీకాన్ఫరెన్స్

గంగవరం: విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించాలని ఎంఈవో మల్లేశ్వరరావు సూచించారు. సోమవారం ఎంఈవో మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వశిక్షాభియాన్ ద్వారా ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం బోధనలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి టెలీకాన్ఫరెన్స్‌లో వివరించారు.

అర్హత ఉన్నా అందని కుల ధ్రువీకరణ పత్రాలు

దొరచింతలపాలెం పంచాయతీ ధారవాడ గ్రామస్తుల ఆరోపణ

మారేడుమిల్లి: కొండరెడ్డి కులానికి చెందిన గిరిజనులకు అన్ని అర్హతలున్నా కుల ధ్రువీకరణ పత్రాల మంజూరులో రెవెన్యూ శాఖాధికారులు జాప్యం చేస్తూ వేధిస్తున్నారని మండలంలోని దొరచింతలపాలెం పంచాయతీ ధారవాడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు ఐటీడీఏ పీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. సుమారు వందేళ్లు పైబడి ధారవాడ గ్రామంలో తరతరాలుగా జీవిస్తున్నామని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, డి.పట్టా, సెటిల్‌మెంట్ పట్టాలు, కొండపోడు పట్టాలు ఉన్నప్పటికీ తమకు కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు రెవెన్యూ శాఖాధికారులు వేలకు వేలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. నెలల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు. గ్రామంలోని విద్యార్థులు, నిరుద్యోగులు అనేక అవకాశాలు పోగొట్టుకొని నిస్సహాయస్థితిలో కాలం గడుపుతున్నారన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి తగు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

కనకదుర్గ ఆలయంలో లలితా సహస్ర హోమం

అన్నవరం: సత్యదేవుని తొలి పావంచా వద్ద కనకదుర్గమ్మ ఆలయంలో అమావాస్య పర్వదినం పురస్కరించుకుని లలితా సహస్ర హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధా నార్చకులు గాడేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో రుత్విక్‌లు క్రతువు నిర్వహించారు. పురోహితులు ఎం.సత్యనారాయణ, చళ్ళపిళ్ళ ప్రసాద్‌శర్మ నిర్వహించారు



యూనిఫారాలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్ దంపతులు

విద్యార్థులకు యూనిఫారాల పంపిణీ

మండపేట: జడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినులకు పట్టణానికి చెందిన కంచర్ల శ్రీనివాస్ స్కూల్ యూనిఫారాలు పంపిణీ చేశారు. శ్రీనివాస్ కుమార్తె జన్మదిన వేడుకలను పురస్కరించుకుని 55 మందికి యూనిఫారాలు అందించారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బాలికల పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు అందించానని ఆయన తెలిపారు. పిల్లలకు యూనిఫారాలు అందించిన శ్రీనివాస్ దంపతులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సరోజినీ, పీడీ గెడా శ్రీనివాస్, కంచర్ల ప్రసాద్, ఎన్ వెంకటలక్ష్మీ, కమల తదితరులు పాల్గొన్నారు.

ఆటో చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

మండపేట: పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామానికి చెందిన మోతుకు మిల్లి దుర్గ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతడికి మండపేట మండలం మారేడుబాకకు చెందిన యువతితో వివాహమైంది. చెడు వ్యసనాలకు బానిసైన దుర్గ కుటుంబ కలహాలతో భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఈ నెల 17న పట్టణంలోని టౌన్‌హాల్ వద్ద పార్కు చేసిన ఆటో ను దొంగిలించి సోమవారం రాజమహేంద్రవరంలో విక్రయిస్తుండగా పట్టణ పోలీసులకు అందిన సమాచారం మేరకు నిందితుడిని మండపేట బైపాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని మండపేట సీఐ గీతా రామకృష్ణ తెలిపారు. నిందితుడిని ఆలమూరు కోర్టులో హాజరుపర్చగా 15 రోజులు రిమాండ్ విధించారని ఆయన తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమ చికిత్సపై..

ఆర్ట్సు కళాశాలలో శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్: నగరంలోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 'ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమచికిత్స' అనే అంశంపై మూడురోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ సెట్రాజ్ సీఈవో వైవీ రమణ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో పాల్గొని సమాజ సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మనుషులందరిలోనూ మానవత్వం పెంచవచ్చన్నారు. యువత అందరికీ ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమచికిత్సపై శిక్షణ చాలా ఉపయోగపడుతుందన్నారు. యువజన సర్వీసులశాఖ యువతను బలోపేతం చేయడానికి ఎన్నో రకాలైన పథకాలను ప్రారంభిస్తోందని, వారిలో స్కిల్స్ పెంపొందిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ప్రపంచంలో అత్యంత గొప్పదన్నారు. సేవా కార్యక్రమాల్లో అందరికంటే ముందుండి మనుషుల ప్రాణాలు కాపాడుతుందన్నారు. యువత ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని, ప్రతి ఏడాదిలానే ఈసారి కూడా మెగా రక్తదానశిబిరం నిర్వహించి రెడ్‌క్రాస్ కార్యక్రమాలను విద్యార్థులకు చేరేలా చూస్తామని స్పష్టం చేశారు. రెడ్‌క్రాస్ రీజనల్ కో ఆర్డినేటర్ గంటా వెంకటరవికుమార్ మాట్లాడుతూ ప్రథమచికిత్స అనేది ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్నారు. ఇది మనిషికి ఒక సాధనం వంటిదని, దీనివల్ల ఆపదలో ప్రాణాలను ఏవిధంగా కాపాడాలో తెలుస్తుందని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణలో కృత్రిమ శ్వాస, హార్డు ఎటాక్, సీపీఆర్, డీఆర్ఏబీసీ, చేతులు, కాళ్ళు విరిగినపుడు కట్టు, శరీరం కాలినపుడు తీసుకోవాల్సిన మెళకువలు తెలియజేశారు. వరదలు, తుపానులు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా వివరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డి.రుద్ర, డాక్టర్ ఎం.గౌతమ్, కోఆర్డినేటర్ రమేష్, డీఎఫ్‌వో ఎస్.మల్లేశ్వరరావు, డాక్టర్ పి.షణ్ముఖరావు, జె.యాకోబ్, రీసోర్సుపర్సన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'వేదపారాయణంతో సర్వ పాపాలు హరిస్తాయి'



తాపేశ్వరంలో వేదమహాసభ ఊరేగింపు నిర్వహిస్తున్న వేదపండితులు

మండపేట: మండలంలోని తాపేశ్వరం సోమవారం వేదఘోషతో మారుమోగింది. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వేద పండితుల సమక్షంలో తాపేశ్వరంలో 65వ వేద సభను నిర్వహించారు. ఉమాఅగస్త్యేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ సౌజన్యంతో వేద మహాసభ జరిగింది. నాలుగు వేదాల వేద పండితులు 200 మందికి పైగా పాల్గొన్నారు. వేద పారాయణ ద్వారా సర్వపాపాలు హరిస్తాయని వేదపండితులు అన్నారు. ముందుగా వేదపండితులు గ్రామంలో వేద మహాసభ ఊరేగింపు నిర్వహించారు. 65ఏళ్ల నుంచి వేద మహాసభలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. రాజమహేంద్రవరం మార్కండేయ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి రోజున ప్రారంభమైన వేద సభలు రాష్ట్రం లో రెండు నెలల పాటు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. సభల్లో వేద పండితులను ఘనంగా సత్కరించారు. భారతదేశం వేదాలకు పుట్టినిల్లని పండితులు అన్నారు. ప్రతి ఒక్కరూ వేద సారం తెలుసుకుని జీవించాలని వారు పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో వేద పండితులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో హోటల్ దగ్ధం



బాధితులకు సాయమందిస్తున్న యడ్ల బేతాళుడు

తొండంగి అర్బన్: విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో సోమవారం తొండంగిలో ఓ హోటల్ దగ్ధమైంది. ప్రమాదంలో ఖండపల్లి సత్యవతికి చెందిన సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఖండపల్లి సత్యవతితోపాటు గుత్తుల జ్యోతికి చెందిన రెండు కుటుంబాలు నిరాశ్రయమయ్యాయి. ఉదయాన్నే విద్యుత్ మీటరు నుంచి పొగలు వచ్చి మంటలు రేగాయి. ఒక్కసారిగా మంటలు తాటాకు హోటల్ పంచకు అంటుకున్నాయి. ఫ్రిజ్, ఫర్నీచర్, ఇతర వంట, హోటల్ సామగ్రి దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసి పక్కనున్న ఇళ్లకు వ్యాపించకుండా నియంత్రించారు. తహసీల్దార్ టీవీ సూర్యనారాయణ, ఆర్‌సత్యప్రసాద్ బియ్యం, నిత్యావసర వస్తువులను బాధితులకు అందించారు. యడ్ల జగ్గారావు స్మారక ట్రస్టు తరఫున మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతాళుడు దుస్తులు, బియ్యం, నగదు అందించారు. ఆయన వెంట మురాలశెట్టి సత్యనారాయణ, దూలం బుజ్జి, నాగం నాగబాబు, భేరి శ్రీపతి ఉన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న గృహనిర్మాణశాఖ పీడీ ప్రసాద్, ఆర్డీవో గణేష్‌కుమార్

'గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి'

అమలాపురం రూరల్: గృహ నిర్మాణ లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకొచ్చి సత్వరం నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసేవిధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ ప్రసాద్, ఆర్డీవో జి.గణేష్‌కుమార్ కోరారు. అమలాపురం రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి ఆర్డీవో గణేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి పీడీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అమలాపురం డివిజన్‌కు అత్యధిక గృహ నిర్మాణ రుణాలు మంజూరైనందున వాటిని సత్వరం ప్రారంభించి పూర్తి చేసేవిధంగా గ్రామాలవారీగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఒక్క అమలాపురం మండలానికే 1346 గృహాలు ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణపథకం కింద మంజూరుకాగా, 340 మాత్రమే ప్రారంభించారని పీడీ వివరించారు. గ్రామాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకుల వారీగా గృహనిర్మాణ లక్ష్యాలను నిర్దేశించినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆర్డీవో గణేష్‌కుమార్ ఆదేశించారు. ఇప్పటికే శంకుస్థాపనలు పూర్తిచేసిన గృహాలను వేగవంతంగా నిర్మాణం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి సహాయంలేని నిరుపేదలకు ఇళ్ల నిర్మించే విధంగా గ్రామస్థాయి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఒకదశలో ఐఎస్ఎల్ నిర్మాణాలు తరహాలోనే గృహనిర్మాణాలను కాంట్రాక్టు విధానంపై నిర్మించే అంశంపై సిబ్బంది అడిగిన ప్రశ్నలపై సమీక్షించి ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సమావేశంలో తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, ఎంపీడీవో ఎ.శారారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారిపోయిన విద్యార్థిని ప్రిన్సిపాల్‌కు అప్పగింత

తుని: వెస్ట్ బెంగాల్ హిమాలి బోర్డింగ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న శెమిమ్అలామ్ ఈ నెల 19న పాఠశాల నుంచి పారిపోయాడు. తుని రైల్వే స్టేషన్‌లో తిరుగుతుండగా నైట్‌బీట్ కానిస్టేబుల్ బాలుడుని గుర్తించాడు. వివరాలు అడుగగా కోల్‌కతా నేతాజీ నగర్‌కు చెందిన బషీర్అలాం కుమారుడినని చెప్పాడు. పాఠశాల నుంచి పారిపోయి వచ్చినట్టు చెప్పడంతో ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌కు జీఆర్‌పీ ఎస్ఐ బి.రోహిణిపతి సమాచారం చేరవేశాడు. దీంతో సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్‌కు అప్పగించారు.

అపస్మారక స్థితిలోని మహిళ ఆసుపత్రికి తరలింపు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయం సమీపంలో సుమారు 50 ఏళ్ల వయస్సు కలిగిన ఓ గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో పడి ఉందని త్రీ టౌన్‌పోలీసులు తెలిపారు. సోమవారం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరిన పోలీసులు అపస్మారక స్థితిలో పడిఉన్న ఆ మహిళను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్సపొందుతోంది. ఆమె వివరాలు తెలియాల్సి ఉంది.

వేర్వేరు ఘటనలలో మహిళలపై దాడులు

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక చర్చిపేటకు చెందిన రూపపై ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చినట్టు ప్రకాష్‌నగర్ పోలీసులు తెలిపారు. చర్చిపేటకు చెందిన రూప ప్రకాష్‌నగర్‌లో చక్రవర్తి అపార్ట్‌మెంట్ వద్దపనిచేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అపార్ట్‌మెంట్ వద్ద పనిచేస్తుండగా ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక సాంబశివరావుపేటకు చెందిన పొన్నాడ లలితను వారి ఇంట్లోనే అద్దెకుంటూ ఖాళీ చేయకుండా గొడవలు పడుతున్న హనుమంత్, కుమారి సోమవారం ఆమెతో గొడవ పడి గాజు పెంకుతో దాడి చేశారు. ఆమెను బంధువులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డుప్రమాదంలో నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరు చోట్ల సోమవారం జరిగిన రోడ్డుప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. శాటిలైట్ సిటీ నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను అదే రోడ్డులోని స్థానిక క్రిస్టియన్ హాస్పిటల్‌వద్ద ఒక వాహనం ఢీకొట్టింది. డ్రైవర్ శివతోపాటు మరో ఇద్దరు గాయపడ్డారు. క్వారీ సెంటర్‌లో బిక్కవోలుకు చెందిన నీలపాల వీరబాబు బైక్‌పై వెళ్తుండగా మరో బైక్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో వీరబాబు గాయపడ్డాడు. ఈ మేరకు బొమ్మూరు, త్రీ టౌన్‌పోలీస్ స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని వాహనం ఢీకొని నక్క మృతి

ఏటపాక: మండలంలోని గన్నవరం ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రిగుర్తు తెలియని వాహనం ఢీకొని నక్క మృతి చెందింది. ప్రధాన రహదారిపై అర్ధరాత్రి నక్కను వాహనం ఢీకొని వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఉదయాన్నే స్థానికులు గుర్తించారు. మృతి చెందిన నక్కని పలువురు ఆసక్తిగా చూశారు.

ఇంటికొకరు

ఉద్యమంలో చేరండి

● కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ● పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

కిర్లంపూడి: ఇంటికొకరు ఉద్యమంలో చేరితే రిజర్వేషనX సాధించుకోవచ్చునని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. పోలీసులు ఎన్ని బాధలు పెట్టినా వెనక్కి తగ్గకూడదని పిలుపునిచ్చారు. కిర్లంపూడిలో సోమవారం తన నివాసం ప్రధాన గేటు వద్ద నిరసన దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. 13 జిల్లాల కాపు జాతి భవిష్యత్తు తరాల కోసం పోరాడాలన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు కాపుల ఇంటింటికి తిరిగి రిజర్వేషన్లు కల్పిస్తానని చెప్పి ఓట్లు వేయించుకుని ఇప్పుడు ఉక్కుపాదం మోపుతున్నారన్నారు. కాపులు ప్రతిరోజు చలో కిర్లంపూడి కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియజేయాలన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చి గ్రామంలో వినూత్న రీతిలో నిరసనలు తెలపాలన్నారు. వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, గుండా వెంకటరమణ, ఆరేటి ప్రకాశ్, సర్పంచ్ నాగబాబు, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అడ్డుకున్న పోలీసులు

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం 27వ రోజు అయిన సోమవారం కూడా పాదయాత్రకు యత్నించారు. పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీంతో ఆయన దీక్షా శిబిరం వద్ద నిరసన తెలియజేశారు. పశ్చిమగోదావరిజిల్లా, కోనసీమ, మండపేట, పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచే కాకుండా పలు గ్రామాల నుంచి మహిళలు, కాపులు, యువత అధిక సంఖ్యలో వచ్చి ముద్రగడకు మద్దతు తెలిపారు. అనపర్తి నియోజకవర్గం నుంచి వచ్చిన కాపు జేఏసీ నాయకులు కిర్లంపూడిలో పాదయాత్ర చేశారు. తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో రామచంద్రపురం, గోనేడ, తామరాడ తదితర గ్రామాల నుంచి కాపు నాయకులు బైక్ ర్యాలీ చేపట్టారు. నల్లజెండాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో మహిళలు భారీ నిరసన తెలిపారు. కాపులు రెండెడ్ల బళ్లపై భారీ స్థాయిలో కిర్లంపూడి వెళ్లి ఉద్యమనేతకు మద్దతు ప్రకటించారు. రాజుపాలెం నుంచి గణేశుల రాంబాబు, లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, సర్పంచ్ పెంటకోట నాగబాబు తదితరులున్నారు.



మహిళలకు అభివాదం తెలుపుతున్న ముద్రగడ

సుధా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

● పరికరాలు ధ్వంసం ● రూ.కోటి వరకు నష్టం

పెద్దాపురం: పెద్దాపురం నుంచి సామర్లకోట వెళ్లే రోడ్డులోని సుధా ఆగ్రో ఆయిల్ అండ్ కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిడెడ్ ఫ్యాక్టరీలో ఆదివారం అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ పరిపాలనా కార్యాలయానికి వెనుక భాగంలో ఉన్న హైడ్రోజన్ ట్యాంకుల నుంచి మంటలు చెలరేగి పేలుడు సంభవించింది. దీంతో పెద్దాపురం, సామర్లకోట ప్రజలు భయందోళనకు గురయ్యారు. సుమారు కోటి రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించింది. సుమారు 12.30 గంటల ప్రాంతంలో హైడ్రోజన్ ట్యాంకుల వాల్వ్ లీకు అవడంతో పాటు, అదే సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదు. సుమారు 30 అడుగుల వరకు మంటలు లేచాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పేలుడు తీవ్రతతో ట్యాంకు వద్ద ఉన్న రేకులు ఎగిరిపడ్డాయి. హైడ్రోజన్ ట్యాంకులకు దగ్గరలో ఉన్న ఇతర పరికరాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఫ్యాక్టరీ పరిపాలనా విభాగం కార్యాలయంతో పాటు ఇతర భవనాల అద్దాలు పగిలి గాజు పెంకులు చెల్లా చెదురుగా పడ్డాయి. అగ్నిమాపకశాఖాధికారి డి.రాంబాబు ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ ఎమ్.నరసింహారావు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాద స్థలాన్ని ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి టి.ఉదయకుమార్, డీఎస్పీ సీహెచ్ రామారావు, సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ కృష్ణభగవాన్, తహసీల్దార్ గోగుల వరహాలయ్య, ఫ్యాక్టరీస్ ఇనX స్పెక్టర్ తదితరులు పరిశీలించారు.



అగ్ని ప్రమాదం జరగడంతో ఛిద్రమైన యూనిట్



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణాన్ని కల్పించాలి

కలెక్టర్ కార్తికేయమిశ్రా



కలెక్టరేట్: జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అవసరమైన వాతావరణాన్ని కల్పించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా వివిధ ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. కలెక్టరేట్ కోర్టు హాల్లో సోమవారం ఆయన అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. పరిశ్రమల స్థాపనకు 1851 దరఖాస్తులు అందాయన్నారు. వాటిలో 1751 దరఖాస్తులకు సింగిల్ విండో విధానంలో సత్వర అనుమతులు ఇచ్చామన్నారు. ప్రమాణాలకు అనుగుణంగా లేని 88 దరఖాస్తులను తిరస్కరించామన్నారు. పరిశీలనలో ఉన్న మరో 12 దరఖాస్తులను గడువులోపు ఆయా శాఖలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రూ.11,131 కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్న 8 భారీ, మెగా పరిశ్రమల ద్వారా సుమారు 14వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏవీ పటేల్, సింగిల్ విండో వ్యవస్థలోని ప్రభుత్వ శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

విస్తరణ పనులు వేగవంతం చేయాలి

జిల్లాలో చేపట్టిన 216 జాతీయ రహదారి, ఏడీబీ రోడ్డు విస్తరణ, కోటిపల్లి - నర్సాపురం రైల్వేలైన్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఏడీబీ రోడ్డు విస్తరణకు రాజమహేంద్రవరం, పెద్దాపురం, కాకినాడ డివిజన్ పరిధిలో భూ సేకరణ పూర్తిచేసి భూమిని అప్పగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వచ్చే నెలలో టూరిజం ప్రాజెక్టు పనులకు ప్రారంభోత్సవం చేయాలన్నారు. సెప్టెంబరు 19న పాశర్లపూడి, ఆదుర్రు పర్యాటక ప్రాంతాలను అక్టోబరు 20న కాకినాడ బీచ్ ఫ్రంట్ అభివృద్ధిప్రాజెక్టును ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. ఉప్పాడలో స్టేట్ ఇనX స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ పనులు వెంటనే మొదలు పెట్టాలని ప్రాంతీయ పర్యాటకాధికారి భీమశంకరం ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. కాకినాడ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

బావిలో యువతి మృతదేహం

హత్య చేసి గోనె సంచిలో కట్టి పడేసిన వైనం

రాజానగరం: రాజానగరం మండలం కోలమూరు గ్రామ శివారులో పాడుబడిన బావిలో ఒక గుర్తు తెలియని యువతి మృతదేహం కనిపించింది. రాజానగరం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సుమారు 23 సంవత్సరాలు వయసు కలిగిన గుర్తు తెలియని ఒక యువతిని చంపేసి కాళ్లు, చేతులు కట్టి, గోనె సంచిలో పెట్టి గ్రామంలోని కళ్యాణ్‌నగర్-2 సమీపంలోని పాడుబడిన బావిలో పడేశారు. సోమవారం ఉదయం మూట పైకి కనిపించడంతో పశువుల కాపరులు, బాటసారులు, స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, డీఎస్పీ రమేష్‌బాబు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయించారు. యువతిని మూడు నాలుగు రోజుల కిందట ఎక్కడో హత్యచేసి ఈ ప్రాంతంలో పాడుబడిన బావిలో పడేసి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. నీలం రంగు జీన్ ఫ్యాంట్, బ్లూ రంగు టీషర్టు శరీరంపై ఉంది. మెడకు చున్నీ చుట్టి ఉంది. అలాగే యువతి కుడిచేతిపై పద్మ అని పచ్చబొట్టుతో రాసి ఉంది. యువతి ముఖం గుర్తించేందుకు వీలులేకుండా రాయితో మోదారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో మార్చురీలో భద్రపర్చినట్లు పోలీసులు తెలిపారు. సీఐ వరప్రసాద్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రాజానగరం ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



బావిలో పడిఉన్న మూట

తనిఖీ అధికారులపై బార్ సిబ్బంది దాడి

కేసు నమోదు చేసిన పోలీసులు

గొల్లప్రోలు: తనిఖీలకు వెళ్లిన ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ, సిబ్బందిపై దాడి చేసి నిర్బంధించిన బార్ నిర్వాహకులపై గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ శివకృష్ణ ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. గొల్లప్రోలు పట్టణంలోని మొగలి బార్ అండ్ రెస్టారెంట్‌కు తనిఖీల నిమిత్తం ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ సీఐ జి.వెంకటేశం, ఎస్ఐ సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి వెళ్లారు. ఆ సమయంలో బార్ నిర్వాహకులు, సిబ్బంది పోలీసుల విధి నిర్వహణను అడ్డుకోవడమే కాకుండా దాడి చేసి బార్ లోపల నిర్బంధించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ సీఐ వెంకటేశం ఫిర్యాదు మేరకు మొగలి రాజా, రాజేష్, పడాల శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివకృష్ణ తెలిపారు.

24న ప్రైవేటు విద్యా సంస్థల బంద్

● అసోసియేషనX నాయకులపై దాడికి నిరసన

● సంఘం ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న నాయుడు

అమలాపురంటౌన్: కర్నూలులో ప్రైవేటు విద్యా సంస్థల అసోసియేషనX రాష్ట్ర నాయకులు జనార్ధనరెడ్డి, పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘం నాయకుల దాడిని ఖండిస్తూ ఈనెల 24న రాష్ట్రస్థాయిలో ప్రైవేట్ విద్యా సంస్థల బంద్ పాటిస్తున్నట్టు సంఘం ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సోమవారం అమలాపురంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులపై దాడిని తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దాడులకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఎస్‌వీ రమణ, జిల్లా కార్యదర్శి టి.అయ్యప్పనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.గోపీనాథ్, రత్నం, టీవీవీ సత్యనారాయణ, శ్రీనివాస్, జి.మూర్తి, గోపాలకృష్ణ, పీవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.



4 దశాబ్దాలుగా.. యూనిట్లతో..!

నిరంతర వెలుగులనిస్తున్న.. సీలేరు కాంప్లెక్స్ జలవిద్యుత్పత్తి కేంద్రాలు

మోతుగూడెం (చింతూరు)

ఉమ్మడి రాష్ట్రంలో తెలుగురాష్ట్రంలో ఉన్న ప్రజలకు నిరంతరంగా ఏడాది పాటు విద్యుత్పత్తిని అందించే సీలేరు కాంప్లెక్స్‌కు నాలుగు దశాబ్దాల చరిత్ర ఉంది. జల విద్యుత్పత్తి యూనిట్లను నెలకొల్పిన రోజు నుంచి అంచలంచెలుగా తర్వాత నాలుగు యూనిట్లను ఏర్పాటు చేసి జల విద్యుత్పత్తిలో అనేక రికార్డులను సొంతం చేసుకుంది. ఇక్కడ పని చేస్తున్న ఏపీ జెన్‌కో యాజమాన్యంతో పాటు ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికుల కృషి మూలంగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా జల విద్యుత్తిని ప్రజలకు అందిస్తూ వెలుగునిస్తుంది. సీలేరు కాంప్లెక్స్ పరిధిలో ఒడిసా- ఆంధ్రా సరిహద్దున ఉండటంతో పాటు దట్టమైన అటవీ ప్రాంతం, పెద్దపెద్ద నదులు, జలాశయాలు, కొండలు ఉండటంతో జలవిద్యుత్పత్తికి కావలసిన నీరు మెండుగా ఉండటంతో సాధ్యమవుతోందని ఇంజనీర్లు తెలియజేస్తున్నారు. ఏడాది పొడవునా జల విద్యుత్తిని కొనసాగించేందుకు అనేక డ్యామ్‌లు, కాలువలు ఇక్కడి యాజయాన్యం ముందుచూపుతో ఏర్పాటు చేసుకోవడంతో జల విద్యుత్పత్తి ఇక్కడ నిరంతరంగా సాగుతోంది. నాటి నుంచి నేటి వరకు అనేక రికార్డులను సృష్టిస్తూ సీలేరు కాంప్లెక్స్ దేశంలోనే గొప్ప జలవిద్యుత్పత్తి కేంద్రంగా పేరు సంపాదించుకుంది.

1976లో మొదటి జలవిద్యుత్పత్తి యూనిట్ ప్రారంభం

సీలేరు కాంప్లెక్స్ ఏర్పాటు 28.03.1976లో మొదటి జలవిద్యుత్పత్తి యూనిట్‌ను ప్రభుత్వం ఏపీ జెన్‌కో యాజమాన్యం పేరుతో ప్రారంభించింది. ఆ తర్వాత అదే ఏడాదిలో రెండవది 02-06-1976లో ప్రారంభం కాగా మూడవది 08-11-1977, నాల్గవది 13-08-1978లో ప్రారంభించి నిరంతరంగా జలవిద్యుత్పత్తి చేస్తున్నారు. ప్రతీ ఏడాది రికార్డులను అధిగమిస్తూ వస్తోంది. భవిష్యత్తులో మరో రెండు జల విద్యుత్పత్తి యూనిట్లను ఏర్పాటుచేసేందుకు ఏపీ జెన్‌కో యాజమాన్యం సన్నాహాలు చేస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత చాలా మంది ఉద్యోగులు , ఇంజనీర్లు తెలంగాణా ప్రాంతాలకు వెళ్లిపోవడంతో సీలేరు కాంప్లెక్స్‌లో ఇబ్బందులున్నా ఎలాంటి అంతరాయం లేకుండా ఏపీ జెన్‌కో యాజమాన్యం చర్యలు తీసుకుంది. త్వరలోనే పూర్తి స్థాయిలో ఇంజనీర్లను ఉద్యోగులను, కార్మికులను నియమిస్తామని అధికారులు చెబుతున్నారు సీలేరు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పొల్లూరు. ఫోర్‌బై, డొంకరాయి, ఎగువ దిగువ సీలేరులో ఉద్యోగులకు ఏపీ జెన్‌కో యాజమాన్యం ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తూ వస్తోంది.

సీలేరు జలవిద్యుత్పత్తికి ఆరు జలాశయాలు.. సీలేరు జలవిద్యుత్పత్తికి ఆరు పెద్ద పెద్ద జలాశయాలు(డ్యాం)లను ఏర్పాటు చేసింది. ఈ జలాశయాల నుంచి మోతుగూడెంలో ప్రాంతలోని పొల్లూరు వరకు అనేక కెనాల్స్‌ను ఏర్పాటు చేసి జల విద్యుత్పత్తిని చేస్తున్నారు. ఆరు జలాశయాలలో బలమెల రిజర్వాయర్ (ఒడిసా), గుంటివాడ జలశయం, ఏవీపీ జలాశయం, పిక్‌ఆఫ్ జలయాశయం, డొంకరాయి జలశయం, ఫోర్‌బై జలాశయాలు ముఖ్యమైనవి. 365 రోజుల పాటు ఈ జలాశయాలు జలవిద్యుత్పత్తికి కావలసిన నీటిని పుష్కలంగా అందిస్తున్నాయి.

త్వరలోనే మరో ఐదు, ఆరు యూనిట్లను ఏర్పాటు చేస్తాం
సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీర్ - ఎల్ మోహనరావు



సీలేరు కాంప్లెక్స్‌కు నాలుగు దశాబ్దాల చరిత్ర ఉంది. దీని పరిధిలో ప్రస్తుతం 4 యూనిట్లు జలవిద్యుత్పత్తి చేస్తున్నాయి. త్వరలోనే ఐదు, ఆరు యూనిట్లను ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంది.ఇక్కడి ఇంజనీర్లు, ఉద్యోగులు కార్మికుల కృషి కారణంగా జల విద్యుత్పత్తిలో అనేక రికార్డులు సాధించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఇదే పంథా కొనసాగించేందుకు కృషి చేస్తాం. అంతేకాకుండా సీలేరు కాంప్లెక్స్‌లో పూర్తి స్థాయిలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులను నియమించేందుకు కూడా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగులకు కావలసిన సౌకర్యాలు కూడా అందిస్తున్నాం. అ ప్రాంతంలో జెన్‌కో యాజయాన్యం తరఫున అనేక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నాం.



జల విద్యుత్పత్తి కోసం ఏర్పాటు చేసిన భారీ యంత్రాలు



పొల్లూరులోని జల విద్యుత్పత్తి కేంద్రం



సీలేరు ప్రాంతంలో ఉన్న జలాశయం



వారికైతే ఓటు వేసేవాళ్లమే..వీరికా..చూద్దాం లెండి! ఓటర్ల నిట్టూర్పులు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): వారికైతే ఓటు వేస్తామని.. కొందరు ఓటర్లు అంటున్నారు.వీరికైతే వేస్తామని కొందరంటున్నారు. కొందరైతే చూద్దాం లెండి..అని నవ్వుతూనే చెబుతున్నారు. వారికా? అని కొందరు నిట్టూర్పులు విడుస్తున్నారు. ఎందుకంటే గతంలో ఆయన పనితీరుపై వీరికి విపరీతమైన నమ్మకం, గురి ఉండటం. ఆయన హయాంలో వార్డులో జరిగిన అవినీతిపై బాహాటంగానే విమర్శించుకుంటున్నారు. కొందరు మంచి వాళ్లంటే ఆయన బరిలో ఉంటే ఓటు వేసేవారమని కొంద రంటున్నారు. ఆమె బరిలో ఉంది కాబట్టి.. చూద్దాం లే! అని కొందరంటున్నారు. భార్య ఉంటే భర్త అయితే బాగుం డును అంటున్నారు. భర్త ఉంటే భార్యయితే బాగుండును అంటున్నారు. ఎండా కాలంలో వానాకాలం ఉంటే ఎంత బాగుండు.. అని కోరుతున్నట్లుంది పరిస్థితి. దీంతో ఓటర్ల మనోగతం అర్థం కాక అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. తెలిసిన వారికి, తెలియని వారికి ఎవరికి ఎలా చెప్పాలో తెలియక సతమతమవుతున్నారు.



ప్రచారంలో పదనిసలు (సిత్రాలు సూడరో)



ఓటేయండి..చల్లగా ఉండండి.. 40వ డివిజన్‌లో కొబ్బరి బొండాలు కొట్టి కార్యకర్తలకు ఇస్తున్న టీడీపీ అభ్యర్థిని



అమ్మకి, నాన్నకి చెప్పమ్మా: 21వ డివిజన్‌లో ఉప ముఖ్య మంత్రి రాజప్ప, ఎమ్మెల్యే కొండబాబు ప్రచారం



ఓట్లు సాలిడ్‌గా రావాలండే.. ఇస్త్రీ బాగా చేయాలి 23వ డివిజన్‌లో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు ప్రచారం



విజయీభవ...ఇక ఓట్లన్నీ మనకే! 41వ డివిజన్‌లో మంత్రి మాణిక్యాల రావు ప్రచారం



చెప్పండమ్మా! ఇంకా ఏమైనా ఉంటే చెప్పండి! ఇంకా చెప్పండి! నగరంలో వైసీపీ నేత విజయసాయిరెడ్డి ప్రచారం

పోలింగ్ స్టేషన్లు పరిశీలించిన.. ఎన్నికల కమిషనర్

కార్పొరేషన్: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్ సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా గాంధీనగర్‌లోని 41/1 పోలింగ్ కేంద్రాన్ని, రామారావుపేటలోని 39/1, 39/2, 39/3, 39/4 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడ పోలింగ్ కోసం ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాల ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను కమిషనర్‌కు కలెక్టర్ కార్తికేయ మిశ్రా వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులకు వీల్‌చైర్స్ ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు.ఓటర్లకు టాయిలెట్స్, మంచి నీరు సదుపాయాల ఏర్పాట్లపై కమిషనర్ తగిన సూచనలిచ్చారు. కమిషనర్ వెంట మున్సిపల్ కమిషనర్ అలీంబాషా, కాకినాడ ఆర్డీవో రఘుబాబు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఈఈ పీవీ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

29న కాకినాడలో లోకల్ హాలిడే

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

కలెక్టరేట్: కాకినాడ నగర పాలక సంస్థకు ఈ నెల 29న ఎన్నిక జరగనున్న దృష్ట్యా 29న స్థానిక సెలవుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలకు ఆరోజు సెలవుగా ప్రకటిస్తూ జీవో జారీచేసింది. ప్రజలు ఓటు వేసేందుకు వీలుగా .. ఈ సౌకర్యం కల్పించినట్లుగా పేర్కొన్నారు.

రెండో ఆలోచనే లేదు..

గెలుపు మాదే: ఆర్థిక మంత్రి యనమల



టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని దాంట్లో ఎటువంటి సందేహం లేదని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో రెబెల్స్ సహజమన్నారు. టీడీపీ, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రెబెల్స్ ఉండటం సాధారణమైన అంశమని పేర్కొన్నారు. సర్దుబాట్లు జరుగుతున్నాయని, అన్ని సజావుగా సాగి ప్రచారంలో టీడీపీ ముందంజలో ఉందన్నారు. ఇప్పటికే చాలా మందిని అటు బీజేపీ, ఇటు టీడీపీలకు చెందిన రెబెల్స్‌ను తొలగింపు జరిగిందన్నారు. టీడీపీ శ్రేణులు కాకినాడ నగరంలో సమన్వయంతో టీడీపీ శ్రేణులు పని చేస్తున్నారన్నారు. బీజేపీ, టీడీపీ భాగస్వామ్య పక్షాల అభ్యర్థులు అన్ని డివిజన్లలో ప్రచారం జోరందుకున్నాయన్నారు. టీడీపీ గెలుపు ఖాయం అన్నారు. దీంట్లో రెండో ఆలోచన లేదన్నారు. ఎక్సైజ్ మంత్రి జవహర్ మాట్లాడుతూ దళితులకు టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. వైసీపీ ఆ పార్టీలో దళితులకు ఎటువంటి పదవులు కేటాయించడం లేదన్నారు. టీడీపీలో తనతో పాటు డజన్ల కొద్ది నేతలు ఉన్నారన్నారు. అటు నంద్యాల, ఇటు కాకినాడల్లో దళితులందరూ టీడీపీకే ఓటు వేయనున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు బోళ్ళ వెంకట కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు: బొత్స



విలేకరుల సమావేశంలో వైసీపీ నేత బొత్స సత్యనారాయణ, నేతలు

కాకినాడ, (ఆంధ్రజ్యోతి): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు ఓటర్లను ప్రలోబాలకు గురిచేస్తున్నారని వైసీపీ నేత బొత్సా సత్యనారాయణ ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కాకినాడలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని, ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు. కాకినాడలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బొత్స మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఓటర్లను టీడీపీ ఏ విధంగా మభ్యపెట్టి ప్రలోభాలకు గురి చేసిందో అదే డ్రామాను ఇక్కడ కూడా ఆ పార్టీ నాయకులు ఆడుతున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రచార శైలిని గమనిస్తుంటే ఒక్కో ప్రాంతంలో ఒక్కో వేషం వేస్తున్నట్టుగా ఉందన్నారు. టీడీపీ మిత్రపక్ష మైన బీజేపీ నంద్యాలలో ఎందుకు ప్రచారం చేయలేదన్నారు. అక్కడ ప్రచారం చేస్తే మైనారిటీలు ఎదురుతిరుగుతారని, అక్కడకు వెళ్లకుండా ఇక్కడకు వచ్చి టీడీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ సిటీ హోదా కాకినాడకు ప్రకటించిన కేంద్రం ఆదిశగా రూ.1,900 కోట్లు నిధులు విడుదల చేస్తే, ఆ అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. కేవలం రూ.5 కోట్లు ఖర్చు చేసి మిగిలిన సొమ్మును దోచుకోవడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఏడాదికి రూ.400 కోట్లు స్మార్ట్ సిటీకి ఖర్చు చేయాలని, ఎక్కడ ఖర్చు పెట్టారని నిలదీశారు. ఎల్ఎన్‌జీ టెర్మినల్, పెట్రో యూనివర్సిటీ, ఫుడ్‌పార్క్ ఏమయ్యాయని నిలదీశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధిస్తుందన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పినిపె విశ్వరూప్, మోపిదేవి వెంకటరమణ, చలమలశెట్టి సునీల్, కొప్పన మోహనరావు, కందుల దుర్గేష్, ద్వారంపూడ్డి, వేణు, కర్రి పాపారాయుడు పాల్గొన్నారు.



ఆకాశమంత అభిమానం: 21వ డివిజన్‌లో ప్రచారంలో ముస్లిం అభ్యర్థిని సుల్తానా బేగం

ఆనందమూ..ఆనందమాయే!

బహుముఖ పోరుతో ఓటర్లలో మొహమాటం ☆ కొత్తగా ఆలోచించమంటున్న యువత

కాకినాడ (ఆంధ్రజ్యోతి)

అప్పటివరకు ఇంటి పక్కనే ఉన్న ఆమె.. పొద్దున్న లేవగానే.. ఇంటి పక్కవాళ్లని ఈరోజు ఏం కూర వదినా! అంటూ మొదలైన పలకరింపులతో జీవనచర్య ప్రారంభించేవాళ్లు. అలాంటిది రాత్రికి రాత్రి ఒక్కసారి కార్పొరేట్ అభ్యర్థిగా ఒక ప్రధానపార్టీ ప్రకటించేసరికి.. స్టార్స్‌గా మారి పోయారు.అందరిళ్లకు వెళ్ళి.. చనువుగా మాట్లాడుతున్నారు. కొందరైతే కొండంత సంతోషంతో అభ్యర్థులపై ఆప్యాయత వర్షం కురిపిస్తున్నారు. చిన్నచిన్న డివిజన్లు, నాలుగైదు వీధులు, పొద్దున్న నుంచి అటూఇటూ తిరిగేవాళ్లు.. అందరూ ముఖపరిచయం ఉన్నవాళ్లే..ఇలాంటి స్థితిలో అభ్యర్థులుగా పోటీలో ఉన్నవాళ్లు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తుంటే.. కొందరు స్నేహితులు, బంధువులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. కొందరు ఏం చెప్పాలో తెలియక మొహమాట పడుతున్నారు.

కాకినాడ నగరంలో సందడి మొదలైంది. ఏ చోటకి వెళ్లినా.. మైక్‌ల్లో ప్రచారం హోరెత్తిపోతోంది. అపార్ట్‌మెంట్లకు వెళ్లి..చుట్టాలు వచ్చినట్లుగా.. నవ్వుతూ పలకరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. ఐదారు డివిజన్లు మినహా, మిగిలిన చోట్ల ప్రధాన పార్టీల అభ్యర్థులు స్వతంత్రులు, రెబల్స్‌తో పోటీ పడుతున్నారు. కొన్ని డివిజన్లలో 6-8 మంది పోటీ చేస్తుండగా, వారిలో ముగ్గురు స్వతంత్రులు, రెబల్స్ కావడం గమనార్హం.వీటిలో కొన్ని పరిశీలిస్తే కార్పొరేటర్ స్థానానికి ఏడుగురు బరిలో ఉన్నారు. పోరు బహుముఖంగానే కనిపిస్తోంది. కొందరు సీనియర్ కౌన్సెలర్లు గతంలో కార్పొరేటర్లుగా పనిచేసి, ఇప్పుడు మారిన రిజర్వేషన్ల వల్ల తమ భార్యలను పోటీకి దించారు. స్థానిక పాలనలో ఎంత అనుభవం ఉన్నప్పటికీ, నేరుగా వీరు పోటీ చేయకపోతుండటంతో ఓటర్లలో మార్పు కనిపిస్తుంది. స్నేహితులు ఒక పార్టీలో ఉంటే.. సామాజిక వర్గం ఒకపార్టీలో ఉంటే, బంధువర్గం ఒకచోట.. ఇలా రకరకాలుగా విభిన్నవర్గాలుగా విడిపోయి ఓటర్లున్నారు. ఈ పరిస్థితుల్లో అభ్యర్థులు ఏదోరీతిలో ప్రచారాన్ని ముగించుకొని ఇళ్లకు చేరుతున్నారు.వారిని ఎలా తమవైపు తిప్పుకోవాలి? అనే వ్యూహరచనలు సాగడం లేదు.ఎంతసేపు డబ్బు లిద్దాం, మందు పోద్దాం..అనే రీతిలోనే సాగుతున్నాయి.రాత్రిళ్లు బంధువులు, స్నేహితులను, సామాజికవర్గాలను కూర్చోబెట్టి...వారితో అను నయంగా మాట్లాడి.. సమస్యను ఒక కొలిక్కి తీసుకువస్తే.. కొంతవరకు ఫలితం ఉంటుందని చదువుకున్న యువత అంటోంది. అంతేగానీ ఓటేయండి.. ఓటేయండి.. అంటూ వారి ఇళ్లల్లోకి వెళ్లి పనులు చేయడం, ఫొటోలకు ఫోజులివ్వడం ఇలా పాత చింతకాయ పచ్చడి ఫార్ములాల్లో కాకుండా కొత్తగా యువతరాన్ని ప్రోత్సహిస్తే ఫలితాలుంటాయని ఆన్ లైన్ విశ్లేషణలు చెబుతున్నాయి. కొత్తగా ఆలోచించమని నేర్పుతున్నాయి.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..**
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. **Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?**
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. **Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?**
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. **Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?**
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. **Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……**
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. **Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?**
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. **Which of the following lines forms border between North Korea and South Korea?**
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. **Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?**
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. **Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?**
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. **The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….**
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. **Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?**
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. **Match the following?**

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. **The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……**
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. **The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..**
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. **Find the Arundhati Roy's first novel?**
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. **Usain Bolt, greatest sprinter, belongs to …..**
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. **World's largest Crude Oil importer?**
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. **World's largest Crude Oil exporter?**
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. **India's largest trade partner?**
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. **NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?**
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. **Who is the author of book "The Adivasi Will Not Dance"?**
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. **Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?**
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. **Who is the Union Minister for Environment, Forests and Climate Change?**
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. **India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?**
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. **What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?**
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. **Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?**
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. **Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?**
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. **McMohan Line represents boundary between which following two countries?**
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. **Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?**
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. **How many Indian companies listed in Fortune Global 500 companies list?**
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. **SBI's rank in the Fortune Global 500 companies list?**
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. **Match the following?**

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. **First bank to introduce ATM in India was HSBC in…**
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 42

● **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1

అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ ఐ/ పిటిఐ/ యుఎన్ ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3

అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● **మానిటర్**

ఖాళీలు: 38

అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

దరఖాస్తు ఫీజు: రూ.300

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.

విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్ / ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.

సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17

పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్

పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి

ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15

ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16

ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23

వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 224

విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20

దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29

వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) 1 Ω = 10^{10} ab Ω బి) 1 Ω = 10^{8} ab Ω
సి) 1 Ω = 10^{9} ab Ω డి) 1 Ω = 10^{7} ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^{5} J బి) 36 x 10^{5} ev
సి) 36 x 10^{6} J డి) 36 x 10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు


21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) w = iRt బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) p = vi బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌ లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్ / ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్ డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్ డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్ డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

ఏలేశ్వరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మ్యాథమెటిక్స్, బోటనీ సబ్జెక్టుల బోధన నిమిత్తం గౌరవ వేతనంతో గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్లుగా పనిచేసేందుకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.పేర్రాజు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, ఎంఎస్సీ బోటనీ డిగ్రీ పూర్తిచేసి 50 శాతం మార్కులు సాధించిన వారు ఈ కోర్సుల నియామకానికి అర్హులన్నారు. నెలకు రూ.10వేలు వేతనం చెల్లిస్తారన్నారు. ఆసక్తి గల నిరుద్యోగులు 23వ తేదీ సాయంత్రంలోగా తమ కళాశాలలో దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ పేర్రాజు కోరారు.

'హౌసింగ్ ఫర్ ఆల్'లో 2145 గృహాల మంజూరు

అవగాహన సదస్సులో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏలేశ్వరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో భాగంగా అర్హులకు 2145 వ్యక్తిగత గృహాలు నిర్మించుకునేందుకు అనుమతులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైలా సత్యనారాయణ అన్నారు. సోమవారం మున్సిపల్ శాఖ కార్యాలయంలో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తులు చేసుకునే విధానాలపై అవగాహన కలిగించేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ల నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ముద్రగడ నాయుడు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకం క్రింద గృహ నిర్మాణానికి సంబంధించి కేంద్రం రూ.1.05 లక్షలు, రాష్ట్రం రూ.లక్ష వంతున చెల్లిస్తుందన్నారు. సొంత స్థలం కలిగి ఉన్న లబ్ధిదారులు తన వాటాగా రూ.25వేలు డిపాజిట్‌ను బ్యాంకు చెల్లించాలని ప్రభుత్వం బ్యాంకు ద్వారా మరో రూ.75వేలు రుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, లైసెన్స్ సర్వేయర్లు చంద్రకుమార్, పాండ్రంకి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, సతివాడ రాజేశ్వరరావు, బూర్లు సత్తిబాబు, జువ్విన వీర్రాజు, కొప్పాడ రమేష్, ముత్యాల నారాయణ, కడింశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న మున్సిపల్, గృహనిర్మాణ శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు


ప్రధాన పోస్టాఫీసు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

ఏలేశ్వరం: తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్(తపాలా ఉద్యోగులు) సోమవారం ఆందోళన చేపట్టారు. ఊర వీరభద్రరావు, వింజరపు వెంకటప్రసాద్, నారజాని శ్రీనివాసరావు తదితర యూనియన్ నేతల నాయకత్వంలో ఏలేశ్వరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల పరిధిలోని సబ్ పోస్టాఫీసు కార్యాలయాల్లో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా విధులను బహిష్కరించి పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రధాన పోస్టాఫీసు బ్రాంచ్ కార్యాలయం వద్ద బైఠాయించి సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్‌కె ప్రసాద్, పి.తాతారావు, ఎం.వీరబాబు, ఎస్.లక్ష్మణదొర, పి.భారతి, ఉడతల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతు తెలుపుతూ ధర్మవరం కాపు జేఏసీ ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థులు, యువత ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని జువ్వలవారి వీధి నుంచి సాగిన ప్రదర్శన జ్యోతులదిబ్బ పరిసరాల వరకు కొనసాగింది. ప్రభుత్వం అమరావతి పాదయాత్రకు అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనలో కాపు జేఏసీ నాయకులు సానా నూకరాజునాయుడు, నిమ్మకాయల పెదకాపు, సిద్దా అప్పలరాజు, నాగులాపల్లి ఏసుబాబు, జువ్వల నాగేశ్వరరావు, సత్యనారాయణ, బొల్లు రాజబాబు, జ్యోతుల కాసులు తదితరులు పాల్గొన్నారు.


ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం


తహసీల్దార్ కార్యాలయం ధర్నా చేస్తున్న గామస్తులు

అధ్వాన రోడ్డు దుస్థితిపై గ్రామస్తుల ఆందోళన

ఏలేశ్వరం: పెద్దపెద్ద గోతులతో శిథిలావస్థకు చేరి అధ్వానంగా మారిన చిన్నింపేట-చినశంకర్లపూడి ప్రధాన రహదారి దుస్థితిని నిరసిస్తూ సోమవారం సిరిపురం, చిన్నింపేట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అల్లం ఆదినారాయణ, కొల్లూరి నరసింహమూర్తి, అచ్చే సీతారాం తదితర నాయకుల నేతృత్వంలో సిరిపురం, చిన్నింపేట గ్రామాలకు చెందిన పలువురు ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో అనుపమకు రోడ్డు దుస్థితి, ప్రజల ఇబ్బందులపై వినతిపత్రాలు అందించారు. రోడ్డు దుస్థితిని చూసి తమ గ్రామాలకు ఆటోలు, స్కూల్ బస్సులు రావడం లేదని నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిబిరిశెట్టి గణేష్, శిడగం రాజు, దొడ్డి శ్రీనివాసరావు, మదినే వీరబాబు, బోడపాటి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.


బి.సావరంలో సొసైటీ సభ్యులకు విరాళాలు అందజేస్తున్న ఎంఈవో గోపాలకృష్ణ

విద్యార్థుల దాతృత్వం ప్రశంసనీయం

రాజోలు: చిన్న వయసులోనే విద్యార్థుల దాతృత్వం ప్రశంసనీయమని ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ అన్నారు. బి.సావరంలో శోభన స్కూలు విద్యార్థులు సేకరించిన రూ.1,09,242 విరాళాన్ని స్వరనయన రిహాబిలేషన్ డిజిబుల్ సొసైటీ సభ్యులు ఇ.తారకేశ్వరరావు, వై.రాంబాబులకు ఫాదర్ కె.ఆంటోనీ, ప్రిన్సిపాల్ కిస్టర్ మిదీషా ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలు అలవరుచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విరాళాలు సమకూర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.


బీబీ పట్నంలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులందరికి ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలి

రౌతులపూడి: విద్యార్థులందరికి ఎంఆర్ వ్యాక్సిన్లు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈవో ఎస్వీ నాయుడు కోరారు. బీబీ పట్నంలో విద్యార్థులకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్లు వేయగా, ఎంఈవో ఎస్వీ నాయుడు దీన్ని ప్రారంభించారు. బలరామపురం, గిడజాం, లచ్చిరెడ్డిపాలెం, ఎస్.అగ్రహారం, డీజే పురం గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో యామల సూరిబాబు సర్పంచ్‌లు పైల పైడిరాజు, సూరిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పాఠశాలల చట్టం 2017 రద్దు చేయాలి

రౌతులపూడి: స్వయం పోషక స్వాతంత్ర్య పాఠశాలల చట్టం 2017 రద్దు చేయాలని విద్యావికాస వేదిక జిల్లా కన్వీనర్ కేవీ రమణ డిమాండ్ చేశారు. రౌతులపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు గాడి కొండబాబు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేవీ రమణ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి కార్పొరేట్ పాఠశాలలపై నియంత్రణ ఉందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు దీనిపై న్యాయ పోరాటం చేయటం లేదన్నారు. యాజమాన్యాలు ప్రతి సంవత్సరం 12 శాతం ఫీజులు పెంచుకోవచ్చునని తెలిపారు. విద్యకు వ్యాపారందా లాభాన్ని గ్యారంటి చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌వీఆర్ మూర్తి, ఎన్.రామచంద్రరావు, వై.శ్రీను, బి.తాతబాబు, ఎ.వీర్రాజు, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కేవీ రమణ

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	జయ జానకి నాయక

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతపరచాలి

ప్రత్తిపాడు: మదర్‌థెరిసా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతపరచాలని సంఘం అధ్యక్షుడు పత్రి రమణ కోరారు. సోమవారం రాత్రి సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే సంఘం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ముఖ్యంగా చెరువుగట్టు ప్రాంతంలో కుర్చీలు వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సమావేశంలో మదర్‌థెరిస్సా సంక్షేమ సేవా సంఘం సభ్యులు గానాల గంగాధర్, గొడే హరిష్, బి.కృష్ణ, గండే బుజ్జియ్య, జె.చలంరాజు, కె.రాజబాబు, మలకల శివయ్య, రాపర్తి సుబ్రహ్మణ్యం, బి.వెంకట్రావు, సీంద్రపు భాస్కరరావు, కేతినీటి రాంబాబు, పీలా సుబ్రహ్మణ్యం, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
13
జగ్గంపేట
మంగళవారం 22/ 8/ 2017
జగ్గంపేట । గండేపల్లి । కిర్లంపూడి । గోకవరం

పింఛన్ల కోసం నాలుగు అర్జీలు

గండేపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణిలో పింఛన్ల కోసం నాలుగు అర్జీలు అందినట్టు తహసీల్దార్ గీతాంజలి తెలిపారు. వీటిని పరిశీలించి పింఛన్లు మంజూరు చేస్తామన్నారు.





రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్

'సిబ్బంది పనితీరు మారాలి'

గండేపల్లి: స్థానిక పీహెచ్‌సీలో సిబ్బంది పనితీరు మారేలా రోగులకు మెరుగైన వైద్యమందేలా చర్యలు తీసు కుంటామని డివిజన్ మెడికల్ ఆఫీసర్, జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్రావు అన్నారు. గండేపల్లి పీహెచ్‌సీని సోమవారం డాక్టర్ వెంకట్రావు పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సినేషన్ మండలంలో 97శాతం పూర్తైందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాయంత్రం 5 గంటలు దాటినా జాతీయజెండా భద్రపరచకపోవడంపై సిబ్బందిపై సీరియసయ్యారు. ఇంకెప్పుడు ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని సిబ్బంది బదులిచ్చారు. ఆయన వెంట డాక్టర్ లత, సిబ్బంది ఉన్నారు.



కొండయ్య దొర పరామర్శ

గండేపల్లి: మండలంలోని మురారిలో టీడీపీ సీనియర్ నాయకులు సేవ జగపతిరావు కుటుంబాన్ని సోమవారం హౌసింగ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ కందుల కొండయ్యదొర పరామర్శించారు. జగపతిరావు ఆకస్మికంగా మృతి చెందడంతో కొండయ్యదొర ఆయన స్వగృహానికి వెళ్లి సీతారాం, ఇతర కుటుంబీకులను పరామర్శించి సానుభూతి తెలిపారు. గండేపల్లిలో ఉప్పుల్ల రాజు మృతిచెందడంతో కుటుంబీకులు ఉప్పుల్ల బాబీను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట ఉండవిల్లి బుల్లిరాజు, ఉండవిల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

జగ్గంపేట/గండేపల్లి: ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుదారులకు సోమవారం స్థానిక ఆంధ్రా బ్యాంకులో ఇంటర్వ్యూలు నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్, అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూల్లో 50మంది హాజరయ్యారు. నేడు, రేపు జగ్గంపేట కార్పొరేషన్, ఎస్‌బీఐ మార్కెట్‌బ్రాంచ్, కాట్రావులపల్లి ఆంధ్రాబ్యాంకుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గుర్తించి ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో జి.వాసుదేవరావు కోరారు. గండేపల్లి డీసీసీబీ బ్యాంకులో ఎంపీడీవో కె.రమేష్, మేనేజర్ గణపతి ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూల్లో 50మందికిపైగా దరఖాస్తుదారులు హాజరయ్యారు.



బైక్ ర్యాలీ చేస్తున్న కాపులు

ముద్రగడకు మద్దతుగా కాపుల బైక్ ర్యాలీ

జగ్గంపేట/గండేపల్లి/కిర్లంపూడి: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా సోమవారం జగ్గంపేట నుంచి కిర్లంపూడి వరకు కాపులు బైక్ ర్యాలీ చేపట్టారు. కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాపులు, యువత బైక్‌లపై నల్లజెండాలు చేతపట్టుకుని సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ కిర్లంపూడి పయనమయ్యారు. ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు. కిర్లంపూడిలో సీతారాం, పలివెల సాయిరాం, నీలం వీరబాబు, గంధం రాజు, దొరె పూసలు తదితరులు నల్లజెండాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. గండేపల్లి మండలంలోని ఉప్పలపాడు నుంచి కాపులు భారీగా కిర్లంపూడి బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. సూర్యనారాయణ, గెడ్డం దొరబాబు, గంధం కాపు ఆధ్వర్యంలో యువతతో కలిసి ముద్రగడను కలిశారు.

కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

గండేపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ కార్తికేయ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్‌లో మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉపాధి హామీ తదితర అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో తహసీల్దార్ గీతాంజలి, ఎంపీడీవో కె.రమేష, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖలాధికారులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

ఏపీసీపీఎస్ఈఏ పోస్టర్ ఆవిష్కరణ

గోకవరం: ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏపీసీపీఎస్ఈఏ) మిలీనియం మార్చ్ సెప్టెంబరు-1 పోస్టర్‌ను సోమవారం తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణ ఆవిష్కరించారు. సీపీఎస్ ఎంప్లాయీస్‌కు పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆశాఖ మండల అధ్యక్షుడు పెదిరెడ్ల రాజు, ప్రధాన కార్యదర్శి ఎమ్.హరిబాబు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజకుమారి, వీఆర్వోలు ధర్మరాజు, బాపిరాజు, టీడీపీ మండలాధ్య క్షుడు దొడ్డా విజయ్, ఎంఈవో బి.గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌ను అందుకుంటున్న స్వెలీ

ప్రతిభా అవార్డు గ్రహీతకు ట్యాబ్ బహూకరణ

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పెనుగొండ స్వెలీకి సోమవారం ట్యాబ్‌ను బహూకరించారు. స్వెలీ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం ప్రతిభా అవార్డుతోపాటు రూ.20వేలు ఇచ్చింది. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్వెలీకి ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ ట్యాబ్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాటి రాంబాబు, కర్రి శివరామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఆర్ఎస్ఎన్ఎస్.సుజాత, ఉపాధ్యాయుడు పెదిరెడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంధుల పాటల కచేరీ



కిర్లంపూడి: స్థానిక ప్రధాన మెయిన్‌రోడ్డులో రహదారి పక్కనే స్వర్ణాంజలి ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో అంధ కళాకా రులు పాటల కచేరీ నిర్వహించారు. తమ పాటలతో ఎంతో గానో ఆకట్టుకున్నారు. రహదారిపై వచ్చిపోయే వాళ్లంతా వారి పాటలకు మంత్రముగ్ధులయ్యారు. మెయిన్ రోడ్డులో సందడి నెలకొంది. పలువురు దాతలు కొంత సొమ్ము ఇచ్చి ప్రోత్సహించి ఉత్సాహపరిచారు.

నేడు ఆదిశైవ సంఘ రాష్ట్ర సమావేశం

జగ్గంపేట: ఆదిశైవ సంఘ రాష్ట్ర సమావేశం మంగళవారం గొల్లలమామిడాడలో జరుగుతుందని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి కనకదుర్గప్రసాద్ తెలిపారు. సోమవారం జగ్గంపేటలో ఆయన మాట్లాడారు. సమావేశానికి రాష్ట్రంలోని 13 జిల్లాల శైవులతోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు, రాష్ట్రబ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షుడు వేమూరి ఆనందసూర్య, దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు, దేవాదాయ శాఖాధికారులు హాజరవుతారన్నారు. సమావేశంలో కొత్తలంక శ్రీనివాస రావు, చంద్రమౌళి వెంకటశాస్త్రి, వెలవలపల్లి సత్యనారాయణ మూర్తి, కొమాళ్లపల్లి సాంబశివుడు, చంద్రమౌళి శేఖర్, దొంతికుర్తి వీరవెంకటసత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాయిదాపడిన ఇంటర్వ్యూలు

గండేపల్లి: కాపు, బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు ఈ నెల 22న జరగాల్సిన వాయిదా పడినట్టు ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. 23న పెద్దాపురం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో మధ్యాహ్నం 2 గంటలకు, 24న ఆంధ్రాబ్యాంకు రామేశ్వరంపేటలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గుర్తించాలని ఎంపీడీవో రమేష్ కోరారు.

విలేకరికి పితృ వియోగం

కిర్లంపూడి: స్థానికంగా పనిచేస్తున్న విలేకరి ఉడతా అప్పారావు పితృ వియోగానికి గురయ్యారు. అప్పారావు తండ్రి చినవీరయ్య సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న విలేకరులు అప్పారావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వాసుదేవరావు

రూ.2 కోట్లతో సిమెంట్ రోడ్లు

జగ్గంపేట: మండలంలోని 16 పంచాయతీ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరైనట్టు ఎంపీడీవో జి.వాసుదేవరావు తెలిపారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో వాసుదేవరావు మాట్లాడుతూ రెండు వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలకు 10 శాతం నిధులు 14వ ఆర్థిక నిధుల నుంచి ఇస్తే మిగిలిన 90 శాతం ఉపాధి హామీ నుంచి నిధులు విడుదలవుతాయన్నారు. రెండువేల నుంచి తొమ్మిదివేలు జనాభా కలిగిన పంచాయతీల్లో 30 శాతం పంచాయతీ నిధులు, 70శాతం ఎన్ఆర్‌జీఎస్ నిధులు మంజూరవుతాయన్నారు. ఎక్కడా పుంత, మట్టిరోడ్డు లేకుండా ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలనే సీసీ రోడ్లు వేస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్, ఐఎస్ఎల్ మరుగుదొడ్లపై కార్యదర్శులు దృష్టి పెట్టాలని ఎంపీడీవో వివరించారు.

ప్రతిభావంతులకు ట్యాబ్‌ల పంపిణీ

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లి జడ్పీ హై స్కూల్‌లో హెచ్ఎం నాగమణి, దిడ్డి శ్రీను ప్రతిభా విద్యా ర్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను అందిం చారు. సోమవారం హైస్కూల్‌లో నిర్వహించిన కార్య క్రమంలో పోతుల రేఖ, పోతుల కల్యాణికి ట్యాబ్‌లు అందజేశారు. వీరిని ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.



• సినిమా గైడ్

జగ్గంపేట	
స్వీక్స్ -1	ఆనందోబ్రహ్మ
స్వీక్స్ -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	గౌతమ్‌నంద
వెంకటరత్నం	మోహనరంగా
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

పాయిజన్ ప్లాంట్స్

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్ ' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ గార్డెన్ లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్ లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్స్, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ క్యాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ►..........
2. డిరాబ ►..........
3. వియంష ►..........
4. క్కువఎ ►..........


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ►..........
2. MBOB ►..........
3. WODO ►..........
4. DETI ►..........

రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

'ఇంటి'కి రండి!

(ఒకటవ పేజీ తరువాయి)

నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. పట్టణ, మండల, గ్రామాలవారీగా లబ్ధిదారులను ఎంపికచేసి రుణాలను మంజూరుచేయడంతోపాటు ఇళ్లను త్వరిత గతిన నిర్మించేందుకు గ్రామస్థాయిలో ఉన్న ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీలను ఏర్పాటుచేశారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్ మల్లి కార్జునతోపాటు గృహ నిర్మాణ శాఖ అధికారులు విస్తృతస్థాయిలో సమీక్షలు నిర్వహించి లబ్ధిదారులను ఉత్తేజితులను చేస్తున్నారు. అయినప్పటికీ గృహనిర్మాణ పథకాలు అత్యల్పంగా మాత్రమే ప్రారంభంకాగా, అధికారులు మాత్రం రికార్డుల్లో అధికశాతం ఇళ్లు నిర్మాణ దశల్లో ఉన్నట్టు కాకిలెక్కలు చెబుతున్నారు. వాస్తవానికి ఎక్కడా ఆ పరిస్థితి కానరావడం లేదు. అసలు గృహనిర్మాణ పథకాల పట్ల ప్రజలు ఎందుకు ఆసక్తి కనబర్చడంలేదో పరిశీలన చేస్తే మంచిదంటూ కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. దీనిలో భాగంగా ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ఎంపికైన లబ్ధిదారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. రుణంతో పాటు ఉపాధి హామీపథకం నిబంధనలు కొంత అవరోధంగా ఉన్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు.

స్పందన అంతంతమాత్రమే..

జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ గృహనిర్మాణపథకం కింద 14,189 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 5,300 మాత్రమే వివిధ నిర్మాణదశల్లో ఉన్నాయి. ఇంకా 8,890 ఇళ్లకు పునాదులు పడాల్సి వుంది. జిల్లావ్యాప్తంగా కేవలం 37.30 శాతం మంది లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకొచ్చారు. ఈ పరిస్థితిపై పక్షం రోజులకు ఒకసారి అధికారులు జిల్లాస్థాయిలో సమీక్షలు జరుపుతున్నప్పటికీ ఆశించిన మేర స్పందన రాకపోవడంపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇక అమలాపురం డివిజన్ విషయానికొస్తే జిల్లాలో అత్యధికంగా 10,314 ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 2,900 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్టు అధికారుల అంచనా. అంటే 27.85 శాతం మంది లబ్ధిదారులు మాత్రమే ఈ పథకం అమలుకు ముందుకొచ్చారు. ఇంకా 7,400 మంది లబ్ధిదారులను చైతన్యవంతం చేసే పనిలో అధికారులు బిజీబిజీగా ఉన్నారు. ఇప్పుడు పట్టణ గృహనిర్మాణ పథకానికి అదే పరిస్థితి. జిల్లావ్యాప్తంగా లబ్ధిదారులు ఎంపికైన జాబితాలను ప్రకటించినప్పటికీ నిబంధనలను అనుసరించి డీడీలతో వచ్చి అంగీకారపత్రాలపై సంతకాలు చేసేవారి సంఖ్య తక్కువగా ఉంది. ఉదాహరణకు అమలాపురం పురపాలక సంఘంలోని నిరుపేద లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు అల్లవరం మండలం బోడసకుర్రులో 35 ఎకరాల స్థలాన్ని సేకరించారు. పట్టణంలో 2700 మందికిపైగా లబ్ధిదారులకు ఇళ్లకోసం దరఖాస్తులు చేసుకోగా, వారిలో 1636 మందిని రాజకీయ సిఫారసులతో అర్హులుగా మున్సిపాలిటీలోని జన్మభూమి కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు ఎంపిక చేశారు. వీరిలో ఇప్పటివరకు సుమారు 1100 మంది లబ్ధిదారులు మూడు కేటగిరిలలో నిర్మించే ఇళ్లకోసం అంగీకార పత్రాలతోపాటు డీడీలు అందించారు. గతనెల 17వ తేదీతో ముగియాల్సిన గడువును నెలపాటు పెంచినప్పటికీ లబ్ధిదారుల నుంచి ఆశించిన మేర స్పందన లేదు. లబ్ధిదారుల ఎంపికలో అర్హతలను ధ్రువీకరించే విషయంలో నిరుపేదలను విస్మరించడం కూడా ఒక కారణమని చెబుతున్నారు. అదనపు లబ్ధిపొందే వారికే ప్రభుత్వం కూడా ప్రాధాన్యతను ఇస్తుందనడానికి పట్టణాల్లో లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న వ్యవహారమే ఇందుకు నిదర్శనం.

అధినేతలు వస్తున్నారు

(ఒకటవ పేజీ తరువాయి)

కాకినాడ రప్పిస్తున్నారు. టీడీపీ, బీజేపీల తరపున ఇప్పటికే ఐదుగురు మంత్రులు కాకినాడలో ప్రచారం సాగిస్తున్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి మరో అర డజను మంది మంత్రులను రప్పిస్తున్నారు. ఐదేసి డివిజన్లకు ఒక మంత్రిని ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమించనున్నారు. ఒక్కో డివిజన్‌కి ఇద్దరు ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించనున్నారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలతోపాటు పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల నుంచి ఎమ్మెల్యేలను కాకినాడ రప్పిస్తున్నారు.

పార్టీ నేతలకు లోకేష్ ఫోన్

టీడీపీ ప్రధాన కార్యదర్శి, ఐటీ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ఫోన్‌లో మాట్లాడారు. కాకినాడ ఎన్నికలలో చేపట్టిన వ్యూహాలపై చర్చించారు. పని విభజన చేసుకుని సమన్వయంతో పనిచేసి అనూహ్య విజయం సాధించాలని నేతలకు విజ్ఞప్తి చేశారు. టీడీపీకి తరచూ తూర్పుసెంటిమెంట్ లాభిస్తుందని, ఇది ఈసారీ కొనసాగుతుందని లోకేష్ భరోసా వ్యక్తం చేశారు.

డివిజన్లలో మంత్రుల ప్రచారం

సోమవారం మంత్రులు, ఎమ్మెల్యేలు పలు డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. 7, 10, 46, 49 డివిజన్లలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి తదితరులు విస్తృతంగా ప్రచారం చేశారు. 21వ డివిజన్‌లో చినరాజప్ప, 41వ డివిజన్‌లో బీజేపీ తరపున మాణిక్యాలరావు, జగన్నాథపురం, అమ్మన్నఘాటీ ఏరియాలలో మంత్రి జవహర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

యనమల సమీక్ష

ఎన్నికలలో గెలుపొందేందుకు రూపొందించిన వ్యూహాలను అమలు చేసేందుకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సోమవారం ఉదయం టీడీపీ జిల్లా కార్యాలయలంలో కేడర్‌తో చర్చించారు. కొన్ని డివిజన్లలో కేటాయించిన టీడీపీ ఇన్‌ఛార్జిలు సరిగా పనిచేయడంలేదని తన దృష్టికి వచ్చిందని, అటువంటి చోట్ల వెంటనే అప్రమత్తం చేసి ప్రచారం ముమ్మరం చేయాలని నాయకులకు సూచించారు. ప్రస్తుతం నాయకుల మధ్య ఉన్న సమన్వయం కొనసాగించి.. మరింత దూసుకుపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయంలో కూర్చుని కబుర్లు చెప్పడం కాదని, అంతా క్షేత్రస్థాయికి వెళ్లి ప్రచారంలో పాల్గొని అభ్యర్థుల ఆత్మస్థైర్యాన్ని పెంచాలని ఆదేశించారు. టీడీపీకి అన్నీ సానుకూల పవనాలు ఉన్నాయని.. ఇలాంటి సమయాలలో భారీ మెజార్టీ సాధించాలని పిలుపునిచ్చారు.

చింతూరు ఓఎస్డీగా అన్బురాజన్

అమరావతి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నలుగురు యువ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. కడప జిల్లా పులివెందుల ఏఎస్పీగా పనిచేస్తున్న కె.కె.ఎన్ .అన్బురాజన్ ను తూర్పు గోదావరి జిల్లా చింతూరు ఓఎస్‌డీగా, విజయనగరం జిల్లా పార్వతీపురం ఏఎస్పీ సిద్ధార్థ కుశాల్‌ను విశాఖ జిల్లా నర్సీపట్నం ఓఎస్‌డీగా బదిలీ చేసింది. శిక్షణ పూర్తి చేసుకొని గ్రేహౌండ్స్‌లో అసాల్ట్ కమాండెంట్లుగా పనిచేస్తున్న బి.కృష్ణారావును పులివెందుల ఏఎస్పీగా, అమిత్ బర్దార్‌ను పార్వతీపురం ఏఎస్పీగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

కారెం నియామకంపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా కారెం శివాజీ నియామకాన్ని సవాల్ చేస్తూ.. విశాఖపట్నం జిల్లాకు చెందిన కె.బాలరాజ్ దాఖలు చేసిన వ్యాజ్యం సోమవారం విచారణకు వచ్చింది. ఈ వ్యాజ్యాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరాం విచారించారు.

జీఎస్టీ కష్టాలు దేవుడెరుగు

ఇంకా పనిచేయని సర్వర్... రిటర్న్స్ దాఖలుకూ తిప్పలు

(ఆంధ్రజ్యోతి-రాజమహేంద్రవరం)

జీఎస్టీ అమలులోకి వచ్చిన నాటి నుంచి సర్వర్ సరిగ్గా పనిచేయడంలేదు. జీఎస్టీ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ కూడా కష్టాలే. డీలర్ల పాన్ కార్డు నంబర్లు కూడా మారిపోతున్నాయి. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ కాకపోవడంతో హోల్‌సేలర్ల సరుకు విక్రయం నిలిపివేసినట్టు అధికారులే చెబుతున్నారు. వేబిల్లులు డౌన్‌లోడ్ కాకపోవడం వల్ల ఎంత సరుకు రవాణా అయిందనే లెక్కలే లేవు. వ్యాపారి ఎంత చెబితే అంతే లెక్క. దీనివల్ల ప్రభుత్వానికి రూ.కోట్ల మేర ఆదాయం నష్టం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. చివరకు వ్యాపారులు కూడా అమ్మకాలకు సంబంధించిన ఆదాయ వివరాలతో రిటర్న్స్ దాఖలు చేద్దామని ప్రయత్నిస్తే సర్వర్ పనిచేయడంలేదు. వాస్తవానికి ఈనెల 20వ తేదీ లోపే జూలైకి సంబంధించిన రిటర్న్స్ దాఖలు చేయాలి. కానీ ఎవరూ చేయలేకపోవడంతో ప్రభుత్వం ఈనెల 25వ తేదీ వరకూ గడువు పొడిగించింది. ఇప్పటివరకూ కేవలం 25 శాతం వరకూ మాత్రమే అయినట్టు సమాచారం. కొందరు వ్యాపారులు పన్ను చెల్లించినప్పటికీ, చెల్లించలేనట్టు కంప్యూటర్ చూపిస్తోందని కొందరు ఆందోళన చెందుతున్నారు. పైగా ఎంతమంది దాఖలు చేశారో, ఎంత మంది జీఎస్టీ చెల్లించారో తెలుసుకునే మెకానిజం కూడా అధికార్ల వద్ద లేదు. జీఎస్టీ పేర ఉన్న సాఫ్ట్‌వేర్‌లో ఈ ఆప్షన్ లేదని జీఎస్టీ ఆధికారి ఒకరు ఆంధ్రజ్యోతికి తెలిపారు. దీంతో ఆన్‌లైన్‌కానీ, ఈపేమెంట్ కానీ చేయవచ్చు. అయితే వాటి వివరాలు ఈ సాఫ్ట్‌వేర్‌లో కనిపించడంలేదు. దీనితో అధికారులు తలపట్టుకున్నారు.

రివర్స్ చార్జి మెకానిజంతో సమస్యలు

జీఎస్టీలో కొత్తగా రివర్స్‌చార్జి మెకానిజం అనే అంశం ఒకటి ఉంది. సరుకు రవాణా, లారీ లోడింగ్, అన్‌లోడింగ్, కొరియర్ వంటి ఖర్చులకు సంబంధించిన జీఎస్టీని ముందుగానే వ్యాపారి చెల్లించాలి. తర్వాత నెలలో మళ్లీ తిరిగి వ్యాపారికి ఇస్తారు. అసలు ఇది చెల్లించడం దేనికీ, తిరిగి తీసుకోవడం దేనికీ, సమయం దండగ అని రాజమహేంద్రవరం చాంబర్ అధ్యక్షుడు బూరగడ్డ సుబ్బారాయుడు తెలిపారు.

గత ఏడాది జూలై ఆదాయం రూ.84కోట్లు

గత ఏడాది జూలైలో జిల్లాలో వాణిజ్య పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం రూ.84కోట్లు. ఈసారి ఎంత వస్తుందనేది ఇప్పటికీ తెలియలేదు. ఈసారికి జీఎస్టీని పక్కకు పెట్టి వ్యాపారులు గతంలో మాదిరిగా రూ.84కోట్ల వరకూ చెల్లించే అవకాశం ఉన్నట్టు ఒక అధికారి తెలిపారు. కానీ జీఎస్టీ వల్ల ఆదాయం పెరుగుతుందా, తగ్గుతుందా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు.

అద్దెల వల్ల కొత్త ఆదాయం

ఈసారి కొత్తగా అద్దెల పై కూడా పన్ను వసూలు చేస్తున్నారు. జీఎస్టీ ప్రకారం ఈ పన్ను వసూలు చేయాలి. ఒక దుకాణదారు ఒక షాపును అద్దెకు తీసుకుంటే, అతడు ఎంత అద్దెచెల్లిస్తున్నాడో, దానిపై 18శాతం జీఎస్టీ చెల్లించాలి. ఇది అద్దెకు ఉన్నవారే చెల్లిస్తారో, లేక భవనం యజమాని చెల్లిస్తారో తేల్చుకోవాల్సింది వారిద్దరే. రూ.5వేల లోపు అద్దె ఉన్నవాటిపై మాత్రం జీఎస్టీ లేదు. ప్రభుత్వానికి మాత్రం ఇది కొత్త ఆదాయమే.

ఎమ్మార్పీలు ఎలా వసూలు చేయాలి

ఇంకా వివిధ వస్తువుల ఎమ్మార్పీలు మారలేదు. ప్రభుత్వం వీటిని మార్చడానికి మూడు నెలలు గడువు ఇచ్చింది. కానీ అవి మార్చేవరకూ జీఎస్టీ వసూలు చేయకూడదు. కొత్త నిబంధన ప్రకారం ఒక వస్తువు ప్యాక్‌పై పాత ఎమ్మార్పీ, కొత్త ఎమ్మార్పీ కూడా స్పష్టంగా ముద్రించాలి. దానిపైనే జీఎస్టీ వసూలు చేయాలి. ఉదాహరణకు రూ.100 ఎమ్మార్పీగల ఒక వస్తువును ఒక వినియోగదారుడు కొనుగోలు చేస్తే, దానిపై జీఎస్టీ 5శాతం పరిధిలో ఉంటే, సదరు వ్యాపారి రూ.95 వస్తువుకు, రూ.5 జీఎస్టీకి తీసుకోవాలి. మొత్తం రూ.100 తీసుకోవాలి. ఈ ఐదు రూపాయలను కేంద్రానికి సగం, రాష్ట్రానికి సగం చెల్లించాలి. కానీ ఇంతవరకూ దీనిపై ప్రజలకు ఏమాత్రం అవగాహనలేదు. కొందరు జీఎస్టీలు లేకుండానే ఎమ్మార్పీలకు అమ్మేస్తున్నారు. రిలయన్స్ వంటి సంస్థలలో కూడా జీఎస్టీ లేకుండానే ఎమ్మార్పీలకు అమ్మేస్తున్నారు.ఇక బియ్యం, పప్పుల వంటి మీద జీఎస్టీ లేదు. వీటి ధరలు బాగా తగ్గాలి. పప్పుల ధరలు ఓమాదిరి తగ్గాయి. జీఎస్టీ రాకముందే బాగా తగ్గాయి. కానీ బియ్యం ధరలు ఇప్పటికీ తగ్గించలేదు. హోల్‌సేల్ వర్తకులు క్వింటాల్‌కు రూ.100 తగ్గించినట్టు అధికార్లకు చెబుతున్నారు.కానీ వినియోగదారుడికి చెప్పడంలేదు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీసోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా వుంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అమెరికాలో థర్మోక్రానిక్ టెక్నాలజీతో
తొలి తపాలా బిళ్ల

సంపూర్ణ సూర్యగ్రహణం ఆవిష్కరణ



అమెరికా తపాలా శాఖ విడుదల చేసిన సంపూర్ణ సూర్యగ్రహణం తపాలా బిళ్లలు

అమలాపురంటౌన్: సంపూర్ణ సూర్యగ్రహణ ప్రక్రియను తపాలా బిళ్లపై ఆవిష్కరించిన ఘనత అమెరికా తపాలాశాఖ దక్కించుకుంది. ప్రపంచంలోనే తొలిసారిగా థర్మోక్రానిక్ టెక్నాలజీతో సంపూర్ణ సూర్యగ్రహణాన్ని అమెరికా తపాలాశాఖ తపాలాబిళ్లపై ఆవిష్కరించింది. సూర్యుని ప్రతిబింబంతో ముద్రించిన తపాలాబిళ్లలపై ఎన్నో అద్భుతాలను నేరుగా వీక్షించవచ్చు. ఎవరైనా కొద్దిసేపు వేలితో తపాలాబిళ్లపై సూర్యుని నొక్కిపెట్టి ఉంచితే ఆ వేడిని గ్రహించిన తపాలాబిళ్ల క్రమంగా గ్రహణం పట్టినప్పుడు మనకు కనిపించే చంద్రబింబాన్ని చూపిస్తుంది. అంటే సూర్యుడి ప్రతిబింబం కాస్తా చంద్రబింబంగా మారుతుంది. ఈ ప్రత్యేకత కలిగిన తపాలాబిళ్లను అమెరికాలో ఉంటున్న దామెర వెంకట్రావు అనే వ్యక్తి సేకరించారు. అమలాపురం భూపయ్య అగ్రహారానికి చెందిన తపాలాబిళ్లల సేకరణ కర్త పుచ్చా కృష్ణకామేశ్వర్ మిత్రుడైన వెంకట్రావు నుంచి ఈ అరుదైన తపాలాబిళ్లను సేకరించారు. అమెరికాలో 1979లో సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించగా, తిరిగి ఇన్నాళ్లకు సూర్యగ్రహణాన్ని వీక్షించగలిగినట్లు వెంకట్రావు తెలిపారు. సంపూర్ణ సూర్యగ్రహణం ఎక్కడెక్కడ ఏయే సమయాల్లో కనబడుతుంతో తపాలాబిళ్ల వెనుక ముద్రించడం విశేషమని కృష్ణకామేశ్వర్ తెలిపారు.

స్వామినాథన్ వివాహ రిసెప్షన్‌లో
చిరుసందడి



స్వామినాథన్ దంపతులను ఆశీర్వదిస్తున్న సినీనటుడు చిరంజీవి కుటుంబ సభ్యులు

అంబాజీపేట: స్థానిక కొర్లపాటివారిపాలేనికి చెందిన కొర్లపాటి స్వామినాథన్ వివాహ రిసెప్షన్‌లో సినీనటుడు చిరంజీవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి చిరంజీవి, సురేఖ, రామ్‌చరణ్‌తేజ్, ఉపాసన, శ్రీజ, అల్లు అరవింద్, అల్లు శిరీష్, వరుణ్‌తేజ్, నాగేంద్రబాబు, పద్మజ, సాయి ధర్మతేజ్, డైరెక్టర్స్ సుకుమార్, కురసాల కళ్యాణ్ కృష్ణ, అడ్డాల చంటి, అపోలో ఎండీ కె.సంగీతరెడ్డి, శోభన కామినేని, అల్లు బాబి, చిరంజీవి యువత నాయకులు రవణం స్వామినాయుడు, యేడిద శ్రీను, డాక్టర్ యర్రా నాగబాబు, ధర్నాల దొరబాబు, కొర్లపాటి విజయ్, తదితరులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. రామ్‌చరణ్ భార్య ఉపాసన వద్ద స్వామినాథన్X వ్యక్తిగత వ్యవహారాల పర్యవేక్షకుడిగా పనిచేస్తుంటారు.

నిష్పక్షపాతంగా..

ఎన్నికలు పకడ్బందీగా, శాంతియుతంగా నిర్వహించండి
సమన్వయంతో ముందుకు వెళ్లాం
ఓటింగ్ శాతం పెంచాలి
వచ్చే 3, 4 రోజులు అప్రమత్తత అవసరం
ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తికరం
రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రమేష్‌కుమార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రమేష్‌కుమార్

కలెక్టరేట్: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని విధాన గౌతమి సమావేశ మందిరంలో ఎన్నికల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు న్యాయపరమైన అంశాలను పరిగణలోనికి తీసుకొని, ఎన్నికలు నిర్వహించనున్నామని, ఈ ఎన్నికలను అధికారులు సమన్వయంతో పనిచేసి సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా రానున్న 3, 4 రోజులలో అప్రమత్తంగా ఉండి ప్రత్యేక చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అలసత్వం చూపకుండా, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సిబ్బంది క్రియాశీకతతో పనిచేసి తమ సమర్థతను చూపాలన్నారు. ఈ ఎన్నికలలో ఎక్కువ శాతం ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, అదే విధంగా యువత కూడా ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. ఓటు హక్కును సామాజిక భద్రతగా ఓటర్లు గుర్తించాలన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఎన్నికల ఏర్పాట్లను కమిషనర్‌కు వివరిస్తూ కాకినాడ నగరపాలక సంస్థకు 48 డివిజన్లకు ఎన్నికల నిర్వహిస్తున్నామని, ఈ ఎన్నికల పోలింగ్ ఈనెల 29వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కోసం 196పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, మొత్తం 2,29,373 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతీ స్టేషన్‌కు సరాసరి 1120 ఓటర్లు ఉంటారని, 39/4 పోలింగ్ స్టేషన్‌లో అతి తక్కువగా 746ఓటర్లు ఉండగా, పోలింగ్ స్టేషన్ 11/5లో అత్యధికంగా 1354ఓటర్లు ఉన్నారన్నారు. పోలింగ్ స్టేషన్లను ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం 216ప్రిసైడింగ్ అధికారులు, 216 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 723 ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. పోలింగ్ సిబ్బందికి మొదటి విడత శిక్షణ ఈ నెల 19న నిర్వహించాలని, రెండో విడత ఈ నెల2న నిర్వహిస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది అందరినీ కాకినాడ డివిజన్‌కు బయటివారినే నియమించామని, పోలింగ్ డ్యూటీల ప్రాంతాలు ఈనెల 28న మాత్రమే వారికి తెలుస్తుందన్నారు. పోలింగ్ కోసం ఫొటో ఓటరు స్లిప్‌లను సోమవారం నుంచి బుధవారం వరకూ ఆయా బూత్‌ల స్థాయి అధికారులు ఇంటింటా పంపిణీ చేస్తారన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును పరిశీలించేలా నాలుగు టీములు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేస్తామని, ఈ కంట్రోల్ రూమ్ నెం.0884 2376051కు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అదేవిధంగా పోలింగ్ నిర్వహణకు ఏడే జోనల్ అధికారులు, 13 రూట్ అధికారులను నియమించామన్నారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపునకు కూడా అవసరమైన ఏర్పాట్లు చేశామని, ఓట్ల లెక్కింపు సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 8 గంటల నుంచి జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పాల్గొన్న ఎస్పీ విశాల్‌గున్నీ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను కమిషనర్‌కు వివరిస్తూ ఎన్నికల కోసం 12చెక్‌పోస్టులు, 37పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణలో 28పోలింగ్ స్టేషన్లు అత్యంత సమస్యాత్మకంగా, 52పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మకంగా గుర్తించడం జరిగిందని, పోలింగ్ నిర్వహణకు ఆరు స్ట్రైకింగ్ ఫోర్సులు, ఆరు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు, 13రూట్ మొబైల్ టీములు పని చేస్తాయన్నారు. ఎన్నికల నిర్వహణకు మూడు వేల మంది సిబ్బంది పని చేస్తారని, రెవెన్యూ, మున్సిపల్ సహకారంతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యదర్శికి ఏవీ సత్యప్రసాద్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ అలీమ్‌బాషా, అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, డీఆర్వో ఎం.జితేంద్ర, రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

భారత్‌కు స్వర్ణపతకం
ఖాయం


భారత బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్షన్ కోచ్ పున్నయ్యచౌదరి



ఆలయంలో భారత బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్షన్ కోచ్ పున్నయ్యచౌదరికి స్వాగతం పలుకుతున్న అర్చకస్వాములు

అంతర్వేది: స్వర్ణపతకం భారత్ కైవసం చేసుకుంటుందని భారత బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్షన్ కోచ్ పున్నయ్యచౌదరి అన్నారు. అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారతదేశం నుంచి సింధు, శ్రీకాంత్‌లు విజయం సాధించాలని స్వామివారికి ప్రత్యేకపూజలు చేశామన్నారు. తొలుత బాల్‌బ్యాడ్మింటన్ విజేతలుగా సింధు, శ్రీకాంత్‌లు స్వర్ణపతకం కైవసం చేసుకుని భారతదేశం తిరిగిరావాలని అర్చకస్వాములు, వేదపండితులచే మంత్రోచ్ఛారణలు జరిపి ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం తూర్పుగోదావరి జిల్లాల బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ పీఈటీలంతా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని పున్నయ్యచౌదరి, సీహెచ్ రఘుకిరణ్‌లతో స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. మొదట ఆలయానికి విచ్చేసిన వీరికి ఆలయ అర్చకస్వాములు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేదపండితులచే మహాదాశీర్వచనం జరిపించారు. కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ కోచ్ వీవీ సోమరాజు, బాయ్ కోచ్ ఎన్‌వీ భద్రం, నేషనల్ అంపైర్ పి.శ్రీనివాస్, వసంతరాణి, బళ్ల శ్రీను, మట్టా శ్రీధర్, అక్కిరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లిక్ క్లిక్..



మండపేట పట్టణంలో సోమవారం సాయంత్రం ఆకాశంలో కనిపించిన ప్రకృతి రమణీయ దృశ్యాలు వీక్షకులను ఆలరించాయి. భానుడు అస్తమించే వేళ ఆకాశం బంగారు రంగుతో మైమరపించింది. ఆ దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది. - మండపేట

చికిత్స పొందుతూ మృతి

అమలాపురం రూరల్: కడుపునొప్పి తాళలేక డీజిల్ పోసుకుని నిప్పంటించుకున్న వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందినట్టు తాలూకా ఎస్ఐ ఎం.గజేంద్రకుమార్ సోమవారం తెలిపారు. సమనస గురవిందగుంట ప్రాంతానికి చెందిన పరమట రాజబాబు(46) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. నొప్పిని తాళలేని రాజబాబు ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ రాజబాబును ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అక్కడ మృతిచెందినట్టు ఎస్ఐ తెలిపారు.

• మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్యానికి ప్రాధాన్యం

చుట్టుగుళ్ల పుణ్యవతి, సర్పంచ్, రెడ్డిపల్లి

• ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దారా?

చిన్న గ్రామమైనప్పటికీ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛభారత్‌లో భాగంగా 320 ఐఎస్ఎల్ నిర్మించి ఓడీఎఫ్ గ్రామంగా అవార్డును అందుకున్నా. సంపూర్ణ పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.

• చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారా?

సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్తనుంచి సంపద సృష్టిచే కేంద్రం నిర్మాణానికి చర్యలు చేపట్టాం. కాలనీలో మెరక పనులు చేపట్టి షెడ్డు నిర్మాణానికి కృషిచేస్తున్నాం. తడిచెత్త, పొడిచెత్త సేకరణకు పంచాయతీ పరంగా చర్యలుచేపట్టాం.

• రోడ్ల నిర్మాణం ఎలా జరుగుతోంది?

పంచాయతీ కార్యాలయం వద్ద, మెయిన్‌రోడ్డును కలిపే విధంగా రోడ్ల నిర్మాణాలకు తీర్మానాలను అందజేశాం. గత ఏడాది వంద శాతం ఇంటి పన్నులు వసూలుచేసి ప్రథమస్థానంలో నిలిచాం.

• అమలాపురం రూరల్

బార్ అసోసియేషన్ సంతాపం

అమలాపురంటౌన్: బార్ అసోసియేషన్ అటెండర్‌గా పనిచేస్తున్న అప్పారి బీమేశ్వరరావు(76) గుండెపోటుతో మృతిచెందడంతో సోమవారం సంతాపసభ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టపర్తి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో బీమేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడపా వెంకటశ్రీనివాసరావు, కార్యదర్శి పెయ్యల సత్యనారాయణ, కార్యవర్గసభ్యులు దాకారపు చిరంజీవిరావు, కూచిమంచి మల్లపరాజు, పీవీపీ కృష్ణారావు, కాట్రు సత్యచంద్రమోహన్, ఎండీ ఆజామ్, ఏవీఎస్ ప్రసాద్, కటికిదల సత్యనారాయణ, చింతపల్లి అజయ్‌కుమార్, నల్లా ప్రభాకర్, యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు.

• సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్ర్కీన్-1 లై
స్ర్కీన్-2 ఆనబెల్
గణపతి నిన్నుకోరి
రమా నేనే రాజు నేనే మంత్రి
శేఖర్ స్ర్కీన్-1 ఆనందోబ్రహ్మ
స్ర్కీన్-2 దర్శకుడు
శ్రీలలిత ప్రతిక్షణం
వెంకటరామ జయ జానకి నాయక
వెంకటరమణ ఫిదా

స్కేటింగ్‌లో ప్రతిభావంతులకు సత్కారం

అమలాపురం టౌన్: గోవాలో జరిగిన జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో కోనసీమ ఖ్యాతిని ఇనుమడింపజేసిన విద్యార్థులను అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ ఆకాంక్షించారు. అమలాపురం బాలయోగి స్టేడియంలో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల క్రీడాకారుల అభినందన సత్కార సభకు ఆర్డీవో, డీఎస్పీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వర్ణపతకాలు సాధించిన అయినవిల్లి గౌతమ్‌గౌడ్, నల్లా దినేష్‌వెంకటనాయుడు, బూరగాయల సూర్యవిశ్వజిత్, నల్లా రామ్‌చరణ్‌తేజ, బూరగాయల కార్తీక్‌చంద్ర, రజత పతకాలు సాధించిన నల్లా సత్యసాయి సారీష్, నల్లా రామ్‌చరణ్‌తేజ, నల్లా దినేష్ వెంకటనాయుడు, అయినవిల్లి కౌశిక్‌గౌడ్, అయినవిల్లి గౌతమ్‌గౌడ్, కాంస్యపతకం సాధించిన నల్లా శ్రీసత్యసాయి సారీష్‌లను తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, సర్పంచ్ చుట్టుగుళ్ల జ్యోతి, ఆత్మ చైర్మన్ లింగోలు పెదకాపు, ఎంపీటీసీ సభ్యురాలు ఈతకోట సత్యవతి, కౌన్సిలర్లు యాళ్ల నాగసతీష్, నల్లా శ్రీదేవిపార్వతి, నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, పి.జాన్‌పాల్, పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, పీఈటీలు కుడుపూడి



క్రీడాకారులతో ఆర్డీవో, డీఎస్పీ తదితరులు

'చైనా వస్తువులను బహిష్కరించండి'

అమలాపురం టౌన్: చైనా తయారు చేసిన వస్తువులను బహిష్కరించాలని విద్యార్థులు, యువతకు ఆర్ఎస్ఎస్ ప్రచారక్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. చైనా వస్తువులను బహిష్కరించడం ద్వారా ఆ దేశం ఆర్థికంగా బలహీనపడుతుందని వివరించారు. దేశంపై దండెత్తే ప్రయత్నాలు చేయడంతో పాటు శత్రుదేశమైన పాకిస్థాన్‌ను భారత్‌పై దాడికి రెచ్చగొట్టడం వంటి చర్యలను చైనా చేస్తుందని లక్ష్మణ్ ఆరోపించారు. స్వదేశీ జాగరణ్‌మంచ్ ఆధ్వర్యంలో సోమవారం అమలాపురంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చైనా వస్తువులను బహిష్కరించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీ జాగరణ్‌మంచ్ విడుదల చేసిన కరపత్రాలను ప్రతి ఇంటికి అందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. నాయకులు డాక్టర్ గోదశి గంగరాజు, డాక్టర్ కె.రమణకుమార్, కిరణ్, పులిమే రాజా, జి.శ్రీనివాసరావు, వి.కళాపూర్ణారావు, గండికోట సూర్యనారాయణశాస్త్రి పాల్గొన్నారు.

ప్రాథమిక ఉపాధ్యాయులకు శిక్షణ

అమలాపురం టౌన్: ఎస్ఎస్ఏ రాష్ట్ర పథక సంచాలకుల ఆదేశాల మేరకు మండలంలో 8 పాఠశాల సముదాయాల్లో లెర్నింగ్ అవుట్‌కమ్స్ అనే అంశంపై ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 50 శాతం మంది ఉపాధ్యాయులు హాజరుకాగా, మిగిలిన 50 శాతం మంది మంగళవారం జరిగే శిక్షణకు హాజరుకావాలని ఎంఈవో దడాల విమలకుమారి ఆదేశించారు. శిక్షణను ప్రాథమిక ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైట్ అధ్యాపకుడు సుబ్రహ్మణ్యం, సీఆర్‌పీలు మెండి శ్రీనుబాబు, అనూష, గూటం నాగన్న, త్రినాద్, గోపాల్, డీఎల్ఎంటీలు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లను కార్మికులుగా గుర్తించాలి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉప్పలగుప్తం: గ్రామీణ ఫొటోగ్రాఫర్లను అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని ఫొటోగ్రాఫర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ సలాది సుబ్బారావుకు వినతిపత్రం అందించారు. ఆర్థిక ఇబ్బందులతో వృత్తిని కొనసాగిస్తున్న తమను అసంఘటిత కార్మికవర్గంలో చేర్చేలా ప్రభుత్వానికి నివేదించాలని తహసీల్దార్‌ను కోరారు. అనంతరం ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ సలాది కృష్ణారావు, మండల కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను సన్మానించారు. అంబటి వెంకటేశ్వరరావు, దేవదాసు రాజేష్‌కుమార్, సూదా వెంకటరత్నం, బొక్కా పుల్లంశెట్టి, మేడిశెట్టి నాగేశ్వరరావు, తిక్కిరెడ్డి బుజ్జి, మోసుగంటి ప్రసాద్, కాట్రు కృష్ణ పాల్గొన్నారు.

'ప్రైవేటు పాఠశాలల బంద్ విజయవంతం'

అమలాపురంటౌన్: కర్నూలులో అపుస్మా రాష్ట్ర నాయకులపై విద్యార్థి సంఘ నాయకులు దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం చేపట్టిన ప్రైవేట్ స్కూల్ బంద్ జిల్లా వ్యాప్తంగా విజయవంతమైనట్టు జిల్లాశాఖ అధ్యక్షుడు మంగళంపల్లి అంజిబాబు తెలిపారు. కర్నూలులో ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అపుస్మా) రాష్ట్ర నాయకులు జనార్దనరెడ్డి, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘం నాయకులు అమానుషంగా దాడి చేశారని అంజిబాబు ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా అపుస్మా చేపట్టిన బంద్‌లో పాల్గొన్న ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందంటూ అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. అదేవిధంగా డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబలకు వినతిపత్రాలు అందజేశారు. అంజిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి.ప్రభాకర్, పీఎల్ గణేష్, పీవీవీ ప్రసాద్, ఎ.సత్యారావు, ఎంఎస్ ప్రదీప్ పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రైవేటు పాఠశాలల బంద్

ఉప్పలగుప్తం: ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులపై విద్యార్థి సంఘం నాయకుల దాడిని ఖండిస్తూ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బంద్ జరిగింది. కర్నూలులో ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్‌పై దాడికి నిరసనగా జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ పిలుపుమేరకు పాఠశాలలు మూసివేసి నిరసన తెలిపారు. అనంతరం భీమనపల్లిలో జరిగిన సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సరస్వతి విద్యాలయం డైరెక్టర్ ఎన్.వేణుగోపాల్, పద్మజ పబ్లిక్‌స్కూల్ కరస్పాండెంట్ టీఎస్ఎన్ మూర్తి, శ్రీరామా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పీఎల్ గణేష్, మార్గదర్శి పబ్లిక్‌స్కూల్ కరస్పాండెంట్ ఎస్.శంకర్ పాల్గొన్నారు.

ఆరో రోజుకు పోస్టల్ సమ్మె



సర్వే నిర్వహిస్తున్న ఉద్యోగులు

అమలాపురం టౌన్: గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి ఆరో రోజుకు చేరుకుంది. అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట దీక్షాశిబిరం వద్దకు మహిళా ఉద్యోగులతో పాటు పెద్దసంఖ్యలో గ్రామీణ తపాలా ఉద్యోగులు చేరుకుని నిరసన తెలిపారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి డివిజినల్ శాఖ ఉపాధ్యక్షుడు గొలకోటి నరసింహరాయులు పూలమాలలు వేయగా, ఏఐటీయూసీ నాయకుడు కె.సత్తిబాబు ర్యాలీని ప్రారంభించారు. స్థానిక గడియారస్తంభం సెంటర్‌కు చేరుకుని మహాత్ముని విగ్రహానికి ఎస్ఎన్‌పీవో నాయకుడు కాగితపు నాగేశ్వరరావు పూలమాలవేసి వినతిపత్రం అందించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు 3 గంటల పనివిధానాన్ని రద్దుచేసి 8 గంటల పనివిధానం కల్పించాలని, డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సదుపాయాలు కల్పించాలని నినాదాలు చేశారు. రాష్ట్ర సంఘం కోశాధికారి వీవీ రామకృష్ణ, అధ్యక్షుడు జి.మల్లేశ్వరరావు, కార్యదర్శి జీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

రేపు 'అగ్రిగోల్డ్' చైతన్యయాత్ర

అమలాపురంటౌన్: ఈనెల 23వ తేదీన అమలాపురం చేరనున్న అగ్రిగోల్డ్ చైతన్యయాత్రను విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్లు అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. శీలం లంకేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడారు. సమస్యను ప్రభుత్వంతో పాటు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లేవిధంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 23న ఉదయం 11గంటలకు గడియారస్తంభం సెంటర్‌కు యాత్ర చేరుకుంటుందన్నారు. బహిరంగసభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం గౌరవాధ్యక్షుడు పచ్చిమాల బాబ్జి, పులపర్తి సురేష్‌కుమార్, పరమట శ్రీరామమూర్తి, పి.బాలాజీ, మట్టపర్తి వెంకటేశ్వరరావు, పి.రామకృష్ణ పిలుపునిచ్చారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం పంచాయతీ కొత్తచెరువు ప్రాథమిక పాఠశాలలో సోమవారం మీజిల్స్-రూబెల్లా శిబిరాన్ని నిర్వహించారు. ఉప్పలగుప్తం పీహెచ్‌సీ వైద్యాధికారి కేవై దేవీకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకా వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చిక్కం పెద్దబ్బులు, సర్పంచ్ పెయ్యల రమాదేవి, ఉపసర్పంచ్ సలాది శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ పెయ్యల చిన్న, ప్రధానోపాధ్యాయుడు చిక్కం మైనర్‌బాబు, వైద్యఆరోగ్య సిబ్బంది ఐ.చిట్టిబాబు, పి.వెంకటేష్, పి.నాగమణి పాల్గొన్నారు.



రిజర్వేషన్ కోరుతూ రోడ్డెక్కిన విద్యార్థులు

● అడ్డుకున్న పోలీసులు ● స్వల్ప ఉద్రిక్తత

అమలాపురంటౌన్: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాపు ఉద్యమ నేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు రోడ్డెక్కారు. ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ సోమవారం అమలాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నల్లవంతెన దిగువన ర్యాలీని దారి మళ్లించేందుకు పోలీసులు ప్రయత్నం చేయగా, విద్యార్థులు, పోలీసులు మధ్య తోపులాట జరిగి స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. ఎస్ఐ ఎం.గజేంద్రకుమార్ సెల్‌ఫోన్ ధ్వంసమైంది. అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ కళాశాలల విద్యార్థులు సోమవారం ఉదయం మోబర్లీపేటలోని కాపు నాయకుడు తాతాజీ స్వగృహం వద్దకు చేరుకున్నారు. పరిస్థితిని ముందే గుర్తించిన పోలీసులు ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే విద్యార్థులు ముందుండి ర్యాలీ చేపట్టడంతో ఒక దశలో అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. అనంతరం ర్యాలీ ఎన్టీఆర్ మార్గ్, నల్లవంతెన మీదుగా ముందుకుసాగింది. అప్పటికే పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలో పోలీసులను రహదారిపై మోహరించారు. ర్యాలీని దారి మళ్లించేందుకు ప్రయత్నించగా, కాపు విద్యార్థులు, నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దాంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులు తోసుకు ముందుకురావడంతో పోలీసులు దారి ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. అక్కడనుంచి ర్యాలీ ఏరియా ఆసుపత్రి రోడ్డు మీదుగా ముమ్మిడివరం గేట్ సెంటర్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా, గండువీధి సమీపంలో పోలీసులు మరోసారి అడ్డుకున్నారు. దాంతో ఉద్యమనాయకులు విద్యార్థులను శాంతపర్చి గండువీధిలోని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకుడు దివంగత నేత నల్లా సూర్యచంద్రరావు స్వగృహం వద్దకు తీసుకువచ్చారు. సూర్యచంద్రరావు విగ్రహానికి తాతాజీతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుంకర పెదకాపు, వంగా దొరయ్యానాయుడు, గండురాజు, చిట్నీడి శ్రీను, వర్రే శేషు, వర్రే సూరిబాబు, పినిశెట్టి భాను, అరల్లపల్లి ముత్యం, కంకిపాటి వీరబాబు, కోలా బాబ్జి, బండారు దొరబాబు, కందుల శివ, సాధనాల మురళి,అరిగెల శ్రీరామమూర్తి, నల్లా చిన్న, సలాది చక్రి, మద్దింశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.



తాతాజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



తోపులాట జరుగుతున్న దృశ్యం

అంధుల పాఠశాలలో చంద్రబాబుకు అడ్మిషన్ కల్పించాలని..

"ఎన్నికలకు ముందు కాపుల కష్టాలు చూసి చలించిపోయానన్నారు..ముఖ్యమంత్రి అయిన తర్వాత కాపుల స్థితిగతులను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్నారు" అని ఆరోపిస్తూ కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో భూపయ్య అగ్రహారంలోని లూయి అంధుల పాఠశాల వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. కళ్లుండి కాపుల కష్టాలను చూడలేకపోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అంధుల పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వాలని కోరుతూ కాపు జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని నినాదాలుచేశారు. నిరసనలో అరిగెల పుల్లయ్యనాయుడు, సూదాగణపతి, కురచ ఆంజనేయులు, మామిళ్లపల్లి రాము, గుర్రాల చందు, వాండ్రపు లక్ష్మణరావు, కరాటం ప్రవీణ్, సుంకర స్వామినాయుడు, సుంకర కృష్ణారావు, కొల్లాటి పట్టాభి, చేట్ల బాబి పాల్గొన్నారు.



అడ్మిషన్ కోరుతూ అప్లికేషన్ ఇస్తున్న నల్లా విష్ణుమూర్తి

పూజలందుకోవడానికి మట్టి వినాయకులు సిద్ధం

అమలాపురంరూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండారులంక బిళ్లవారివీధిలో శ్రీశ్రీనివాసా బాలమిత్ర సంఘం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంట్లో భాగంగా మట్టి వినాయకుని విగ్రహాలను అతికష్టం మీద విజయవాడ నుంచి తీసుకొచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కంటే మట్టి విగ్రహాల ధర ఎక్కువైనప్పటికీ నిర్వాహకులు మట్టి వినాయక విగ్రహాల కొనుగోలుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాల తయారీలో తయారీదారులు జాగ్రత్తలు పాటిస్తారు. మండుటెండలో విగ్రహం బీటలు తీయకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకంగా సేకరించిన మట్టితో నెలల తరబడి కృషిచేసి మట్టి విగ్రహాలను తయారుచేయాల్సి ఉంటుంది. బిళ్లవారివీధిలో ఐదు అడుగుల మట్టి విగ్రహాన్ని తీసుకొచ్చారు. ఈ విగ్రహానికి రూ.8 వేలకు పైగా ధర చెల్లిస్తే ఇక రవాణా ఖర్చుల కింద రూ.3 వేలకు పైనే చెల్లించాల్సి వచ్చింది. రవాణా చార్జీలకు చెల్లించే సొమ్ముతోనే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహం దొరుకుతుందని తెలిసినా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వేలాది రూపాయలు వెచ్చించి మట్టి వినాయకుని విగ్రహాన్ని తీసుకొచ్చామని బాలమిత్రసంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపట్ల బాబు, లక్కింశెట్టి ఫణిరాజు తెలిపారు. మరో మూడు అడుగుల మట్టి విగ్రహానికి రూ.4,500 చెల్లించారు. ధర ఎక్కువగా ఉందని భావించకుండా నవరాత్రి ఉత్సవాలకు మట్టి విగ్రహాలను వినియోగించి ప్రజారోగ్యాన్ని కాపాడాలంటూ ప్రచారం చేస్తున్నారు.



మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన

అమలాపురంరూరల్: దళితులను అవమానపర్చే విధంగా మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జనుపల్లి మన్నాకాలనీవాసులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. పెయ్యల సాయి ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో ఈదరపల్లి సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, కుమ్మరి రంగారావు, కారెం దుర్గారావు, కుమ్మరి వీరేంద్ర, వాకపల్లి శ్రీనివాసరావు, దోనిపాటి ఉమ, పినిపే వెంకటేశ్వరరావు, పినిపే రవికుమార్, కె.శివశంకర్, గొల్ల ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన జడ్పీటీసీ

ఉప్పలగుప్తం: భీమనపల్లిలో జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కల పెంపకాన్ని గ్రామస్థులు ఉద్యమంగా చేపట్టాలని సర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఈ.సత్యనారాయణ, ఆకేటి బాబులు పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటుగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటుగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

నేటి నుంచి పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు

అమలాపురంటౌన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 22, 23 తేదీల్లో అమలాపురం అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్టు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.తిరుపతిరావు తెలిపారు. అమలాపురంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సులో చర్చిస్తామన్నారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వెంకటేశ్వరరావుతో పాటు వివిధ సంఘాల నాయకులు హాజరవుతారన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని వివరించారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు ఎ.రవిచంద్ర, ఎం.శ్రీను, కె.రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్

అధ్వానంగా కూనవరం-సన్నవిల్లి రహదారి

ఉప్పలగుప్తం: కూనవరం-సన్నవిల్లి ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వాన స్థితికి చేరింది. అమలాపురం-ఎస్.యానాం ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి కూనవరంలో ప్రారంభమైన ఈరహదారి సన్నవిల్లి వరకు అయిదు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.. అయితే ఈ రహదారి కూనవరం గ్రామంలో పూర్తిగా శిథిల స్థితికి చేరింది. రహదారి దిగబడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. స్వల్ప వర్షానికి సైతం రహదారిపై రోజుల తరబడి నీరు నిల్వ ఉండి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కూనవరం మేజర్ డ్రైన్ నుంచి గొల్లవిల్లి సెంటర్‌లో రహదారి ఆక్రమణలకు గురైంది. దీనికితోడు ఇటీవల సిరిపిల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి పరిధిలో కల్వర్టుల నిర్మాణం జరుగుతున్న కారణంగా ట్రాఫిక్‌ను కూనవరం మీదుగా మళ్లించారు. ఫలితంగా రహదారి పంటకాల్వవైపునకు దిగబడి వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఈ రహదారి ఆధునికీకరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా మారిన రహదారి

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



రిజర్వేషన్ కోరుతూ రోడ్డెక్కిన విద్యార్థులు

● అడ్డుకున్న పోలీసులు ● స్వల్ప ఉద్రిక్తత

అమలాపురంటౌన్: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాపు ఉద్యమ నేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు రోడ్డెక్కారు. ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ సోమవారం అమలాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నల్లవంతెన దిగువన ర్యాలీని దారి మళ్లించేందుకు పోలీసులు ప్రయత్నం చేయగా, విద్యార్థులు, పోలీసులు మధ్య తోపులాట జరిగి స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. ఎస్ఐ ఎం.గజేంద్రకుమార్ సెల్‌ఫోన్ ధ్వంసమైంది. అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ కళాశాలల విద్యార్థులు సోమవారం ఉదయం మోబర్లీపేటలోని కాపు నాయకుడు తాతాజీ స్వగృహం వద్దకు చేరుకున్నారు. పరిస్థితిని ముందే గుర్తించిన పోలీసులు ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే విద్యార్థులు ముందుండి ర్యాలీ చేపట్టడంతో ఒక దశలో అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. అనంతరం ర్యాలీ ఎన్టీఆర్ మార్గ్, నల్లవంతెన మీదుగా ముందుకుసాగింది. అప్పటికే పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలో పోలీసులను రహదారిపై మోహరించారు. ర్యాలీని దారి మళ్లించేందుకు ప్రయత్నించగా, కాపు విద్యార్థులు, నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దాంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థులు



తాతాజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



తోపులాట జరుగుతున్న దృశ్యం

తోసుకు ముందుకురావడంతో పోలీసులు దారి ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. అక్కడనుంచి ర్యాలీ ఏరియా ఆసుపత్రి రోడ్డు మీదుగా ముమ్మిడివరం గేట్ సెంటర్‌కు వెళ్లేందుకు ప్రయత్నించగా, గండువీధి సమీపంలో పోలీసులు మరోసారి అడ్డుకున్నారు. దాంతో ఉద్యమనాయకులు విద్యార్థులను శాంతపర్చి గండువీధిలోని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకుడు దివంగత నేత నల్లా సూర్యచంద్రరావు స్వగృహం వద్దకు తీసుకువచ్చారు. సూర్యచంద్రరావు విగ్రహానికి తాతాజీతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుంకర పెదకాపు, వంగా దొరయ్యానాయుడు, గండురాజు, చిట్నీడి శ్రీను, వద్రే శేషు, వద్రే సూరిబాబు, పినిశెట్టి భాను, అరళ్లపల్లి ముత్యం, కంకిపాటి వీరబాబు, కోలా బాబ్జి, బండారు దొరబాబు, కందుల శివ, సాధనాల మురళి,అరిగెల శ్రీరామమూర్తి, నల్లా చిన్న, సలాది చక్రి, మద్దింశెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో చంద్రబాబుకు అడ్మిషన్ కల్పించాలని..

"ఎన్నికలకు ముందు కాపుల కష్టాలు చూసి చలించిపోయానన్నారు..ముఖ్యమంత్రి అయిన తర్వాత కాపుల స్థితిగతులను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్నారు" అని ఆరోపిస్తూ కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో భూపయ్య అగ్రహారంలోని లూయీ అంధుల పాఠశాల వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. కళ్లుండి కాపుల కష్టాలను చూడలేకపోతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అంధుల పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వాలని కోరుతూ కాపు జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని నినాదాలుచేశారు. నిరసనలో అరిగెల పుల్లయ్యనాయుడు, సూదాగణపతి, కురచ ఆంజనేయులు, మామిళ్లపల్లి రాము, గుర్రాల చందు, వాంద్రపు లక్ష్మణరావు, కరాటం ప్రవీణ్, సుంకర స్వామినాయుడు, సుంకర కృష్ణారావు, కొల్లాటి పట్టాభి, చేట్ల బాబి పాల్గొన్నారు.



అడ్మిషన్ కోరుతూ అప్లికేషన్ ఇస్తున్న నల్లా విష్ణుమూర్తి

పూజలందుకోవడానికి మట్టి వినాయకులు సిద్ధం

అమలాపురంరూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండారులంక బిళ్లవారివీధిలో శ్రీశ్రీనివాసా బాలమిత్ర సంఘం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంట్లో భాగంగా మట్టి వినాయకుని విగ్రహాలను అతికష్టం మీద విజయవాడ నుంచి తీసుకొచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కంటే మట్టి విగ్రహాల ధర ఎక్కువైనప్పటికీ నిర్వాహకులు మట్టి వినాయక విగ్రహాల కొనుగోలుకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాల తయారీలో తయారీదారులు జాగ్రత్తలు పాటిస్తారు. మండుటెండలో విగ్రహం బీటలు తీయకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రత్యేకంగా సేకరించిన మట్టితో నెలల తరబడి కృషిచేసి మట్టి విగ్రహాలను తయారుచేయాల్సి ఉంటుంది. బిళ్లవారివీధిలో ఐదు అడుగుల మట్టి విగ్రహాన్ని తీసుకొచ్చారు. ఈ విగ్రహానికి రూ.8 వేలకు పైగా ధర చెల్లిస్తే ఇక రవాణా ఖర్చుల కింద రూ.3 వేలకు పైనే చెల్లించాల్సి వచ్చింది. రవాణా చార్జీలకు చెల్లించే సొమ్ముతోనే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహం దొరుకుతుందని తెలిసినా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వేలాది రూపాయలు వెచ్చించి మట్టి వినాయకుని విగ్రహాన్ని తీసుకొచ్చామని బాలమిత్రసంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపట్ల బాబు, లక్కింశెట్టి ఫణిరాజు తెలిపారు. మరో మూడు అడుగుల మట్టి విగ్రహానికి రూ.4,500 చెల్లించారు. ధర ఎక్కువగా ఉందని భావించకుండా నవరాత్రి ఉత్సవాలకు మట్టి విగ్రహాలను వినియోగించి ప్రజారోగ్యాన్ని కాపాడాలంటూ ప్రచారం చేస్తున్నారు.



మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళన

అమలాపురంరూరల్: దళితులను అవమానపర్చే విధంగా మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జనుపల్లి మన్నాకాలనీవాసులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. పెయ్యల సాయి ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో ఈదరపల్లి సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, కుమ్మరి రంగారావు, కారెం దుర్గారావు, కుమ్మరి వీరేంద్ర, వాకపల్లి శ్రీనివాసరావు, దోనిపాటి ఉమ, పినిపే వెంకటేశ్వరరావు, పినిపే రవికుమార్, కె.శివశంకర్, గొల్ల ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన జడ్పీటీసీ

ఉప్పలగుప్తం: భీమనపల్లిలో జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కల పెంపకాన్ని గ్రామస్థులు ఉద్యమంగా చేపట్టాలని సర్పంచ్ ఆకేటి అనంతలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఈ.సత్యనారాయణ, ఆకేటి బాబులు పాల్గొన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

నేటి నుంచి పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు

అమలాపురంటౌన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 22, 23 తేదీల్లో అమలాపురం అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్టు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.తిరుపతిరావు తెలిపారు. అమలాపురంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సులో చర్చిస్తామన్నారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వెంకటేశ్వరరావుతో పాటు వివిధ సంఘాల నాయకులు హాజరవుతారన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని వివరించారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు ఎ.రవిచంద్ర, ఎం.శ్రీను, కె.రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్

అధ్వానంగా కూనవరం-సన్నవిల్లి రహదారి

ఉప్పలగుప్తం: కూనవరం-సన్నవిల్లి ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వాన స్థితికి చేరింది. అమలాపురం-ఎస్.యానాం ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి కూనవరంలో ప్రారంభమైన ఈరహదారి సన్నవిల్లి వరకు అయిదు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది.. అయితే ఈ రహదారి కూనవరం గ్రామంలో పూర్తిగా శిథిల స్థితికి చేరింది. రహదారి దిగబడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. స్వల్ప వర్షానికి సైతం రహదారిపై రోజుల తరబడి నీరు నిల్వ ఉండి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కూనవరం మేజర్ డ్రైన్ నుంచి గొల్లవిల్లి సెంటర్‌లో రహదారి ఆక్రమణలకు గురైంది. దీనికితోడు ఇటీవల సిరిపిల్లి-మునిపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి పరిధిలో కల్వర్టుల నిర్మాణం జరుగుతున్న కారణంగా ట్రాఫిక్‌ను కూనవరం మీదుగా మళ్లించారు. ఫలితంగా రహదారి పంటకాల్వవైపునకు దిగబడి వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఈ రహదారి ఆధునికీకరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అధ్వానంగా మారిన రహదారి

6456 మందికి ఎంఆర్ టీకాలు

బిక్కవోలు: మండలంలో 6456 మంది పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేసినట్లు బిక్కవోలు పీహెచ్‌సీ వైద్యాధికారి వై.అనంతకుమార్ తెలిపారు. సోమవారం ఆయన సిబ్బందితో కలసి రంగాపురం, బలభద్రపురం గ్రామాల్లోని కొళ్లపారాలలోను, అంగన్‌వాడీ కేంద్రాలలోను, ఇటుకబట్టీలలో ఉన్న పిల్లలకు టీకాలు వేశారు. మండలంలో ఇప్పటివరకూ 93 శాతం మందికి టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎస్ కమలశేషు, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, శ్యామల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బ్యాంకర్లకు సీఐ రాంబాబు సూచన

అనపర్తి: బ్యాంకులు తమ శాఖల రక్షణతో పాటు వినియోగదారుల సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని అనపర్తి సీఐ ఎస్.రాంబాబు సూచించారు. అనపర్తి సర్కిల్ కార్యాలయంలో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో నేర ప్రవృత్తి పెరిగిన నేపథ్యంలో బ్యాంకర్లు తమ శాఖల రక్షణకు ఏర్పాట్లు చేసుకోవాలని కొన్ని బ్యాంకులకు సెక్యూరిటీ గార్డులు కూడా లేరని అటువంటి శాఖలు వెంటనే గార్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులకు వచ్చే వినియోగదారుల రక్షణ పట్ల బ్యాంకర్లు శ్రద్ధ వహించాలని అన్నారు. ఖాతాదారులను ఆకర్షించే విధంగా సూచనలు కార్టూన్ల రూపంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. దొంగలు ప్రస్తుతం సీసీ కెమెరాలతో పాటు ఫుటేజ్‌లను కూడా దొంగిలిస్తున్నారని దీని నుంచి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏటీఎం సెంటర్ల వద్ద నిరక్షరాస్యులు అనేక మోసాలకు గురవుతున్నారని దీనిని నిరోధించేందుకు వారికి మరింత అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో యువకులతో కమిటీలను ఏర్పాటు చేసి రాత్రి పూట గస్తీలో భాగస్వామ్యులయ్యే విధంగా పోలీసు శాఖ చర్యలు చేపడుతుందన్నారు. అదే విధంగా సీసీ కెమెరాల ద్వారా బ్యాంక్ ఆవరణలో జరుగుతున్న పరిణామాలను బ్యాంకర్లు పర్యవేక్షించి అనుమానితులను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బ్యాంకర్లు, అనపర్తి అడిషనల్ ఎస్ఐ రామకృష్ణ, రాయవరం ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


బ్యాంకర్లతో మాట్లాడుతున్న సీఐ రాంబాబు

'ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ సభ్యులపై దాడి దారుణం'

రంగంపేట: కర్నూలు జిల్లాలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులపై విద్యార్థి సంఘం నాయకుల దాడిని నిరసిస్తూ రంగంపేట మండలం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆందోళన నిర్వహించాయి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రైవేటు స్కూళ్ళ యజమానుల సంఘం అధ్యక్షుడు పీవీఎస్ ప్రసాద్ కోరారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ


వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రంగంపేట: శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లోని సుమారు 100 మంది పిల్లలకు రంగంపేట పీహెచ్‌సీ సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పీవీఎస్ ప్రసాద్, లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పీహెచ్ సీ సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

'కాకినాడ ఎన్నికల్లో గెలవడం టీడీపీకి కలే'..

అనపర్తి(పెదపూడి): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేజిక్కించుకోవడం కలేనని కాంగ్రెస్ నాయకుడు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. పెదపూడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కాకినాడ కార్పొరేషన్ చరిత్రలో తెలుగుదేశం అధికారం చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఇపుడు తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినవేనని పేరు మార్చి తెలుగుదేశం అమలు చేస్తుందని అన్నారు. కాకినాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మేయర్ పదవి ఎన్నికలో కీలకంగా నిలుస్తారని చెప్పారు. కాకినాడలో ప్రచారం నిర్వహిస్తున్నామని ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. పెంకె వెంకటరమణ, ఆకుల భాగ్యలక్ష్మి, ఎన్‌వీ కుమారి, అల్లాడి ప్రసాద్, తుమ్మలపల్లి వాసు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్

రంగంపేట: మూడు స్కూల్ కాంప్లెక్స్ లలో ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. అంశాలపై అవగతం చేసుకుని ముందుకెళ్లాలని ఉపాధ్యాయులకు ఎంఈవో శ్రీనివాసరావు సూచించారు. రంగంపేట, ఈలకొలను, సింగంపల్లి ఉన్నత పాఠశాలల్లో టెలికాన్ఫరెన్సు జరిగిందని రంగంపేట ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు.

'లయన్స్' సాయంతో పాఠశాలకు మోక్షం

బిక్కవోలు: స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో భాగంగా బిక్కవోలు ఉన్నత పాఠశాలలో 12 యేళ్లుగా నిరుపయోగంగా ఉన్న నాలుగు మరుగుదొడ్లకు పెదపూడి మండలం గొల్లల మామిడాడ లయన్స్‌క్లబ్ శ్రీ సూర్య మోక్షం కలిగించింది.. పాఠశాల పీఈటీ డి.యువరాజారెడ్డి అభ్యర్థన మేరకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పడాల సత్యనారాయణరెడ్డి కార్యవర్గ నిధులతో వాటిని ఆధునికీకరించారు. సిమెంట్ సపటాలతో పాటు పాడుబడిన భవనాలకు రంగులు వేయించారు. చుట్టూవున్న చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించి సుందరంగా తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ద్వారంపూడి వీర్రాఘవరెడ్డి లయన్స్‌క్లబ్ శ్రీసూర్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య, ఎన్‌జేకే సుభాకరరెడ్డి, క్లబ్ కార్యదర్శి పుల్లా దుర్గారావు, లయన్ డి.సోమిరెడ్డి, పి.సత్యనారాయణ, పీఈటీలు చైతన్య కుమార్‌రెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు.


పాఠశాలకు మోక్షం కలిగించిన ప్రతినిధులు

రేడియో పాఠాలు ప్రారంభం

బిక్కవోలు: విందాం-నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 5 తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో రేడియో పాఠాలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 21 నుంచి నవంబరు 21 వరకు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకూ ఈ పాఠాలు ఉదయం 11 గంటల నుంచి 11-30 నిమిషాల వరకు వినిపిస్తారు. సోమవారం నాలుగో తరగతి విద్యార్థులకు వినాయకచవితి అనే పాఠం ప్రసారమయ్యింది. పందలపాక ఏపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండారు శ్రీనివాసరావు రేడియో పాఠాన్ని విద్యార్థులకు వినిపించారు. మండలంలోని అన్ని పాఠశాలలలోను రేడియో పాఠాలు విద్యార్థులకు వినిపించాలని, రేడియో లేని వారు పాఠశాల నిధులతో కొనుగోలు చేయాలని మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.


రేడియో పాఠాలు వింటున్న చిన్నారులు

నేటి నుంచి పీడీఎస్‌యూ వైజ్ఞానిక శిక్షణా తరగతులు

అమలాపురంటౌన్: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 22, 23 తేదీల్లో అమలాపురం అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్టు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.తిరుపతిరావు తెలిపారు. అమలాపురంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సులో చర్చిస్తామన్నారు. శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వెంకటేశ్వరరావుతో పాటు వివిధ సంఘాల నాయకులు హాజరవుతారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలను సంరక్షించుకోవాలన్నారు.

క్రీడా మైదానం అభివృద్ధికి ఆర్థిక సాయం

అనపర్తి: పాఠశాలల క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం ద్వారా ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చి దేశ కీర్తిని ఇనుమడింప జేయాలని అనపర్తి శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అన్నారు. అనపర్తిలోని స్వామి వివేకానంద సెంటర్‌లో వివేకానందుని విగ్రహం వద్ద సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి సభ్యుడు, అమెరికాలోని బయోటెక్నాలజీ శాస్త్రవేత్తగా సేవలందిస్తున్న నల్లమిల్లి బాబిరెడ్డి కుతుకులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ..50వేలు అందించారు. సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి చేతుల మీదుగా కమిటీ ప్రతినిధి ద్వారంపూడి త్రినాథరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి ఈ మొత్తాన్ని వినియోగించాలని అన్నారు. సమితి ఉపాధ్యక్షుడు తాడి రామారెడ్డి, ద్వారంపూడి నాగేంద్రసత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖరరెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేతలి సుందరరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

త్రిముఖలింగేశ్వరునికి బూరెలతో అభిషేకం

బిక్కవోలు: మాసశివరాత్రి సందర్భంగా కొంకుదురు బుడతల మామిడి వద్ద వేంచేసియున్న శ్రీబాలాత్రిపురసుందరి సమేత త్రిముఖలింగేశ్వరునికి ఆదివారం రాత్రి ఘనంగా బూరెలతో అభిషేకం జరిపారు. ఆలయ అర్చకులు భాస్కరశర్మ, రమణశర్మ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ అభిషేకంలో పాల్గొన్నారు. అభిషేకం అనంతరం స్వామి వారి బూరెలను గ్రామంలో పంచారు. ఆలయ కమిటీ చైర్మన్ పడాల వెంకటరామారెడ్డి భక్తులకు ఏర్పాట్లు చేశారు.


త్రిముఖలింగేశ్వరునికి అభిషేకం

అభ్యసనా ఫలితాలపై టెలీ కాన్ఫరెన్స్

బిక్కవోలు: ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేకు సంబంధించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు టెలికాన్ఫరెన్సు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య చెప్పారు. బలభద్రపురం, బిక్కవోలు, కొంకుదురు స్కూల్ కాంప్లెక్స్‌లలో జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో 1 నుంచి 5 వరకూ తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఇంగ్లీషుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

బిక్కవోలు కాంప్లెక్స్‌కు 14 మంది, కొంకుదురుకు 23 మంది, బలభద్రపురానికి 12 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని మిగిలిన వారు మంగళవారం హాజరుకావాలని ఎంఈవో తెలిపారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	లై
సత్యగౌరి	నేనేరాజు నేనే మంత్రి

ఆంధ్రజ్యోతి
6
గోదావరి సిటీ
మంగళవారం 22/8/2017
ఆంధ్రజ్యోతి సిటీ ప్లస్



జూద వ్యసనం..

జీవితాలు నాశనం..



కోడిపందేల్లో పట్టుబడిన పందెంరాయుళ్లు (ఫైల్ ఫొటో)

రాజమహేంద్రవరంలో పెరుగుతున్న జూదాలు.. దాడులు జరుగుతున్నా భయపడని పందెంరాయుళ్లు

నగరం నడిబొడ్డు నుంచి శివారు ప్రాంతాల వరకు స్థావరాలు



ఇటీవల పేకాటలో పట్టుబడిన పందెం రాయుళ్లు (ఫైల్ ఫొటో)

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో జూదక్రీడలు చాప కింద నీరులా విజృంభిస్తున్నాయి. గతంలో చూసీ చూడనట్టుగా పోలీసులు వ్యవహరించడంతో యథేచ్ఛగా సాగే పేకాట, గుండాట, నెంబరింగ్ ఆట, కోడి పందేలు క్రమేపీ తగ్గాయి. పోలీసులు అడపాదడపా దాడులు చేయడంతో కొంతమేరకు జూదాలు తగ్గినప్పటికీ అర్బన్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో విపరీతంగా జరుగుతున్నాయి. పేకాట శిబిరాలను నిర్వహించే నిర్వాహకుల మధ్య విభేదాలు రావడం, డబ్బులు పోగొట్టుకున్న వారిలో కొంతమంది పోలీసులకు సమాచారం ఇవ్వడం తదితర కారణాలతో ఇటీవల దాడులు పెరిగాయి. జూదాల్లో 10శాతం మాత్రమే పోలీసులకు పట్టుబడుతుండగా మిగిలిన 90శాతం గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయి. చిన్నా చితక జూదగాళ్లు దొరికేస్తుండగా, పెద్దోళ్లు మాత్రం తప్పించుకుంటున్నారు.

● నగరం నడిబొడ్డులో శిబిరాలు

రాజమహేంద్రవరం నగరం నడిబొడ్డున నివాస గృహాల మధ్య పేకాట శిబిరాలు నిర్వహించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పోలీసులు దాడి చేసే వరకు కూడా అవి బహిర్గతం కావడం లేదు. దీనికి కొంతమంది ఇళ్ల యాజమాన్యాలు సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమౌవుతున్నాయి. ఐదురోజుల్లో రాజమహేంద్రవరంలో తాడితోట, ఇన్నీస్‌పేట, లలితానగర్, క్వారీ, శివారు ప్రాంతాల్లో బాలాజీపేట, హుకుంపేటల్లో వరుసగా పేకాట, కోడిపందేల శిబిరాలపై దాడులు జరిగాయి. పోలీసుల కంట పడకుండా నిర్వహించేవి కొన్ని అయితే, పోలీసుల్లో కొంతమంది సహకారంతో జూదాలు నిర్వహించేవి కొన్ని ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

● జూదాల వ్యసనంతో యువత పెడదోవ

పేకాట, నెంబరింగ్, కోడిపందేలకు అలవాటు పడిన యువత వారి భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. దాడి జరిగిన ప్రతి చోట సగటున ఇద్దరు, ముగ్గురు యువకులు పోలీసులకు పట్టుపడుతున్నారు. ఈ జూదాల్లో పెట్టుబడి పెట్టేందుకు చోరీలు, చైన్ స్నాచింగ్‌లు, ఇంట్లో తల్లిదండ్రులకు తెలియకుండా డబ్బులు దొంగిలించడం చేస్తూ వారి భవిష్యత్‌ను వారే నాశనం చేసుకుంటున్నారు. ఈజీ మనీ వేటలో ఈ వ్యసనాల బారిన పడి చివరకు జైలు పాలయ్యే పరిస్థితి. పేకాటలో దొరికితే పెట్టీ కేసులు, వారం రోజుల్లో బెయిల్ వంటివి వచ్చేయడం సులభతరం అవడంతో ఒకసారి పట్టుబడి బెయిల్‌పై వస్తే అది పెద్ద కష్టం కాదని యువత జూదాలు ఆడడానికి వెనుకాడడం లేదు. దీంతో సంపాదించింది పోగొట్టుకుని అప్పుల పాలవడం, డబ్బు కోసం పెడదోవ పట్టడం చేస్తూ భవిష్యత్‌ను పాడుచేసుకుంటున్నారు. తల్లిదండ్రులు, కుటుంబ యజమానులు వారి పిల్లల(యువకులు)పై నిఘా పెట్టకపోతే చెడు సావాసాలతో జీవితం నాశనమయ్యే ప్రమాదం ఉంది.

● ఏజీఎస్ వ్యూహాత్మక దాడులు

రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా పరిధిలోని యాంటీ గుండా స్క్వాడ్ ఇటీవల కాలంలో జూద క్రీడలపై వ్యూహాత్మకంగా దాడులు నిర్వహిస్తోంది. లా అండ్ ఆర్డర్ పోలీసులు చేయాల్సిన పనిని ఏజీఎస్ టీమ్ చాకచక్యంగా చేస్తోంది. ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ అధీనంలో ఉండే ఈ ఏజీఎస్ టీమ్ ఎస్పీకి వచ్చే సమాచారం ఆధారంగా దాడులు నిర్వహిస్తోంది. కొంతమేరకు మాత్రమే జూదాలను ఏజీఎస్ నియంత్రించగలుగుతోంది. మిగిలినచోట్ల గుట్టు చప్పుడు కాకుండా పేకాటలు నడుస్తున్నాయి. ఏజీఎస్ కదలికలు తెలియకపోవడంవల్ల కొన్నిప్రాంతాల్లో పందెం రాయుళ్లు పట్టుపడుతున్నారు. ఏజీఎస్ పూర్తిస్థాయిలో అర్బన్ జిల్లా పరిధిలో నిఘా పెడితే పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన పేకాట, కోడిపందేల స్థావరాలను పెకిలించివేయవచ్చు. ఆ దిశగా చర్యలు చేపడితే ఈ జూద క్రీడల బారిన పడి భవిష్యత్ నాశనం చేసుకుంటున్న వారికి, వారి కుటుంబాలకు కొంతమేరకు న్యాయం జరుగుతుంది.

ఎవరో..

ఈ అభాగ్యురాలు?



ఫుట్‌పాత్‌పై అభాగ్యురాలి మృతదేహం

రోడ్డుపైనే మూడురోజులుగా.. ఊపిరాగిపోయింది..

రహదారి పక్కనే పడి ఉన్నా మేల్కోని మానవత్వం

చలనం లేని అధికారులు.. పట్టించుకునేవారెవరు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ఏం కష్టం వచ్చిందో ఏమో.. లేక ఎవరికైనా భారమే అయ్యిందో.. ఎవరో తీసుకువచ్చి వదిలించుకున్నారు. ఫుట్‌పాత్‌పై మూడురోజులు దీనంగా గడిపిన ఓ అభాగ్యురాలి ఊపిరి ఆఖరికి ఆగింది. అది ఎప్పుడు ఆగిందో కూడా తెలీదు. ఈ లోకం నుంచి వెళ్లిపోయింది. మరణించి ప్రధాన రహదారి పక్కనే విగతజీవిగా పడి ఉంది. అయినా కనికరం లేదు. ఎవరిలోనూ మానవత్వం మేల్కోలేదు. జాలి హృదయం కలిగిన ఓ మానవత్వం నిండిన మహానుభావుడు రక్షక భటులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చారు. రాసుకుని వెళ్లారు. కానీ ఉసురు లేని ఆ అభాగ్యురాలిని మాత్రం అలాగే వదిలేశారు. కనీసం పక్కకు జరపడం కూడా చేయలేదు. ఈ సంఘటన రాజమహేంద్రవరం రోడ్ కం రైలు వంతెన ప్రారంభంలో ధార్వాడా టవర్స్ వద్ద చోటుచేసుకుంది.

ఈ దీన సంఘటనలోకి వెళ్తే.. నిత్యం రద్దీగా ఉండే రాజమహేంద్రవరంలో వందలాదిమంది నిరాశ్రయులు రహదారుల పక్కన, దేవాలయాల వద్ద ఉంటున్నారు. వీరంతా ఎవరో ఒకరు తీసుకువచ్చి వదిలేయడం, నా అన్న వారు లేక, పలకరించే దిక్కు లేక వచ్చిన వారు కొందరైతే పాషాణ హృదయంతో పెద్దలను వదిలించుకునే వారు మరికొందరు. ఇలా దిక్కులేని వారంతా నగరంలో ఎక్కడపడితే అక్కడ ఉంటూ గుప్పెడు మెతుకులకోసం ఎదురు చూపులు చూస్తూ ఉండడం అనునిత్యం కనిపించే హృదయ విదారక దృశ్యాలే. ఇక్కడ ఈ అభాగ్యురాలి అంతిమ ఘడియలు రోడ్డు పక్కనే ముగిశాయి. మానవత్వం కలిగిన మనుషులున్న ఈ లోకంలో శునకం చనిపోతే తాడుకట్టి లాగి మరుభూమిలో వదిలేస్తారు. పెంచుకున్న వారైతే పూడ్చి రుణం తీర్చుకుంటారు. విశ్వాసం కలిగిన జంతువు విషయంలోనే అంత జాలి, దయ చూపించే మనుషులు, సాటి మనిషి, ఓ అభాగ్యురాలు రోడ్డు పక్కన విగతజీవిగా పడి ఉంటే కనీస మానవత్వం ఎంతో చరిత్ర కలిగిన రాజమహేంద్రవరంలో కానరాకపోవడం దురదృష్టకరం. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు అనేకం జరిగినా అటు పోలీసులు గానీ, ఇటు నగరపాలక సంస్థ గానీ ఆయా అభాగ్యుల మృతదేహాలు కుళ్లి దుర్వాసన వచ్చాకే తరలించిన ఘటనలు ఉన్నాయి.

● సత్తువ లేకపోతే సచ్చిపోవలసిందేనా...!

నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడానికి పట్టణ నిరాశ్రయుల వసతికేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాలను ఇంకా పెంచే ఆలోచనలో ప్రభుత్వాలు ఉన్నాయి. నగరంలో ఎక్కడపడితే అక్కడ ఆధారం లేనివారు అందరికీ కనబడతారు. కానీ వీరు మాత్రం సంబంధిత అధికారుల కంట మాత్రం పడరు. వసతి కేంద్రంలో ఎప్పుడూ సామర్థ్య కంటే తక్కువగానే ఉంటారు. ఈ కేంద్రాల్లో రాత్రి బస, భోజనం మాత్రమే ఉంటుంది. ఇక్కడి వారంతా పగలు ఏ దాతపైనో, దేవాలయాల పైనో ఆధారపడాల్సిందే. ఇక లెగలేనివారి పరిస్థితి అయితే అంతే సంగతులు. సత్తువ లేకపోతే సచ్చిపోవలసిందే..! ప్రభుత్వం ఎన్ని ఆలోచనలు చేస్తున్నా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధి లోపమే దీనికి కారణమని పలువురి అభిప్రాయం. వీరికి ఉపాధి కల్పించే ఆలోచన కూడా చేస్తే మేలంటున్నారు.

● కంపు వస్తే గానీ కదలరా?

అనాథల మృతుల విషయంలో వాసన వస్తే గానీ సంబంధిత సిబ్బంది కదలని పరిస్థితి కనబడుతోంది. గతంలో జరిగిన కొన్ని ఘటనలు దీనికి బలాన్ని చేకూరుస్తున్నాయి. ఉన్నతాధికారులు ఉండే డివిజన్ కేంద్రంలో ఈ దుస్థితిపై నగరవాసులు నివ్వెరపోతున్నారు. నిబంధనల ప్రకారం అనాథ మృతదేహాల విషయంలో సంబంధిత సిబ్బంది వెంటనే స్పందించి ప్రభుత్వాస్పత్రికి తరలించాలి. ఆనవాళ్లు భద్రపరిచి సంబంధితుల కోసం వాకబు చేయాలి. చిరునామా గురించి ప్రయత్నించాలి. కానీ వీరు స్పందించే సమయానికి ఆనవాళ్లే లేకుండా పోతున్నాయి. సహృదయంతో అయినా తీరు మారాలని మానవతావాదులు అంటున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా పళ్లంరాజు ప్రచారం

కార్పొరేషన్: నగరంలో గత కాంగ్రెస్ పాలకుల హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు తమ పార్టీ అభ్యర్థినే గెలిపించాలని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు కోరారు. 46వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి మదిర సాయిప్రకాష్‌ను గెలిపించాలని పోలీస్ రిజర్వ్‌లైన్ క్వార్టర్స్ ఏరియాలో ఆయన ప్రచారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

పోలీసుల విస్తృత తనిఖీలు

కాకినాడ క్రైం: ఈ నెల 29న జరిగే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు బయటి ప్రాంతాల నుంచి నగరంలోకి నల్ల ధనం తెచ్చే అవకాశాలున్నాయన్న సమాచారంతో ఎస్పీ విశాల్‌గున్ని ఆదేశాలతో నగరంలోకి వచ్చే వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. రావులపాలెం, యానాం, రాజమహేంద్రవరం, విశాఖపట్నంల నగరంలోకి వాహనాలు ప్రవేశించే ముఖ్య కూడళ్లలో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రతీ వాహనాన్నీ పోలీసులు అణువణువునా పరిశీలిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి పూర్తి వివరాలను సేకరించి విడిచిపెడుతున్నారు. వాహన తనిఖీల్లో ఇప్పటివరకు ఎటువంటి నల్లధనం దొరకలేదని పోలీసు వర్గాలు తెలిపాయి.


మంత్రి యనమలకి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్న పీఆర్టీయూ నాయకులు

కరువుభత్యం మంజూరుపై హర్షం

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం మంజూరు, ఉపాధ్యాయులకు ఆఫ్ పే లీవ్‌ను నగదుగా మార్చుకోవడానికి, సీఆర్టీలు, సర్వశిక్షాభియాన్ సిబ్బందికి వేతనాల పెంపు, సీపీఎస్ ఉద్యోగులకు కుటుంబ పింఛను, గ్రాట్యుటీ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల పీఆర్టీయూ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘ నాయకులు సోమవారం కాకినాడలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పీఎన్‌వీవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతా ప్రదీప్‌కుమార్, పలువురు నాయకులు ఉన్నారు.

జీజీహెచ్ పారిశుధ్య కార్మికుల ఆందోళన

తాత్కాలికంగా వాయిదా

జీజీహెచ్: బకాయి జీతాలు విడుదల చేయాలని, నూతన కాంట్రాక్టుల్లో వేతన ఒప్పందం జరగాలంటూ ఈ నెల ఒకటో తేదీ నుంచి ఆందోళనకు దిగిన పారిశుధ్య కార్మికులు సోమవారం జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరణతో తాత్కాలికంగా వాయిదా వేశారు. సోమవారం సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు పలివెల వీరబాబు ఆధ్వర్యంలో యూనియన్ కమిటీ సభ్యులు సూపరింటెండెంట్‌ను కలిసి మాట్లాడారు. దీనిపై సూపరింటెండెంట్ స్పందిస్తూ ప్రభుత్వం నుంచి శానిటేషన్ కాంట్రాక్టు బిల్లు మంజూరైందన్నారు. అయితే తాను కాంట్రాక్టరుకు బిల్లు చెల్లిస్తానని, కాంట్రాక్టరే కార్మికులకు జీతాలు నేరుగా బ్యాంకులో వేస్తారని, అందువల్ల బిల్లును కార్మికులు పరిశీలించి చెబితే తదుపరి కాంట్రాక్టరుకు నిధులు జమ చేస్తామన్నారు. ఈలోపు ఏఎస్‌జీఐఎల్ అనే సంస్థ వివాదం కోర్టులో ఉన్నందున అది తేలే వరకు కాంట్రాక్టరుకు బిల్లు ఇవ్వడం కుదరదని డీఎంఈ నుంచి ఆదేశాలు ఉన్నాయన్నారు. వీరబాబు మాట్లాడుతూ మరో నాలుగు రోజులు వేచి చూస్తామని, సమస్య కొలిక్కి రాకపోతే మరలా ఆందోళన ప్రారంభించి సెప్టెంబరు 2 నుంచి దశలవారీ సమ్మెకు కూడా వెళతామని పేర్కొన్నారు. అనంతరం కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వీరబాబు మాట్లాడారు. కార్యక్రమంలో శేషు, రమేష్, కళ్యాణ్, కుమార్, వాసు, మంగతాయారు, శారద, రమణమ్మ, లక్ష్మీప్రియ, ప్రభాకర్ పాల్గొన్నారు.


49వ డివిజన్ టీడీపీ అభ్యర్థి పాలిక ఉషారాణికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, గొల్లపల్లి సూర్యారావు, అనంతలక్ష్మి, ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు


49వ డివిజన్ వైసీపీ అభ్యర్థి రమణాతి మురళి తరపున ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్


2వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యుగ్నావకి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు


46వ డివిజన్ పరిధిలోని పోలీస్ రిజర్వు లైనులో కాంగ్రెస్ అభ్యర్థి సాయిప్రకాష్ తరపున ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి పళ్లంరాజు

కూలి సొమ్ము కోసం ఉపాధి కూలీల ఆందోళన

కరప: కూలీ సొమ్ముల కోసం పలువురు ఉపాధి కూలీలు ఆందోళనకు దిగారు. కరప మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం కరప గ్రామానికి చెందిన పలువురు కూలీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెల నుంచి చేసిన ఉపాధి పనికి ఇప్పటికీ సొమ్ములు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఒక్కో కూలీకి 25నుంచి 50 పని దినాలకు సొమ్ములు రావాల్సి ఉందని వారు చెప్పారు. కూలీ సొమ్ముల కోసం ఎన్నిసార్లు ఉపాధి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కాక ఇబ్బందులు వచ్చాయని అధికారులు చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా ఆధార్ అనుసంధానం చేయించి వెళితే బడ్జెట్ విడుదల కావట్లేదని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు మాటమారుస్తున్నారన్నారు. సొమ్ములు లేక పిల్లలతో కలిసి పస్తులుంటున్నామని కూలీలు మందనక్క, గోవిందరాజు, ఉల్లం కుమార్‌బాబు, బచ్చల రామకృష్ణ, గొడుగు అంజిబాబు, దండంగి అనంతలక్ష్మి, బొడ్డు కామేశ్వరమ్మ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుని తమ కూలీ సొమ్ములు ఇప్పించాలని కోరారు.


కరప మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఉపాధి కూలీలు

రెండుచోట్లా విజయం మాదే..

దేవాదాయ మంత్రి పైడికొండల

కాకినాడ సిటీ: అటు నంద్యాల, ఇటు కాకినాడలో టీడీపీ-బీజేపీ భాగస్వామ్యపక్షాలు విజయం సాధిస్తాయని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ధీమా వ్యక్తం చేశారు. కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ-టీడీపీ పొత్తుపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. నంద్యాలలో తమ కూటమి విజయం సాధిస్తుందన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించి ఇక్కడి ప్రజలకు బహుమతిగా అందజేస్తామన్నారు. అన్ని స్థానాల్లోనూ గెలుస్తామన్నారు. రెబెల్స్ బెడద తాత్కాలికమ అన్నారు. బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న 9 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలో ఉన్నారని, ఇరు పార్టీల నేతలు సర్దుబాటు చేసే క్రమంలో ఏడుచోట్ల తిరుగుబాటుదారులను తొలగించామన్నారు. మిగిలిన రెండింటిలోనూ వైదలుగుతారన్నారు.

మంత్రి ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో 250 మంది చేరిక



కార్పొరేషన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం డైరీఫారం ప్రాంతంలో పర్యటించిన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సమక్షంలో పర్లోవపేట ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకుడు శివశంకర్ 250 మంది కార్యకర్తలతో టీడీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తమ కుటుంబీకులకు వైసీపీ టిక్కెట్ ఆశించినా రాకపోవడంతో శివశంకర్ టీడీపీలో చేరారు. పొట్నూరి నారాయణరావు, గోవడ పద్మతయ్య, చలపాక అప్పారావు, పొట్నూరి అప్పన్న తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల రమేష్, మోసా పేతురు, ఎంఏ తాజుద్దీన్ తదితరులున్నారు.

అలరించిన కశ్యప్ సంగీత సభ



పిఠాపురం: పట్టణంలోని శ్రీపాదవల్లభ మహసంస్థానంలో జయంతోత్సవాల్లో భాగంగా నిర్వహించిన హైదరాబాదుకు చెందిన కె.రాఘవేంద్ర కశ్యప్ సంగీత సభ ఆహూతులను అలరించింది. అన్నమాచార్య, రామదాసు కీర్తనలు ఆలపించారు. హంసధ్వని రాగంలో వాతాపి గణపతిం, వసంతరాగంలో సీతమ్మ మాయమ్మ, షణ్ముఖప్రియరాగంలో అంబా భవానీ, ఆనందభైరవి రాగంలో పలుకే బంగారమాయె, కదిరి నరసింహుడు, కాంభోజరాగంలో అనబెట్టితినని, రాగమల్లికా రాగంలో రామరామ శ్రీకీర్తన, సింధుభైరవి రాగంలో పాలయమ్మ తదితర కీర్తనలు సభికులను రంజింప చేశాయి. అనంతరం కశ్యప్‌ను ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు.

వైసీపీ ముస్లిం అభ్యర్థిపై రెబల్

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వైసీపీలో ఒక వర్గం నుంచి ముస్లిం అభ్యర్థికి టిక్కెట్ కేటాయించిన డివిజన్‌లో రెండో వర్గం నుంచి రెబల్ అభ్యర్థిని బరిలో నిలపడం ఆధిపత్య పోరుకు తార్కాణంగా నిలిచింది. నగరంలో 18 వేల మంది ముస్లిం ఓటర్లు ఉండగా, టీడీపీ నుంచి ఇద్దరు ముస్లిం అభ్యర్థులకు టిక్కెట్‌లు ఇచ్చారు. కాగా వైసీపీ నుంచి ఒక ముస్లిం అభ్యర్థికి మాత్రమే టిక్కెట్ ఇచ్చారు. 21, 34 డివిజన్లలో ముస్లింలకు టీడీపీ టిక్కెట్ ఇవ్వగా, వైసీపీ నుంచి ముస్లింలకు 13వ డివిజన్ టిక్కెట్ ఇచ్చారు. పార్టీ వైసీపీ అభ్యర్థిపై రెబల్ అభ్యర్థిని బరిలో ఉంచడం చర్చనీయాంశంగా మారింది.


తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారంలో పాల్గొన్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు


34వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి తహేరా ఖాతూన్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి


36వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి లక్ష్మీప్రసన్నకు మద్దతుగా ప్రచారం చేస్తున్న దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

జోరుగా... హుషారుగా

టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేల ప్రచారం

కాకినాడ సిటీ: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ఇన్‌చార్జి, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నగరంలో సోమవారం జోరుగా ఎన్నికల ప్రచారం సాగించారు. 2, 10, 7, 46, 49 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు బాలప్రసాద్, పాలిక ఉషారాణి, అంబటి చిన్న, మోసా దానమ్మ తరపున ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఇటీవల కమ్మ సామాజికవర్గానికి సంబంధించిన నాయకులు పాల్గొనేందుకు ఆసక్తి చూపట్లేదన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మంత్రి పుల్లారావు ఆధ్వర్యంలో ఆ వర్గానికి చెందిన నాయకులతో సమావేశమై పరిస్థితిని చక్కదిద్దారు. దీంతో సంబంధిత నేతలు, నాయకులు, కార్యకర్తలు మంత్రి వెంట ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వనమాడి కొండబాబు, గొల్లపల్లి సూర్యారావు, నాయకులు గుణ్ణం చంద్రమౌళి, రామారాయచౌదరి, గోళ్ళమూడి అజయ్, మందపాక సుబ్బు మాట్లాడుతూ అభివృద్ధికి, అరాచకానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని గుడా డైరెక్టర్ గట్టి సత్యనారాయణ ఓటర్లను కోరారు. 45, 44, 46, 8, 9, 30, 38 డివిజన్లలో తాను ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి తోడ్పాటునందిస్తానన్నారు. నగర అభివృద్ధి టీడీపీ హయాంలోనే సాగిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఎన్నికల్లో టీడీపీకి అధికారమిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి తమ నిర్ణయాన్ని ఓట్ల రూపంలో ప్రకటించాలన్నారు.

నాగమల్లితోట జంక్షన్: 34వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి తహేరా కాతూన్ తరపున రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి సోమవారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ చేసిన అభివృద్ధిని చేసి కాతూన్‌కి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. వ్యాపార, వాణిజ్య, కార్మిక, ఇతర వర్గాల వారిని కలిసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో నీటి పంపిణీ సంఘం చైర్మన్ సాయిబాబురాజు, డివిజన్ ఇన్‌చార్జి ఎంజీ అజ్జు, ఆదిరెడ్డి వాసు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల్లో 36వ డివిజన్ నుంచి పోటీచేస్తున్న బీజేపీ అభ్యర్థిని సాలిగ్రామ లక్ష్మీప్రసన్నను గెలిపించాలని సోమవారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రచారం నిర్వహించారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, సుందరనీడి ప్రసాదరావు, చింతలపూడి ఈశ్వరరావు, భమిడిపాటి కృష్ణ, పెద్దిరెడ్డి రవికిరణ్, వేటుకూరి సూర్యనారాయణరాజుతదితరులు పాల్గొన్నారు.

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పలు పార్టీల అభ్యర్థులకు మద్దతుగా నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే 49, 50, 1, 2, 3 డివిజన్లలో ఆయా పార్టీల అభ్యర్థులతో కలిసి సోమవారం ప్రచారం నిర్వహించారు. 3వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి గుత్తుల అచ్చియమ్మకు మద్దతుగా జడ్పీటీసీ సత్యవతీచలపతి, 2వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి యగ్నావతికి మద్దతుగా ఆ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు ప్రచారం చేపట్టారు. 50వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి పలివెల త్రిమూర్తులుకు మద్దతుగా జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, 49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి పాలిక ఉషారాణికి మద్దతుగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీలు కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు), బొడ్డు భాస్కరరామారావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, అజయ్‌కుమార్, చంద్రమౌళి తదితరులు ప్రచారం చేశారు.


3వ డివిజన్‌లో మహిళలతో కలిసి ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి గుత్తుల అచ్చియ్యమ్మ


49వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి పాలిక ఉషారాణికి మద్దతుగా ప్రచారం చేస్తున్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి


50వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి త్రిమూర్తులుతో కలిసి ప్రచారం చేస్తున్న కాకినాడ రూరల్ జడ్పీటీసీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్

• సినిమా గైడ్

ఆనంద్	ఫిదా
అంజని	దండుపాళ్యం-2
గీత్	ముబారకాన్
సంగీత్	గౌతమ్‌నంద
దేవీస్ర్కీన్1	గౌతమ్‌నంద
దేవీస్ర్కీన్ 2	ఫిదా
దేవీస్ర్కీన్ 3	నిన్నుకోరి
శ్రీప్రియ	వాసుకి
పద్మప్రియ	శమంతకమణి
సీ1	డీజే దువ్వాడ జగన్నాథం
సీ2	వాసుకి
మయూరి	దండుపాళ్యం-2
సత్యగౌరి	అమీతుమీ
తిరుమల	గౌతమ్‌నంద
వీర్‌కమల్	రారండోయ్ వేడుక చూద్దాం
లక్ష్మి	గౌతమ్‌నంద

లబ్ధిదారులు ప్రభుత్వ రుణాలను

సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): ప్రభుత్వ రుణాలు పొందిన లబ్ధిదారులందరూ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీలకు అందజేసే రుణాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి మొత్తం 767 మంది లబ్ధిదారులకు రుణాలను అందజేసేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. లబ్ధిదారులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మిగతా వారికి కూడా రుణాలు అందజేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ పుల్ల సుధాచందు, సర్పవరం గ్రామానికి చెందిన పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.


లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి



కురసాంపేటలో పందుల స్వైరవిహారం

యానాం: కురసాంపేటలో పందుల స్వైరవిహారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పందులను ఇష్టానుసారంగా వదిలివేయడంతో అవి గ్రామంలోని మురికి కాలువల్లో సంచరించడమే కాకుండా చెత్తాచెదారాన్ని రోడ్లపైకి తీసుకువచ్చి చిందరవందరగా పడేస్తున్నాయి. వీటిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని మహిళలు, యువకులు ఆరోపిస్తున్నారు. వ్యాధుల బారినపడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి పందుల సంచారాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భూముల వాస్తవ పరిస్థితులపై సర్వే చేయాలి

కరప ఇన్‌చార్జి తహసీల్దార్ విజయశ్రీ



భూముల సర్వేపై అధికారులకు సూచనలిస్తున్న విజయశ్రీ

కరప: మండలంలోని భూముల వాస్తవ స్థితిగతులను తెలుపుతూ సర్వే చేపట్టాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, వీఆర్వోలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో 6,667 హెక్టార్ల విస్తీర్ణంలో రబీ సాగు చేసినట్టు రికార్డులు చెప్తున్నాయన్నారు. అయితే చాలా గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఆక్వా సాగు భారీ ఎత్తున జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవ ఆయకట్టుపై కచ్చితమైన సమాచారం లేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త సహకారంతో వరి సాగు, ఆక్వా, లేఅవుట్‌ల విస్తీర్ణాలపై సమగ్ర సర్వే చేపట్టి పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. సర్వే నెంబర్ల వారీగా భూముల భౌతిక స్థితిని తెలిపి సకాలంలో వివరాలు సమర్పించాలని కోరారు. దీనికి సంబంధించిన ప్రొఫార్మా అందిస్తామని చెప్పారు. హౌసింగ్ ఏఈ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో ఇళ్లు కట్టుకునే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు వెంటనే అందజేసి గ్రౌండింగ్ చేయాలని కోరారు. సమావేశంలో ఏవో అచ్చా అచ్యుతరావు, ఏఎస్‌వో మాధురి, ఏఈవోలు ఎస్.సత్యనారాయణస్వామి, ఐ.శ్రీనివాసగౌడ్, సర్వేయర్ రామకృష్ణ పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

కరప: నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించడానికి ఆయా కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రుణాలను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఓసీ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కరప విజయబ్యాంకు పరిధిలో దరఖాస్తు చేసుకున్న పలువురు ఓసీ, బీసీ, ఎస్సీ దరఖాస్తుదారులను బ్రాంచ్ మేనేజరు పురుషోత్తమకుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు ఇంటర్వ్యూ చేశారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, మద్దూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

‘పీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరని లోటు’

కరప: సమరసత సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరని లోటని మండల ధర్మప్రచారక్ పడాల రఘు పేర్కొన్నారు. నడకుదురులో సోమవారం పలువురు ఫౌండేషన్ ప్రతినిధులు ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ పీవీఆర్‌కే ప్రసాద్ గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకి సలహాసభ్యుడిగా, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా పనిచేశారన్నారు. కొంతకాలం విశాఖ పోర్టు చైర్మన్‌గా కూడా పనిచేశారన్నారు. మతమార్పిడులు పెరిగితే దేశంలో చీలిక ఏర్పడుతుందని, హిందూ సమాజం మేల్కొనాలని కోరుతూ రాష్ట్రంలో సమరసత సేవా ఫౌండేషన్ ఏర్పాటు చేశారన్నారు. 13 జిల్లాల్లో మండల ధర్మ ప్రచారక్‌లను నియమించి హిందూమతం గొప్పదనాన్ని చాటుతున్నారన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సమరత సేవా ఫౌండేషన్ సలహా సంఘం అధ్యక్షుడు బుద్దాల సత్తిబాబు, మండల మహిళా కన్వీనర్ త్రిపర్ణ ఆదిలక్ష్మి, కాదా సత్యనారాయణ, ముమ్మిడిపెదకాపు, నాగబాబు, కృష్ణగోపాలునాని తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ విజయశ్రీ, అధికారులు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కరప: ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీ కోరారు. కరప తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె అధికారులనుద్దేశించి మాట్లాడారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగి హాజరుకావాలని కోరారు. ప్రజావాణిలో వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించి 11 ఫిర్యాదులు వచ్చినట్టు ఆమె చెప్పారు. వెలుగు ఏపీఎం శామ్యూల్, ఈవోపీఆర్డీ సీహెచ్‌బాలాజీవెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

యానాం సమాచారం





ఉప తపాలా కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఆరో రోజుకు గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

యానాం: యానాం ఉప తపాలా కార్యాలయం, దాని పరిధిలోని 11 బ్రాంచి పోస్టాఫీసుల సిబ్బంది డిమాండ్ల సాధనకు ఈ నెల 16న చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యానాం ఉప తపాలా కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఏడో వేతన సిఫారుసులకు సంబంధించి కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన జీడీస్ నివేదికను వెంటనే అమలు చేయాలన్నారు. ఎనిమిది గంటల పని కల్పించి ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలన్నారు. కోర్టు తీర్పుల ప్రకారం పెన్షన్ మంజూరు చేసి సీనియారిటీ ప్రతిపాదికన పదోన్నతులు కల్పించాలన్నారు. కాగా సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో బట్వాడా, డిపాజిట్లు, విత్‌డ్రాలు, ఉపాధి కూలీల వేతనాలు మొదలైన కార్యకలాపాలు స్తంభించాయి. దీనివల్ల ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ధర్నాలో కాపులపాలెం, ఇంజరం, పిల్లంక, కోలంక, పల్లిపాలెం, ఉప్పంగల, జార్జిపేట, నీలపల్లి, ఎదుర్లంక, గుత్తెనదీవి, జి.మూలపాలెం బ్రాంచుల పోస్టాఫీసుల సిబ్బంది పాల్గొన్నారు.



లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

గ్రామ దేవతలకు ఘనంగా లక్ష కుంకుమార్చన



యానాం: యానాం గ్రామ దేవతలు మహాలక్ష్మమ్మ, పోలేరమ్మలకు అమావాస్య సందర్భంగా సోమవారం సాయంత్రం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవార్లను దర్శించుకున్నారు.

దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసన

యానాం: దళితులపై ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు సోమవారం పాతబస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద పలువురు నిరసన తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం, దళిత యువజన సంఘం నేతలు మాట్లాడుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సంఘం నాయకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి, మోకా మోహనరావు, వడ్డి ఏడుకొండలు, దుక్కిపాటి సత్యనారాయణ, ఎడ్ల కుటుంబరావు, జగడం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న దళితులు

నిరుద్యోగులకు శిక్షణ

ఆత్రేయపురం: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్టు ఎంపీడీవో జేఏ ఝాన్సీ పేర్కొన్నారు. 19 నుంచి 28 ఏళ్లలోపు యువతీ, యువకులకు ఉచిత భోజన వసతి సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దవళేశ్వరం క్యాయర్‌బోర్డు శిక్షణ కేంద్రంలో ఈనెల 30 నుంచి కొత్త బ్యాచ్‌లకు శిక్షణ అందిస్తున్నట్టు ఆమె తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఆధార్, రేషన్‌కార్డుతో పాటు పదో తరగతి మార్కులలిస్టు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో హాజరుకావాలన్నారు. వివరాల కోసం సామర్లకోట, ధవళేశ్వరం, అమలాపురం శిక్షణ కేంద్రాల్లో సంప్రదించాలని ఆమె కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



గ్రామసభలలో 5543 మంది లబ్ధిదారుల గుర్తింపు

జేజిబాబు, గృహనిర్మాణశాఖ ఏఈ

● గ్రామసభలలో గృహనిర్మాణ పథకానికి ఎంతమంది అర్హులను గుర్తించారు?
గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకోవడానికి గతంలో 9251 మంది ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వీటిపై ఇటీవల గ్రామసభలు పెట్టి విచారణ చేయగా 5543 మంది అర్హులున్నట్లు గుర్తించాం.

● ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా ఎన్ని నిర్మాణం జరుగుతున్నాయి?
ఈ పథకం ద్వారా 2016-17లో 299, 2017-18లో 299 గృహలు మంజూరు చేశాం. దీనిలో 2016-17లో 261 ఇళ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం ద్వారా 19 ఇళ్లు మంజూరు చేశాం.

● లబ్ధిదారులకు బిల్లులకు చెల్లింపులు జరుగుతున్నాయా?
లబ్ధిదారులకు స్టేజ్‌ల ఆధారంగా బిల్లులు చెల్లింపులు చేస్తున్నాం. 2016-17లో 196 మందికి బిల్లులు చెల్లింపులు చేశాం. బిల్లులు ఆలస్యం కావడం లేదు.

● ఆలమూరు



శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం: ప్రసిద్ధి చెందిన పలు శివాలయాల్లో సోమవారం భక్తులు పోటెత్తారు. వేకువజామునే శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, వాడపల్లి, వసంతవాడ, ర్యాలి, బొబ్బర్లంక తదితర శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. శివునికి అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. వాడపల్లి వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	ఆనందో బ్రహ్మ
అక్షర-2	నక్షత్రం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి



మండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు సత్యానందరావులను సత్కరిస్తున్న కోకోనట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

కొబ్బరి ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం

కొత్తపేట: కొబ్బరిపంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మరింత ప్రోత్సాహాన్ని అందించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కాపు కల్యాణ మండపం ఆవరణలో ఉభయ గోదావరి జిల్లాల కొబ్బరి వ్యాపారుల సంఘం ఆత్మీయ సమావేశం సంఘం అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటస్వామినాయుడు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కోనసీమలో కొబ్బరిపంటకు ఎంతో ప్రాధాన్యత ఉందని, కొబ్బరి నుంచి వివిధ రకాల ఉత్పత్తులను అందించడం ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కలుగుతుందన్నారు. అనంతరంరెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు సత్యానందరావులను అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో విక్టరీ గ్రూపు అధినేత గొలుగూరి వెంకటరెడ్డి, ఉభయ గోదావరి జిల్లాల సంఘ అధ్యక్షుడు మద్దాల కొండలరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి, కంఠంశెట్టి శ్రీను, బండారు వెంకటసత్తిబాబు, మిద్దే ఆదినారాయణ, గుబ్బల మూర్తి, సలాది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



రావులపాలెంలో రెస్టారెంట్లను పరిశీలిస్తున్న సీఐ పెద్దిరాజు, సిబ్బంది

రావులపాలెం రూరల్: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సీహెచ్ విద్యాసాగర్ అన్నారు. రావులపాలెం జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి ఎనిమిది కేసులు నమోదు చేశారు. ఒక ఆటో, ఏడు బైక్‌లు సీజ్‌చేసినట్టు ఎస్ఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతోపాటు వాహనాలను కూడా సీజ్ చేస్తామని ఆయన తెలిపారు.

రెస్టారెంట్లలో మద్యం విక్రయిస్తే చర్యలు: రెస్టారెంట్లలో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ బి.పెద్దిరాజు హెచ్చరించారు. సోమవారం రావులపాలెంలోని రెస్టారెంట్లను ఎస్ఐ విద్యాసాగర్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్లలో ఏవిధమైన మద్యం విక్రయాలు సాగించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

ఆలమూరు: రాయితీపై అందించే రుణాల లబ్ధిదారుల ఎంపికకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆలమూరు ఇండియన్ బ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఎంపీడీవో నాతి బుజ్జి, బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పి.బొజ్జిరాజు, జెడ్పీటీసీ దండంగి మమత, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, నాయకులు వంటిపల్లి సతీష్, ఈదల రాంబాబు, అనుసూరి నాగరత్నం, కేతా రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, దండంగా రామారావు తదితర్లు పాల్గొన్నారు.

రేపు బీవోబీ ఇంటర్వ్యూలు: ఈనెల 24న పెదపళ్ల బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ పరిధిలోని లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించాలని ముందుగా నిర్ణయించినప్పటికీ 23కు మార్పు చేసినట్టు ఎంపీడీవో బుజ్జి తెలిపారు. బరోడా బ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులు ఈ విషయాన్ని గుర్తించి పెదపళ్ల కమ్యూనిటీ హాల్ వద్ద ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.



గ్రీవెన్స్‌కు అర్జీల వెల్లువ

ఆత్రేయపురం: అర్హతలున్నా తమకు పెన్షన్లు అందించడం లేదని పలువురు వృద్ధులు తమ గోడును వెల్లబోసుకున్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. సుమారు 8 మంది పెన్షన్లు అందించాలని అధికారులకు వినతులు అందించారు. మరో నలుగురు రేషన్‌కార్డులు అందించాలని మొరపెట్టుకున్నారు. సూపరింటెండెంట్ సుగుణ, డిప్యూటీ తహసీల్దార్ రాజు అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు.



రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు



సిండికేటు బ్యాంకులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం: 2017-18 ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు ఎంపీడీవో జేఏ ఝాన్సీ పేర్కొన్నారు. సోమవారం లొల్ల సిండికేట్ బ్యాంకులో వాడపల్లి, లొల్ల గ్రామాలకు సంబంధించి బ్యాంకులో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈనెల 23న ఎస్సీ, మైనారిటీలకు సంబంధించి ఆత్రేయపురం ఐడీబీఐ బ్యాంకులో వసంతవాడ, తాడిపూడి, ఉచ్చిలి, కట్టుంగ గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు బ్యాంకులో ఉదయం 9 గంటల నుంచి 5గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే పులిదిండి ఆంధ్రాబ్యాంకులో ఈనెల 24న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు బ్యాంకుల ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు.



టీడీపీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న బండారు సంజీవ్

ప్రజలకు అందుబాటులో ఉంటా

రావులపాలెం రూరల్: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తపేట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగు యువత మండల అధ్యక్షుడు కాసురెడ్డి ఆధ్వర్యంలో సంజీవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆయన కేకును కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, మండల పరిషత్ ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాస్, మైగాపుల గురవయ్యానాయుడు, పడాల బులికొండారెడ్డి, ఆకె మునలయ్య, సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు వెలగల శ్రీనివాసరెడ్డి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో...

కొత్తపేట: నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో బండారు సంజీవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా బండారు అభిమానులతోపాటు యువత అధికసంఖ్యలో అవిడి, కొత్తపేట తదితర ముఖ్య గ్రామాల్లో సంజీవ్‌ను ఆహ్వానించి కేక్‌లను కట్‌చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

ఉపాధ్యాయులు అవార్డుల కోసం ప్రతిపాదనలందించాలి

ఆత్రేయపురం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిభ అవార్డుల కోసం ప్రతిపాదనలందించాలని ఎంఈవో కె.వరప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకోసం ప్రతిపాదన అందించాలని కోరారు. ఆసక్తిగల ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను 26లోగా కార్యాలయంలో అందించాలని ఆయన కోరారు.

వనితా కార్డులు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్రేయపురం: ఆర్టీసీ అందిస్తున్న రాయితీలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ షేక్ షబ్బు కోరారు. సోమవారం ఆమె ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సంస్థ ఎన్నో రాయితీలను ప్రవేశపెట్టిందన్నారు. ఈనెల 22న వద్దిపర్రులో వనితాకార్డులు అందజేస్తున్నామని, ఈ సదుపాయాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు జరగాల్సిన ఇంటర్వ్యూలు 24కు వాయిదా

రాయవరం: సంక్షేమ పథకాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, క్రిస్టియన్, మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం రాయవరం మండలం అభ్యర్థులకు ఈ నెల 22న బ్యాంక్ ఆఫ్‌బరోడా చెల్లూరుశాఖలో జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా పడినట్టు ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్‌మూర్తి తెలిపారు. సోమవారం రాయవరంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ సమ్మె కారణంగా ఆ ఇంటర్వ్యూలు ఈనెల 24కు వాయిదాపడినట్టు చెప్పారు. బ్యాంక్ ఆఫ్ బరోడా చెల్లూరు ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు గురువారం ఉదయం 11కు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

సీజనల్ వ్యాధులతో జనం బేజారు



క్యూ కట్టిన రోగులు

మండపేట: ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఆహారపు అలవాట్లు కూడా వ్యాధులకు కారణమని వైద్యులు చెబుతున్నారు. చాలా మంది ప్రైవేట్ ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. విపరీతమైన జ్వరం, తలనొప్పి, వాంతులు, ఒంటినొప్పులు, దగ్గుతో బాధపడుతున్నారు. సగటు మనిషి సంపాదన సగం మందులకే ఖర్చవుతోంది. పరీక్షల పేరిట వేలకు వేలు చెల్లించాల్సి వస్తోందని పలువురు మదనపడుతున్నారు.

వాతవరణం మార్పు వల్ల సీజనల్ వ్యాధులు

మండపేట సీహెచ్‌సీ వైద్యులు ప్రసాద్

వాతావరణంలో మార్పు కారణంగా సీజనల్ వ్యాధులు వసున్నాయి. భూగర్భజలాల కలుషితం, బయటి ఆహార పదార్థాల వల్ల వ్యాధులు వస్తున్నాయి. ఎక్కువ మంది వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం టైఫాయిడ్, పచ్చకామెర్లతో బాధ పడేవారు ఎక్కువగా ఉన్నారు. మండపేట ప్రభుత్వాసుపత్రికి 300 మంది వరకు రోగులు వస్తున్నారు. కాచి చల్లార్చిన నీళ్లను తాగడంతోపాటు కలుషిత ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలి.



జ్వరంతో బాధపడుతున్న బాలుడు



మందులు అందజేస్తున్న సర్పంచ్ రాజ్యలక్ష్మి

హోమియో వైద్య శిబిరంలో 185 మందికి పరీక్షలు

రాయవరం: మండలంలోని సోమేశ్వరం సతీష్ ఆర్గనైజేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం హోమియోవైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ వై.రాజ్యలక్ష్మి ప్రారంభించారు. రాజమహేంద్రవరం అల్లు రామలింగయ్య హోమియో వైద్యశాల వైద్యులు పి.గాయత్రి, ఎం.నీలిమ రోగులను పరీక్షించారు. అనంతరం సర్పంచ్ రోగులకు మందులను అందజేశారు. సోమేశ్వరం, రాయవరం పరిసర గ్రామాలకు చెందిన 185 మంది వైద్యసేవలు పొందినట్టు ట్రస్టు అధ్యక్షుడు పరమహంస తెలిపారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో లత, శాకా రామలింగేశ్వరరావు, మోర్త సత్తిపండు, అబ్బిరెడ్డి వెంకటరమణ, యండమూరి వెంకటరమణ, మన్ని సోమరాజు పాల్గొన్నారు.

మండపేట సీహెచ్ సీ పిల్లల వైద్యురాలిగా హేమలత

మండపేట: మండపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు పిల్లల వైద్యురాలిని ప్రభుత్వం నియమించింది. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో పిల్లల వైద్యురాలు యర్రంశెట్టి హేమలత మండపేటకు బదిలీపై వచ్చారు. శనివారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు చిన్నపిల్లల వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. వైద్యురాలి నియామకంతో అ ఇబ్బంది తొలగినట్టైంది. సోమవారం డాక్టర్ హేమలత మాట్లాడూతూ ప్రజలకు అందుబాటులో ఉండి చిన్నారులకు మెరుగైన వైద్య సేవలందిస్తానని చెప్పారు.

మట్టి వినాయకులు రెడీ



కపిలేశ్వరపురం: మండలంలోని అంగర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సోమవారం వినాయకుని మట్టి ప్రతిమలను తయారుచేశారు. హెచ్‌ఎం కె. ఆనందరావు మాట్లాడుతూ మట్టి విగ్రహాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం గ్రామంలో ర్యా లీ నిర్వహించి మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

'మంత్రి ఆదినారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి'



కపిలేశ్వరపురం: దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ అన్నారు. సోమవారం మండలంలోని టేకిలో అంబేద్కర్ యువజన సంఘం, జయభీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనంలో ఆయన మాట్లాడారు. దళితుల పట్ల చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండించారు. దళితులపై మంత్రి చేసిన వాఖ్యలపై కనీసం స్పందించని సీఎం నంద్యాల, కాకినాడలో జరుగుతున్న ఎన్నికల్లో దళితుల ఓట్లు ఎలా అడుగుతారన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి మంత్రిపై చర్యలు తీసుకోకపోతే దళితులంతా టీడీపీకి వ్యతిరేకంగా ఓటువేయాలని రాజేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొల్లాపు వేణు, కోటి చంద్రశేఖర్, ఎస్. రాకేష్, బడుగు కృపావరం, దాసి అంబేద్కర్, వార శ్రీనివాస్, కె. జోగయ్య, పుష్పరాజ్, జి. నగేష్‌బాబు, టి. సుందరం, ఎం. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ధ్యానంపై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

కపిలేశ్వరపురం: ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని నిడదవోలుకు చెందిన ధ్యాన శిక్షకులు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పడమరఖండ్రిక ఉయ్యాల - జంపాల క్షేత్రం సమీపంలోని కణ్వమహర్షి ధ్యాన మందిరంలో సోమవారం నిర్వహించిన ద్యాన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ధ్యాన సాధన చేయడం ద్వారా ఆరోగ్యపరంగా ఉత్తమ ఫలితాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల ధ్యాన శిక్షకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కోన సత్యనారాయణ

'మట్టి గణపతినే వాడించండి'

మండపేట: వినాయక పందిళ్లలో మట్టి వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కోన సత్యనారాయణ తహసీల్దార్ మేకా వెంకటేశ్వర్లును కోరారు. సోమవారం మండపేట తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో కోనా వినతి పత్రం అందించారు. పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిషేధించాలన్నారు. మట్టి వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండపేట కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి ఉన్నారు.

ప్రజావాణికి మూడు అర్జీలు

రాయవరం: రాయవరం తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మూడు అర్జీలు అంది నట్టు డిప్యూటీ తహసీల్దారు తుమ్మల దుర్గాప్రసాద్ తెలిపారు. వృద్ధాప్య ఒకటి, వితంతు పింఛన్ కోసం ఒకటి, కొత్తరేషన్ కార్డు మంజూరు కోరుతూ మూడు అర్జీలు అందినట్టు చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దారు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్‌మూర్తి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో ఎనిమిది..

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎనిమిది దరఖాస్తులు అందినట్టు తహసీల్దార్ కేపీ నరసింహులు తెలిపారు. నేలటూరు, టేకి, కోరుమిల్లి నుంచి పింఛన్ల కోసం ఒక్కొక్క దరఖాస్తు చొప్పున మూడు దరఖాస్తులు, ఉపాధిహామీ పథకానికి సంబంధించి ఒకటి, రెవెన్యూకు ఒకటి, కపిలేశ్వరపురం పంచాయతీకి సంబంధించి ఒకటి దరఖాస్తులు అందాయన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజినీదేవి, వివిధ గ్రామాల వీఆర్‌వోలు, అధికారులు పాల్గొన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

కపిలేశ్వరపురం: మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. టేకి ఆంధ్రాబ్యాంకులో మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ ఆధ్వర్యంలో మేనేజర్ పి. రవి సమక్షంలో 286 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ కె. రామకృష్ణ, మండలపరిషత్ సీనియన్ అసిస్టెంట్ వి.త్యారాజు, బ్యాంకు సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

నేడు జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, కాపు కార్పొరేషన్లకు సంబంధించి మంగళవారం కపిల్వేరపురం ఆంధ్రాబ్యాంక్, అంగర స్టేట్ బ్యాంకుల్లో జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదాపడినట్టు మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం బ్యాంకుల బంద్ కారణంగా ఇంటర్వ్యూ లు రద్దు చేశామన్నారు. 22న కపిలేశ్వరపురం ఆంధ్రా బ్యాంకులో నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను 23వ తేదీ మధ్యాహ్నం 2కు, అంగర స్టేట్‌బ్యాంకులో నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతాయన్నారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ దరఖాస్తు జిరాక్స్‌తోపాటు ఆధార్, రేషన్, కుల ధ్రువీకరణ, తదితర ధ్రువపత్రాల జిరాక్స్‌లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు.

కాకినాడ ఎన్నికల ప్రచారంలో మండపేట నేతలు

మండపేట: కాకినాడ కార్పొరేషన్ మూడు వార్డుల ఎన్ని కల ప్రచార బాధ్యతలను మండపేట ప్రజాప్రతినిధులకు టీడీపీ అధిష్టానం అప్పగించింది. 21, 43, 45 వార్డుల టీడీపీ అభ్యర్థుల విజయానికి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ నాయకులు, అనుచరగణంతో కలిసి ప్రచారం చేస్తున్నారు. వార్డులలో పర్యటిస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ ఎన్నికలలో టీడీపీ విజ యం తథ్యమన్నారు. తమకు అప్పగించిన వార్డులో టీడీపీపట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. ఆయా వార్డుల్లో టీడీపీ పథకాలను వివరించి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, చైర్మన్ చుండ్రు

● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

'పంటల బీమా సమయాన్ని పొడిగించాలి'

తాళ్లరేవు: పంటల బీమా సమయాన్ని పొడిగించాలని సోమవారం రైతు సంఘం నాయకుడు వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. వ్యవసాయపనుల్లోపడి రైతులు బీమా సమయాన్ని పట్టించుకోలేకపోయారన్నారు. మరో 10 రోజులు పంటబీమా సమయాన్ని ప్రభుత్వం పొడిగిస్తే రైతులందరూ బీమా సౌకర్యాన్ని పొందేందుకు వీలుంటుందన్నారు. ప్రభుత్వం స్పందించి సమయాన్ని పొడిగించాలన్నారు.

ముమ్మిడివరంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానం

ముమ్మిడివరం: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురుగునీరు రోడ్డుపైకి వచ్చిచేరి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. నివాస గృహాల్లోని వాడకపు, వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్లపక్కన నిల్వ ఉండి దుర్గంధం వెలువడుతోంది. నగర పంచాయతీ పరిధిలో 20 వార్డుల్లో సుమారు 25వేల మంది జనాభా ఉన్నారు. దీనికి సంబంధించి సుమారు 20 కి.మీ. మేర డ్రైనేజీ సౌకర్యం కల్పించాల్సి ఉంది. ప్రధాన పట్టణంలో ఎనిమిది కి.మీ. మేర డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి. నగర పంచాయతీ కాక ముందు ప్రధాన పట్టణంలో రెండు కి.మీ. మేర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసినా ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల పట్టణంలో సుమారు రెండు కి.మీ.మేర డ్రైనేజీ నిర్మించారు. అనుసంధానంగా ప్రధాన డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడి నీరు అక్కడే నిలబడిపోతోంది. సిమెంట్ రోడ్లు వేస్తున్నా పక్కనే డ్రైనేజీ నిర్మించడంలేదు. పట్టణంలో గొల్లల వీధి, గంటావారివీధి, టెలిఫోన్ ఎక్స్ఛేంజి వీధి, జీఎంసీ బాలయోగికాలనీ, సాయినగర్, పాత పోస్టాఫీసువీధి, బళ్లగేటు, మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా ఉంది. తిల్లమ్మ చెరువుగట్టు ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణం చేసినా విద్యుత్‌స్తంభాలు తొలగించకపోవడంతో వినియోగంలోకి రాలేదు. మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెలువడడంతో పందులు పరిసరాలను కలుషితం చేస్తున్నాయి. దోమల బెడద కూడా తీవ్రంగా ఉంది. పట్టణంలో ఐదు కి.మీ.మేర డ్రైనేజీ నిర్మాణానికి రూ.3.65 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. నగర పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి'

ముమ్మిడివరం: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అమలాపురం డివిజన్ కార్యదర్శి శీలం లంకేశ్వరరావు డిమాండ్ చేశారు. ముమ్మిడివరంలో సోమవారం జరిగిన అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వె ల్ఫేర్ అసోసియేషన్ సమావేశానికి లంకేశ్వరుడు అధ్యక్షత వహించారు. అగ్రిగోల్డ్ బాధితుల పోరాట ఫలితంగా 2017 జనవరి 4 నుంచి నేటి వరకు ఆత్మహత్యలు, అసహజమరణాలకు గురైన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి నాలుగు నెలలైనా ఇప్పటికీ ఒక్క కుటుంబానికి కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించిన దాఖలాలు లేవన్నారు. 120 రోజుల్లో డిపాజిట్లు తిరిగి చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినా ఇప్పటికీ ఆ హామీని అమలుచేయలేదన్నారు. హైకోర్టు ఆధ్వర్యంలో ఈ-పోర్టల్ ద్వారా జరిగే ఆక్షన్‌లను కంపెనీ కుతంత్రాలతో వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ సమస్య తీవ్రతను ప్రభుత్వానికి, ధర్మాసనానికి తెలియజేసేందుకు చేపట్టిన అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యబస్సుయాత్రకు బాధితులంతా భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ చైతన్యయాత్ర ఈనెల 23న కాకినాడ నుంచి యానాం మీదుగా ముమ్మిడివరం చేరుకుంటుందన్నారు. యాత్రకు స్వాగతం పలికేందుకు ఏజెంట్లు, కస్టమర్లు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శీలం వెంకటేష్, కాండ్రేగుల సత్యనారాయణ, అల్లూరి వెంకటపతిరాజు, ఏజెంట్లు సుంకర వెంకటేశ్వరరావు, బొక్కా ధర్మారావు, వాసంశెట్టి రామకృష్ణారావు, మేడిశెట్టి రాధాకుమారి, పమ్మన వెంకటరమణ, కొప్పిశెట్టి సూర్యనారాయణ, గోవిందరమణ, రెడ్డి త్రిమూర్తులు, రాయుడు దుర్గారావు, నక్కా రాంబాబు, సానబోయిన మనోహర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి: సత్యసీతారామ శర్మ



మాట్లాడుతున్న ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం అధ్యక్షుడు యనమండ్ర

ఐ.పోలవరం: సమాజానికి మంచికోరే బ్రాహ్మణులు రాజకీయంగా ఎదిగి ప్రజాసేవ చేయాలని ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామశర్మ పిలుపునిచ్చారు. కొమరగిరిలో నాగాభట్ల ఫణి అధ్యక్షతన సోమవారం జరిగిన వేద వైష్ణవి బ్రాహ్మణ సేవా సం ఘం ప్రథమ వార్షికోత్సవంలో యనమండ్ర ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ప్రజాశ్రేయస్సు కోరేవారు బ్రాహ్మణులని, వారు కూడా రాజకీయంగా ఎదగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బ్రాహ్మణ సంఘాల సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ముమ్మిడివరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగాభట్ల రవిప్రసాద్‌శర్మ మా ట్లాడుతూ సీఎం చంద్రబాబు బ్రాహ్మణ పక్షపాతని కొనియాడారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆ సామాజికవర్గానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు నాగాభట్ల వేణుగోపాలం దంపతులు, అర్చకులు ఖండవిల్లి సీతారామాచార్యులు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో పి.గోపి, ఆకెళ్ల సుబ్రహ్మణ్యశర్మ, పి.పవన్, గాదె శ్యామలరావు, ఎన్.ఏడుకొండలు, భీమశంకరం, వాయునందన, స్థానిక బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బాలుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న వడ్డి గౌతమ్

ఆ కుటుంబాన్ని ఆదుకోండి!

ఐ.పోలవరం: అనారోగ్యం ఆ కుటుంబానికి శాపంగా మారింది. పక్షవాతంతో తండ్రి మంచం పట్టగా, కన్న కుమారుడికి రెండు కిడ్నీలు పాడై అనారోగ్యానికి గురయ్యాడు. ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి పంచాయతీ పరిధి రెడ్డివారితోటకు చెందిన నల్లా వెంకటేశ్వరరావు కుటుంబ పరిస్థితి ఇది. పదేళ్ల క్రితం వెంకటేశ్వరరావుకు పక్షవాతం రావడంతో మంచం పట్టాడు. ఆ తర్వాత 16ఏళ్ల కుమారుడు శ్రీనుకు రెండు కిడ్నీలు పాడైపోవడంతో వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబం ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఇప్పటికే లక్షలు ఖర్చుపెట్టి ఆసుపత్రుల చుట్టూ తిరిగినా నయంకాకపోవడంతో ఆ కుటుంబసభ్యులు పడుతున్న బాధ వర్ణనాతీతం. దాతలు స్పందించి ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. టి.కొత్తపల్లికి చెందిన విజయచైత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు వడ్డి గౌతమ్ సోమవారం ఆ కుటుంబానికి రూ.3వేలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.



పి.లక్ష్మీవాడ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులకు సన్మానం

కాట్రేనికోన: విద్యార్థుల హృదయాలను హత్తుకునే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధనచేసి తల్లిదండ్రులు, సమాజం మన్ననలు పొందాలని ఎంఈవో చిక్కం వీరవెంకటసత్యప్రసాద్ అన్నారు. సోమవారం పి.లక్ష్మీవాడ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నూతన వస్త్రాలు బహూకరించారు. సన్మానం అందుకున్న ఉపాధ్యాయులలో పీఎస్‌వీ ప్రసాద్, ఓదూరి శ్రీనివాసరావు, జి.వెంకటకుమార్, కె.సునీతాదేవి, జె.గౌరి, డి.సరస్వతి ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఈవో ప్రసాద్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి సత్యవతి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఏవీవీ సత్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్టూడెంట్ స్పెషల్ బస్సును నడపాలి

గ్రీవెన్స్‌లో విద్యార్థుల వినతి

కాట్రేనికోన: అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ స్టూడెం ట్ స్పెషల్ బస్సును క్రమం తప్పకుండా నడపాలని పలువురు విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కాట్రేనికోనలో జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో అధికారులకు వినతిపత్రం అందించా రు. మండలంలోని 16 పంచాయతీల నుంచి ప్రతిరోజూ అమలాపురంలో గల వివిధ కళాశాలలకు విద్యను అభ్యసించడానికి అధికసంఖ్యలో విద్యార్థులు వెళుతున్నారన్నారు. ప్రతి నెలా తప్పనిసరిగా బస్సు పాస్ డబ్బులు చెల్లించి తీసుకుంటున్నామన్నారు. ఇటీవల స్టూడెంట్స్ స్పెషల్ బస్సును ప్రతిరోజు నడపడం లేని కారణంగా ఆటోలను ఆశ్రయించి అమలాపురం వెళుతున్నామన్నారు. అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తమ సమస్యలను గ్రీవెన్స్ అధికారులు తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ఎం.జయశ్రీచరణ్, పి.ఉదయ్, జీవీ భార్గవ, ఏవీఎస్ శ్రీహరి, పీఎల్‌డీ ప్రసాద్, జీజే రమణ, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

కొవ్వొత్తులతో కాపుల నిరసన

ముమ్మిడివరం: కాపు రిజర్వేషన్ సాధనకు ఉద్యమిస్తున్న ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా ముమ్మిడివరం సీహెచ్ గున్నేపల్లిలో కాపులు సోమవారం రాత్రి మోకాళ్లపై నిలబడి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన కాపు నాయకులు గొలకోటి వెంకటేశ్వరరావు, గొలకోటి సాయిబాబు, గాలిదేవర లక్ష్మణరావు, గొలకోటి ఆంజనేయులు, వెన్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాపునాయకులు, చిన్నారులు గున్నేపల్లి సెంటర్‌లో మోకాళ్లపై నిలబడి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ముద్రగడపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని, కాపులకు రాష్ట్రంలో స్వేచ్ఛ కల్పించాలని, ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న కాపులు

తోటపేటలో 'సిమెంట్ రోడ్డు'



తాళ్లరేవు: పోలేకుర్రు పంచాయతీ తోటపేటలో జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి రూ.6 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని సోమవారం సర్పంచ్ మొండి హరి చిన్నారావు ప్రారంభించారు. ఎస్సీపేటలో సిమెంట్ రోడ్డు నిర్మాణంతో గ్రామస్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మికు కృతజ్ఞతలను తెలిపారు. పంచాయతీరాజ్ జెఈ సూర్యనారాయణ పర్యవేక్షణలో కాంట్రాక్టరు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్

పెద్దాపురం రూరల్: స్థానిక ఎమ్మార్సీ భవనంలో మండల పరిధిలోని స్కూల్‌కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్‌ను సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు బోధన పద్ధతులు అలాగే తీసుకోవాల్సిన విషయాలపై వారికి తెలియచేశారు. ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు, బోధనాపరమైన మెలకువలు మొదలయిన విషయాలను ఈ టెలికాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో జీవీఆర్ దుర్గాప్రసాద్ స్కూల్ కాంప్లెక్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

డివిజన్‌లో 90 శాతం వరినాట్లు పూర్తి

ఏడీఏ రత్నప్రశాంతి

పెద్దాపురం రూరల్: పెద్దాపురం వ్యవసాయ డివిజన్‌లో సుమారు 90 శాతం వరినాట్లు పూర్తయినట్లు ఏడీఏ ఎం.రత్నప్రశాంతి తెలిపారు. కిర్లంపూడి మండలంలో కొంతమేర తగ్గినా పెద్దాపురం, రంగంపేట మండలాల్లో దాదాపు వరినాట్లు పూర్తయినట్లు ఆమె తెలిపారు. రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన సూచనలు సలహాలు సస్యరక్షణ చర్యలను తెలియచేసేందుకు త్వరలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పంట పొలాల్లో రైతులకు అవసరం మేరకు రైతురథాలను సైతం సబ్సిడీపై రైతులకు అందచేయనున్నట్లు ఆమె తెలిపారు. త్వరలోనే రైతులకు వీటిని అందచేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

నేడు 'ఎమ్మార్'లో జాబ్‌మేళా

పెద్దాపురం: స్థానిక మహారాణి కాలేజీలో మంగళవారం ఉదయం 10గంటలకు కాకినాడ వికాస సంస్థ ద్వారా పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వికాస సంస్థ పత్రికల వారికి తెలియజేసింది. దీనికి 10వతరగతి, బీటెక్, డిప్లమో, కంప్యూటర్ రంగంలో నైపుణ్య గల అభ్యర్థులు, ఎంబీఏ కోర్సులు పూర్తిచేసిన వారు హాజరుకావచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ విద్య, ఉత్తీర్ణత, బయోడేటా సర్టిఫికెట్లతో ఎమ్మార్ కాలేజీకి హాజరుకావాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8790952727, 9494662925 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

సామర్లకోట: కేంద్రమంత్రి విజయ్ సంప్లా రాజ్యసభలో ఎస్సీ కుల వర్గీకరణపై మాదిగలకు అన్యాయం చేసే రీతిలో వ్యాఖ్యానించడం ఎంత మాత్రం సరికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేపూడి శ్యాంబాబు పేర్కొన్నారు. సామర్లకోటలో సోమవారం ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. ఉషామెహ్రా కమిషన్ రాజ్యాంగ సవరణచేసి వర్గీకరించడం సామాజిక న్యాయమని గత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సమావేశంలో మండపల్లి సత్యనారాయణ, కుందేటి వెంకటరమణ, జుత్తుక బాబూరావు, ముప్పిడి వెంకటలక్ష్మి, పాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఆనందోబ్రహ్మ
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

తహసీల్దార్ గోగుల వరహాలయ్య



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వరహాలయ్య

పెద్దాపురం రూరల్: ప్రభుత్వ గృహ నిర్మాణాలను అందరి సమన్వయంతో వేగవంతం చేయాలని తహసీల్దార్ గోగులు వరహాలయ్య పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్‌టీఆర్ హౌసింగ్ పథకంపై పంచాయతీ, రెవెన్యూ, ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సోమవారం మాట్లాడారు. కలెక్టర్, ఆర్డీవో ఆదేశాల మేరకు అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహాలను మంజూరు చేయాలని సూచించారు. అలాగే క్షేత్ర స్థాయి ఈ పథకం అందరికీ అందేలా అందరి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రతీ ఒక్క లబ్ధిదారుడికి పథకం ఆవశ్యకతపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి తేడాలు తలెత్తకూడదని సూచించారు. అనంతరం హౌసింగ్ డీఈ ఈ.నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అలాగే గృహ నిర్మాణాలను వేగవంతంగా ప్రారంభించాలని అలాగే సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సీహెచ్ శ్రీరామచంద్రమూర్తి, ఈవోపీఆర్డీ కరక హిమమహేశ్వరి, ఏపీవో రాయి ప్రభాకరరావు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు అర్జీలు

పెద్దాపురం: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణికి ఏడు దరఖాస్తు వచ్చాయి. ఇందులో పత్తిపాడు మండలం బురదకోట గ్రామానికి చెందిన ఎం.వెంకటలక్ష్మి కొండరెడ్డి కుల ధ్రువీకరణ పత్రం కావాలని, గండేపల్లికి మండలం సూరంపాలెనికి చందిన వీఆర్వో మరణించిన స్థానంలో అతని మనవడికి సదరు పోస్టు ఇప్పించమని, తునికి చెందిన ఎ.గంగానాయుడు రేషన్ కార్డును సరిచేసి ఇప్పించాలని, ఎన్.సూర్యనారాయణ హౌస్ సైట్ ఇప్పించాలని, ఎండోమెంట్ శాఖవారు తొండంగి మండలం శృంగవృక్షంసత్రం భూమిని ట్యాంక్ ఎక్విటేషన్ చేసిన వివరాలు ఇప్పించాలని, రౌతులపూడి మండలంలో ఖనిజ సంపదను అక్రమ తరలించేవారి నుంచి కాపాడాలని, 35 కిలోల రేషన్ ఇప్పించాలని మరొకరి నుంచి అర్జీలు వచ్చాయని ఆర్డీవో తెలియజేశారు. వీటిని పరిష్కారం నిమిత్తం ఆయా శాఖలకు పంపించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏవో విద్యాసాగర్‌రావు అధికారులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

సామర్లకోట: సామర్లకోట-కాకినాడ రోడ్డులో లాకుల సమీపాన గుర్తు తెలియని వాహనం అతివేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో భార్య బద్దిల చక్రమ్మ(60) అక్కడిక్కడే మృతి చెందగా భర్త నాగరాజు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. సోమవారం ఉదయం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఈ భార్యభర్తలిద్దరూ శ్రావణమాస చివరి సోమవారం కావడంతో సామర్లకోట కుమారారామ భీమేశ్వరాలయంలో పూజలు చేసుకొనేందుకు వారు వస్తుండగా కేవలం కొద్ది నిముషాల్లో ఆలయానికి చేరుకొంటారనగా వెనుక నుంచి లారీ వేగంగా ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. సమాచారం తెలుసుకొన్న సామర్లకోట పోలీసులు సంఘటనాస్థలికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. ప్రమాదానికి కారణమై ఆగకుండా వెళ్లిపోయిన లారీ ఆచూకీ నిమిత్తం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పెద్దాపురం తరలించి కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిరు వ్యాపారులకు హోంమంత్రి రాజప్ప భరోసా



సమస్య ఆలకిస్తున్న ఉపముఖ్యమంత్రి రాజప్ప

సామర్లకోట: సామర్లకోట స్టేషన్ సెంటర్‌లో రోడ్డు వెంబడి చిరు వ్యాపారాలు చేసుకునే 20మంది వ్యాపారులను సత్వరం ఖాళీ చేయాలన్న అంశంపై హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప వ్యాపారులకు భరోసా కల్పించారు. ఈమేరకు వ్యాపారులందరూ హోంమంత్రి రాజప్పను సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం కలసి విన్నవించారు. సుదీర్ఘకాలంగా ఈ స్థలాల్లో ట్రాఫిక్‌కు ఏ మాత్రం అవరోధం లేకుండా 20కుటుంబాలు ప్రత్యక్షంగానూ మరో 40కుటుంబాలు పరోక్షంగానూ వ్యాపారాలు సాగించుకొంటూ జీవనం సాగిస్తున్నందున రైల్వే అధికారులు తమను తొలగి పోవాలని నోటీసులు జారీ చేయడం తమకు ఉపాధి పూర్తిగా గండిపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై హోంమంత్రి జోక్యం చేసుకొని తమ జీవనానికి ఎటువంటి అవరోధాలు లేకుండా సానుకూల రీతిలో చర్యలు తీసుకొనేలా హోంమంత్రి కృషి చేయాలని వ్యాపారులు విన్నవించారు. దీనిపై స్పందించిన హోంమంత్రి రాజప్ప మాట్లాడుతూ రైల్వే స్థలాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ఎంపీ తోట నరసింహం దృష్టికి తీసుకెళ్లి వ్యాపారులకు నష్టంలేని రీతిలో చర్యలు తీసుకొంటామని భరోసా కల్పించారు. ఈసందర్భంగా వ్యాపారులు బండారి శ్రీను, దాట్ల రవిప్రసాద్, రమణ, మేడిశెట్టి బుజ్జి, నాగం రాంబాబు, కోరా శ్రీను, గొల్లపల్లి బాబి, అత్తిలి రముబాబు, శెట్టిబత్తుల దొరబాబు, అత్తిలి శ్రీను, కోరా వీర్రాజు, జీలకర్ర బాబూరావు, పత్తి రమణ దాట్ల రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విస్తరణ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీపీసీఆర్ఐ డైరెక్టర్ చౌడప్ప

సామర్లకోట: సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రం ఆవరణలో సువిశాలమైన 50ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని కోకోనట్ ప్లాంటేషన్, క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(సీపీసీఆర్ఐ) డైరెక్టర్ డాక్టర్ చౌడప్ప జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ జె.రాధాకృష్ణమూర్తిలు సోమవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ సీపీసీఆర్ఐ ఆధ్వర్యంలో టిష్యూకల్చర్ పద్ధతిన కొబ్బరి మొక్కల పరిశోధనా కేంద్రం ఇక్కడ ఏర్పాటుచేసే నిమిత్తం ఇప్పటికే సీపీసీఆర్ఐ శాస్త్రవేత్తలు ఒకదఫా పరిశీలించిన విషయం విదితమే. ఈకార్యక్రమంలో ఏపీఎంఐపీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్బారావు, తహసీల్దార్ ఎల్.శివకుమార్, ఆర్ఐ విశ్వనాథన్, ఈటీసీ ప్రిన్సిపాల్ కైలాష్‌గిరీశ్వర్ తదితర వీఆర్వోలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

పెద్దాపురం: స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూలులో సోమవారం భారత సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమాన్ని స్కూలు హెడ్‌మాస్టర్ కె.హేమలత ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటే పనిలో భాగస్వాములై పర్యావరణాన్ని పరిరక్షించడంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వాసంసెట్టి గంగ, ఎన్.నూకరాజు, ఆనెం వీరభద్రరావు, టి.త్రిమూర్తులు, భారత సేవాసంఘం సభ్యులు సీహెచ్ సత్యనారాయణ, ఎల్.సత్యనారాయణ, యు.రాంబాబు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించండి

పీహెచ్‌సీ వైద్యాధికారిణి ధనలక్ష్మి

పెద్దాపురం రూరల్: చిన్నారులకు తల్లిదండ్రులు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని కాండ్రకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సీహెచ్ ధనలక్ష్మి కోరారు.మండల పరిధిలోని ఆర్‌బీపట్నం ఆర్‌బీ కొత్తూరు, సీబీదేవం గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తొమ్మిది నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఆమె సూచించారు. ఏకారణంతోనైనా ఎవరైనా వ్యాక్సిన్ చిన్నారులకు వేయించకపోతే సమీపంలో సబ్‌సెంటర్‌కి తీసుకువచ్చి వేయించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో ఎం.ఏలియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డిజిటల్ సామగ్రి అందచేత

పెద్దాపురం రూరల్: మండలంలోని కట్టమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వైభవ్ జువెలరీస్ సంస్థ డిజిటల్ సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శంకర్‌నారాయణకు సోమవారం అందచేశారు. ఈమేరకు సంస్థ మేనేజర్ రాజేంద్ర వాటిని హెచ్‌ఎంకు అందచేశారు. పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహణకు సంబంధించి వీటిని పాఠశాలకు అందచేశామని సంస్థ మేనేజర్ తెలిపారు. అనంతరం హెచ్‌ఎం శంకర్‌నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ సహాయ సహకారాలను అందచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శాస్త్రి, గణేష్, చిన్నిబాబు, వరసాధనం తదితరులు పాల్గొన్నారు.

రైతు అభివృద్ధి సంస్థతో రైతులకు మేలు

సామర్లకోట: రైతులు సంఘటితంగా యాంత్రీకరణ సామగ్రి కొనుగోలు చేసేందుకు తయారుచేసిన వ్యవసాయ ఉత్పత్తులను సంఘటితంగా విక్రయించేందుకు రైతు అభివృద్ధి సంస్థ ఎంతగానో దోహదపడుతుందని ఎంఐఆర్‌డీ రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ దివాకర్ పేర్కొన్నారు. సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం ఆవరణలో రైతు ఉత్పత్తి సంస్థపై రాష్ట్రంలోని 13జిల్లాల ఎన్జీవోలు, రైతు సంఘ గ్రూపులకు 3రోజుల శిక్షణ తరగతులు సోమవారం విస్తరణ శిక్షణ కేంద్రం ఆవరణలో ప్రారంభించారు. ఈటీసీ ప్రిన్సిపాల్ కైలాస్ గిరీశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సలహాదారుడు దివాకర్ మాట్లాడుతూ ఒక్కోసమయంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించనప్పుడు నిల్వ చేసేందుకు శీతలీకరణ గోదాములు తదితర అంశాలపై రైతులకు చైతన్యం ఏర్పరచాలని కోరారు. సమావేశంలో ఈటీసీ కోర్సు కోఆర్డినేటర్ రాంబాబు, నాబార్డు ఏజీఎం తదితర శిక్షణార్థులు పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో విశేష పూజలు

సామర్లకోట: సామర్లకోట మండలం, కుమారారామ భీమేశ్వరాలయంలో శ్రావణ మాసం చివరి సోమవారం అమావాస్య సూర్యగ్రహణం నాలుగు సుభాలు ఒకే రోజున కలసి రావడంతో సోమవారం భీమేశ్వరస్వామికి విశేష అభిషేక పూజలు బాలాత్రిపుర సుందరి అమ్మవారికి విశేష కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. పూజలు అనంతరం పలువురి దాతల సౌజన్యంతో పులిహోర ప్రసాద వితరణ అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు నిర్వహించారు.

వేట్లపాలెంలో రుణ మేళా

సామర్లకోట: సామర్లకోట మండలపరిధిలో ఎస్సీ, బీసీ కాపు, మైనార్టీ కార్పొరేషన్‌లలో రుణ పథకాలను మంజూరు చేసేందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక వేట్లపాలెం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, ఎంపీపీ గొడత మార్త మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేట్లపాలెం ఎస్‌బీఐ మేనేజర్ తదితర సిబ్బంది వివిధ పథకాలకు రుణాలకు నమోదుచేసిన దరఖాస్తుదారుల సర్టిఫికెట్లను పరిశీలించారు.



'బీసీ సంఘాలన్నీ సమైక్యంగా ఉండాలి'

పి.గన్నవరం రూరల్: బీసీ సంఘాలన్నీ సమైక్యంగా ఉండి హక్కులకోసం పోరాడాలని బీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు అన్నారు. పి.గన్నవరం నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘ సమావేశం సోమవారం జరిగింది. సమావేశానికి అధ్యక్షుడు కడలి శివరామకృష్ణ అధ్యక్షత వహించగా సూర్యచంద్రరావు పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సంఘసభ్యులు సంఘ బలోపేతానికి కృషిచేయాలన్నారు. అనంతరం నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షుడిగా యాండ్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అంకాని సత్తిబాబు, సమాచార కార్యదర్శిగా కడలి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో అంగాడి లక్ష్మీనారాయణ, విల్లా విక్రరావు, కుడుపూడి చిన్నా, పెమ్మాడి మారుతి, కొల్లు రాంబాబు, దూనబోయిన రవిచంద్ర, పెచ్చెట్టి ఈశ్వరరావు, పెమ్మాడి సత్యనారాయణ, కె.వెంకటరావు, కడలి వెంకటస్వామి, కడలి శ్రీనివాస్, సీహెచ్ ఆదినారాయణ పాల్గొన్నారు.

'భారీ వృక్షాలను తొలగించాలి'

అంబాజీపేట: మాచవరం పంచాయతీపరిధిలోని కొర్లపాటివారిపాలెంలో ఉన్న భారీ వృక్షాలను తొలగించాలని స్థానికులు గ్రీవెన్స్ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో తహసీల్దార్ ఎ.శ్రీనివాస్‌కు అర్జీని ఇచ్చారు. వెలుగు, హౌసింగ్ కార్యాలయం ఎదురుగా ఎన్నో నుంచి ఉన్న భారీ వృక్షాలు కూలిపోయేటట్టు ఉన్నాయని అన్నారు. ఎప్పుడు ఎవరిపై పడుతాయోనన్న భయంతో ఉన్నామని స్థానికులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. భారీ వృక్షాలను తక్షణం తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మాచవరం కార్యదర్శి ఎస్.శర్మకు వినతిపత్రాన్ని అందించారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం



అయినవిల్లి: వీరవల్లిపాలెంలో లీజర్ రైట్ ఐ కేర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు శిబిరాన్ని ప్రారంభించారు. రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన రోగులకు అంబాజీపేట ఆసుపత్రిలో వైద్యనిపుణులతో అత్యాధునిక పద్ధతిలో ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామాధ్య క్షుడు మేడిశెట్టి సత్తిబాబు, మేడిశెట్టి అంజిబాబు, దామిశెట్టి రామకృష్ణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



మామిడికుదురు: ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ప్రధానోపాధ్యాయుడు జి.నాగప్రసాద్ అన్నారు. ఈదరాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందించి బదిలీపై వెళ్తున్న నలుగురు అధ్యాపకులకు సన్మాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అధ్యాపకులుగా వారు స్కూలులో విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ యర్రంశెట్టి తాత బుజ్జి, యెరుబండి కన్నబాబు, సాధనాల సుబ్బారావు, వై.గోవిందస్వామి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్వాన రహదారితో అన్నీ ఇబ్బందులే.!

మామిడికుదురు: పాశర్లపూడిలోని కైకాలపేట నుంచి 1వ వార్డుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. దశాబ్దాల కాలంగా ఈ రోడ్డుకోసం ఎదురుచూశామని, స్థానిక రైతుల సహకారంతో తమ ప్రాంతానికి పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటుచేశారని, ఇటీవల ఆ రోడ్డు అధ్వానంగా తయారైందని వారు పేర్కొన్నారు. ఈ రోడ్డు నుంచి నెల్లివారిపేట, కండెల్లవారిపేటకు స్థానికులు ప్రయాణిస్తుంటారు. వర్షం వస్తే రోడ్డుమీద నీరు నిలిచిపోతోంది. దీంతో స్కూలుకు వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. సమీప గృహాల వారు చెత్తాచెదారాన్ని రోడ్డుపక్కన పడవేయడంతో అదికాస్తా రోడ్డుపైకి చేరి మరింత అధ్వానంగా తయారవుతోందని స్థానికులు అంటున్నారు. ఇటీవల రోడ్డుపక్కన గృహాలు నిర్మించుకున్న వారు అవసరాల నిమిత్తం ట్రాక్టర్లు ప్రయాణించడం వల్ల తమ ప్రాంతానికి వచ్చే రోడ్డు మరింత అధ్వానంగా తయారైందని వాపోతున్నారు. వెంటనే రోడ్డును ఆధునికీకరించి తమ ఇబ్బందులు గట్టెక్కించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.



ఇబ్బందుల మధ్య ప్రయాణం చేస్తున్న విద్యార్థులు (ఇన్ సెట్లో) అధ్వానంగా తయారైన రోడ్డు

రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమం

● ముద్రగడకు పాదయాత్రకు మద్దతుగా పి.గన్నవరంలో జలదీక్ష ● మామిడికుదురులో రెండెడ్ల బళ్లపై ఊరేగింపు ● అంబాజీపేటలో డప్పులతో నిరసన



పి.గన్నవరంలో జలదీక్ష చేస్తున్న కాపు నాయకులు, యువత



మామిడికుదురులో కాపు ఉద్యమానికి మద్దతిస్తున్న నాయకులు



అంబాజీపేటలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

పి.గన్నవరం రూరల్: కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దతుగా బోడపాటివారిపాలెం కాపు నాయకుల ఆధ్వర్యంలో సోమవారం జలదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపునాయకులు, యువత పి.గన్నవరం ప్రధాన పంటకాల్వలో జలదీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను మరిచారని, శాంతియుతంగా హక్కులకోసం పోరాడుతున్న నాయకులకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించకపోతే రాబోయే రోజుల్లో టీడీపీ ఉనికిని కోల్పోతుందని వారు పేర్కొన్నారు. అనంతరం పంటకాల్వలో ముద్రగడకు మద్దతుగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బోడపాటివారిపాలెం కాపు నాయకులు, యువత పాల్గొన్నారు.

మామిడికుదురు: కాపు రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని కాపునాయకుడు నల్లా విష్ణుమూర్తి అన్నారు. పాశర్లపూడిలో కొమ్ముల కొండలరావు ఆధ్వర్యంలో కాపు ఉద్యమానికి మద్దతుగా రెండెడ్ల బళ్లపై ఊరేగింపు నిర్వహించి నిరసన తెలిపారు. కాపు నాయకులు పంచెలు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. పాశర్లపూడి నుంచి కొండాలమ్మచింత మీదుగా స్థానిక కైకాలపేట వరకు ఊరేగింపు నిర్వహించారు. ముద్రగడ పద్మనాభంకు మద్దతు తెలిపారు. రిజర్వేషన్ల సాధనకోసం పోరాడుతున్న తమ నాయకుడి పాదయాత్రకు అనుమతి ఇవ్వాలంటూ డిమాండు చేశారు. కార్యక్రమంలో టీబీకే జేఏసీ మండల కన్వీనర్లు అడబాల తాతకాపు, జక్కంపూడి వాసు, సర్పంచ్ బొరుసు నరసింహమూర్తి, నాయకులు తోరం భాస్కర్, పోతు కాశీ, తులా గోపాలకృష్ణ, యెరుబండి చిట్టికాపు, తులా ఆది, తోలేటి ఆదినారాయణమూర్తి, బొరుసు చిట్టిబాబు పాల్గొన్నారు.

అంబాజీపేట: కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేట సెంటర్‌లో కాపునేతలు డప్పులు వాయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక సెంటర్‌లో కాపు నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాదయాత్రకు అనేక ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాపునేతలు పత్తి దత్తుడు, మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అప్పన శ్రీను, అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, మైపాల నానాజీ, కుంపట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని పూర్తిచేయని అధికారులపై చర్యలు

● గృహనిర్మాణ పీడీ ప్రసాద్ ● గృహనిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష

అంబాజీపేట: మూడేళ్ల నుంచి గృహనిర్మాణాల మంజూరు విషయంలో పట్టించుకొని ప్రభుత్వం ఒక్కసారిగా గృహాలు నిర్మించాలని క్రింది స్థాయి అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఒక్క పక్క ఇసుక కొరత.. మరో పక్క మూఢంతో ముహూర్తాలు లేక లబ్ధిదారులు నిర్మాణాలకు వెనకంజ వేస్తున్నారు. ఈ క్రమంలో ఎట్టిపరిస్థితులలో లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్లను కట్టించి తీరాలని ఉన్నతాధికారులు క్రిందిస్థాయి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి సత్యనారాయణ అధ్యక్షతన గృహనిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి గృహనిర్మాణ శాఖ పీడీ జి.వి.ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి అధికారికి లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. లక్ష్మాన్ని పూర్తిచేయని అధికారులను తొలగించేలా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి అధికారి లబ్ధిదారుల సమస్యలను తెలుసుకొని ఇళ్లను నిర్మించేలా అవగాహ కల్పించాలన్నారు. మండలంలలో సుమారు 883 ఇళ్లు మంజురు కాగా కేవలం 195 ఇళ్ల పనులు ప్రారంభించినట్లు పీడీ తెలిపారు. మిగిలిన ఇళ్లను త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు హౌసింగ్ ద్వారా సిమెంట్‌ను త్వరగా అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇల్లు నిర్మించుకొన్న ప్రతి ఒక్కరికి త్వరగా బిల్లులు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో ఎంపీపీ మాట్లాడుతూ గతంలో నిర్మించుకొన్న కొందరి లబ్ధిదారులకు నేటికి బిల్లులు మంజూరుకాలేదన్నారు. ఆధార్ లింక్ ద్వారా బ్యాంక్ అకౌంట్‌లకు జమ చేయడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులు తమకు ఉన్న అకౌంట్ అన్నింటిని పరిశీలించుకోవాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.శ్రీరామచంద్రమూర్తి, హౌసింగ్ ఈఈ పి.సుధాకర్‌పట్నాయక్, డీఈ ఎంజీకే.నాగరాజు, ఎఈ డి.శ్రీనివాస్, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాధ్, రెవిన్యూ అధికారి బి.గోపాలకృష్ణ, ఏపీవో ఎం.రెడ్డి బాబుపాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

అయినవిల్లి: వినాయకచవితి పర్వదినం రోజునుంచి 9రోజుల పాటు భక్తుల రద్దీ పెరగనున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు, దేవాదాయశాఖ చర్చలు నిర్వహించారు. శనివారం అయినవిల్లి ఎస్ఐ జానీభాషా, ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జరిగే ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొదటిరోజు ఆలయం వద్ద 30మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్టు కార్యనిర్వహణాధికారి తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తొమ్మిదిరోజులు భారీ వాహనాలను బైపాస్‌రోడ్డు వైపు మళ్లించడం జరుగుతుందని, భక్తులు, గ్రామస్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ట్రాఫిక్ సమస్యపై చర్చిస్తున్న పోలీసు, దేవాదాయశాఖ అధికారులు

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

ఎన్నికల పండగొచ్చింది!

చిన్నా, పెద్దా కార్యకర్తలు, అందరిలో ఉత్సాహం



ఎంత చేసినా..ఇంకా తక్కువగానే అనిపిస్తోందే!

ఫొటోలు: ప్రసాద్ కాశి



వేయ్..వేయ్..వేయరా! దరువు వేయరా!



నేనూ ప్రచారం చేస్తా...



అమ్మానాన్నకి తోడు



భారే ఉంది ... సైకిల్‌పై.. ఇస్త్రీ పెట్టె గుర్తు..



వృద్ధ సైనికులు

అలా ముందుకు సాగుదాం

ఎన్నికల వ్యూహాలపై ఆర్థిక మంత్రి యనమల, దేవాదాయ మంత్రి పైడికొండల చర్చలు

కాకినాడ సిటీ: బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా రెబెల్స్ అంశం ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, దేవాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మధ్య చర్చకు వచ్చింది. సోమవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆర్థిక మంత్రిని, దేవాదాయ మంత్రి పైడి కొండల మాణిక్యాల రావు కలిసి అటు నంద్యాల, ఇటు కాకినాడ ఎన్నికల అంశాన్ని చర్చించారు. ఎన్నికల తీరుపై వ్యూహప్రతివ్యూహాలను వారివురూ సుదీ ర్ఘంగా చర్చించారు. విజయానికి కావల్సిన అంశా లను, తమ దృష్టికి వచ్చినవి ప్రస్తావించారు. రెబెల్స్ అంశాన్ని యనమల దృష్టికి మంత్రి పైడికొండల తీసుకొచ్చారు. రెబెల్స్ వైదొలగకపోతే సస్పెండ్ చేసే అంశం జిల్లా పార్టీ నేతలు చర్చిస్తున్నారని యనమల వివరించారు. అనుకున్నవిధంగా 9 స్థానాలు తీసుకున్న బీజేపీ అభ్యర్థులు పూర్తిస్థాయిలో విజయం సాధించేందుకు రెండు పార్టీల నేతలు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని, ఇరువురు అభ్యర్థుల ప్రచారాలకు ప్రణాళికాబద్ధంగాపార్టీ శ్రేణులు పనిచేయాలని మంత్రులు నిర్ణయించారు. మరోవైపు నంద్యాలలో జరుగుతున్న పోటీల్లో టీడీపీ విజయం సాధిస్తుందని యనమల ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ అధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల తీరుపై కలిసి చర్చిస్తున్న మంత్రులు యనమల, పైడికొండల

టీడీపీ అభ్యర్థులు..ఇంటింటి ప్రచారం

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): స్థానిక దుమ్ములపేట, పర్లోవపేట, సంజయ్‌నగర్‌లలో ఆయా డివిజన్ల టీడీపీ అభ్యర్థులు అనుచరులతో కలిసి సోమవారం ఇంటింటా ప్రచారం సాగించారు. ఓటర్లను కలిసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. దుమ్ములపేట, తారకరామనగర్ ప్రాంతాల్లో 10వ డివిజన్ అభ్యర్థి మోసా దానమ్మ ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మాజీ కౌన్సిలర్ మోసా పేతురు, మోసా అబ్రహ్మాం తదితరులు పాల్గొన్నారు. 11వ డివిజన్ అభ్యర్థి గద్దేపల్లి దానమ్మ డైరీఫారమ్, దుమ్ములపేట అపార్ట్‌మెంట్‌ల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ పర్యటనలో టీడీపీ నాయకులు గద్దేపల్లి దాసు, దిబ్బాడ పోలరాజు, తదితరులు పాల్గొన్నారు. 12వ డివిజన్ అభ్యర్థి తుమ్మల సునీత పర్లోవపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు తుమ్మలరమేష్, వాడమొదలు పవనమూర్తి, తుమ్మలకొండలరావు తదితరులు పాల్గొన్నారు. 13వ డివిజన్ టీడీపీ అభ్యర్థి వొమ్మి బాలాజీ సాంబమూర్తినగర్‌లోని ఐదు వీధులలో ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

కానరాని ఇన్‌ఛార్జులు

డైరీఫారం సెంటర్ (కార్పొరేషన్): టీడీపీకి ఆది నుంచి కంచుకోటగా ఉన్న దుమ్ములపేట, పర్లోవపేట మత్స్యకార డివిజన్లలో ఇన్‌చార్జిలు కానరాకపోవడంతో ప్రచారం ఊపందుకోవడం లేదు. వాళ్లు వచ్చినా.. వేరే ప్రాంతాల్లో దృష్టి పెట్టడంతో ఇక్కడ స్థానికనేతలు ఆందోళన చెందుతున్నారు. 10వడివిజన్ ఇన్‌చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, 11వ డివిజన్ ఇన్‌చార్జ్‌లుగా ఉన్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, 12, 13 డివిజన్ల ఇన్‌చార్జ్‌గా ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డిలు డివిజన్లలో పూర్తిస్థాయిలో ప్రచారబరిలో దిగలేదు. దీంతో అభ్యర్థులు తమ అనుచరులతో ఇంటింటా ప్రచారం సాగిస్తున్నారు. ఈ నాలుగు రోజులు ఇన్‌ఛార్జ్‌లు పూర్తి సమయం డివిజన్లలో కేటాయిస్తే టీడీపీ అభ్యర్థులకు మరింత బలం చేకూరే అవకాశాలున్నాయి. కాని ఇన్‌ఛార్జ్‌లు ఆయా డివిజన్ల పర్యటనలో పాల్గొనకపోవడంతో అభ్యర్థుల ప్రచారం ఊపందుకోవడం లేదు.



విద్యార్థులతో కమాండర్ రవిశంకర్, ఉపాధ్యాయులు

'ప్రజాస్వామ్య విధానాన్ని పరిచయం చేయడం.. గొప్ప విషయం'

శ్రీచైతన్య కాకినాడ-2 బ్రాంచి.. వినూత్న కార్యక్రమంలో కమాండర్ రవిశంకర్

కాకినాడ సిటీ: విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేలా, ప్రజాస్వామ్య విధానాన్ని పరిచయం చేయడం గొప్ప విషయమని, వినూత్నమని కమాండర్ రవిశంకర్ పేర్కొన్నారు. స్థానిక సాంబమూర్తినగర్ శ్రీ చైతన్య సంస్థ కాకినాడ-2బ్రాంచిలో సోమవారం 'ప్రజాస్వామ్య విధానంలో.. ప్రమాణ స్వీకారోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రజాస్వామ్యం, ఓటు హక్కు పట్ల అవగాహన కల్పిస్తే.. బాధ్యత గల పౌరులవుతారని, ఓటు విలువ తెలిసి.. భవిష్యత్తులో అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకుంటారని పేర్కొన్నారు. రీజనల్ ఇన్‌X ఛార్జి గోపీనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం, కృష్ణాష్టమి, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు 'ఎం.పవరింగ్ ఇండియా' అంటూ చేసిన ర్యాలీని కమాండర్ రవిశంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం. సుచరిత, ఎకడమిక్ డీనX పవనX, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లెక్చరర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

ఏలేశ్వరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మ్యాథమెటిక్స్, బోటనీ సబ్జెక్టుల బోధన నిమిత్తం గౌరవ వేతనంతో గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్లుగా పనిచేసేందుకు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.పేర్రాజు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, ఎంఎస్సీ బోటనీ డిగ్రీ పూర్తిచేసి 50 శాతం మార్కులు సాధించిన వారు ఈ కోర్సుల నియామకానికి అర్హులన్నారు. నెలకు రూ.10వేలు వేతనం చెల్లిం స్తారన్నారు. ఆసక్తి గల నిరుద్యోగులు 23వ తేదీ సాయంత్రంలోగా తమ కళాశాలలో దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ పేర్రాజు కోరారు.

‘హౌసింగ్ ఫర్ ఆల్’లో 2145 గృహాల మంజూరు

అవగాహన సదస్సులో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏలేశ్వరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో భాగంగా అర్హులకు 2145 వ్యక్తిగత గృహాలు నిర్మించుకునేందుకు అనుమతులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైలా సత్యనారాయణ అన్నారు. సోమవారం మున్సిపల్ శాఖ కార్యాలయంలో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తులు చేసుకునే విధానాలపై అవగాహన కలిగించేందుకు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ల నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ముద్రగడ నాయుడు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకం క్రింద గృహ నిర్మాణానికి సంబంధించి కేంద్రం రూ.1.05 లక్షలు, రాష్ట్రం రూ.లక్ష వంతున చెల్లిస్తుందన్నారు. సొంత స్థలం కలిగి ఉన్న లబ్ధిదారులు తన వాటాగా రూ.25వేలు డిపాజిట్‌ను బ్యాంకు చెల్లించాలని ప్రభుత్వం బ్యాంకు ద్వారా మరో రూ.75వేలు రుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, లైసెన్స్డ్ సర్వేయర్లు చంద్రకుమార్, పాండ్రంకి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, సతివాడ రాజేశ్వరరావు, బూర్లు సత్తిబాబు, జువ్విన వీర్రాజు, కొప్పాడ రమేష్, ముత్యాల నారాయణ, కడింశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్, గృహనిర్మాణ శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు



ప్రధాన పోస్టాఫీసు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

ఏలేశ్వరం: తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్(తపాలా ఉద్యోగులు) సోమవారం ఆందోళన చేపట్టారు. ఊర వీరభద్రరావు, వింజరపు వెంకటప్రసాద్, నారజాని శ్రీనివాసరావు తదితర యూనియన్ నేతల నాయకత్వంలో ఏలేశ్వరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల పరిధిలోని సబ్ పోస్టాఫీసు కార్యాలయాల్లో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా విధులను బహిష్కరించి పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రధాన పోస్టాఫీసు బ్రాంచ్ కార్యాలయం వద్ద బైఠాయించి సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్‌కె ప్రసాద్, పి.తాతారావు, ఎం.వీరబాబు, ఎస్.లక్ష్మణదొర, పి.భారతి, ఉడతల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరంలో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతు తెలుపుతూ ధర్మవరం కాపు జేఏసీ ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థులు, యువత ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని జువ్వలవారి వీధి నుంచి సాగిన ప్రదర్శన జ్యోతులదిబ్బ పరిసరాల వరకు కొనసాగింది. ప్రభుత్వం అమరావతి పాదయాత్రకు అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనలో కాపు జేఏసీ నాయకులు సానా నూకరాజునాయుడు, నిమ్మకాయల పెదకాపు, సిద్దా అప్పలరాజు, నాగులాపల్లి ఏసుబాబు, జువ్వల నాగేశ్వరరావు, సత్యనారాయణ, బొల్లు రాజబాబు, జ్యోతుల కాసులు తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం



తహసీల్దార్ కార్యాలయం ధర్నా చేస్తున్న గామస్తులు

అధ్వాన రోడ్డు దుస్థితిపై గ్రామస్తుల ఆందోళన

ఏలేశ్వరం: పెద్దపెద్ద గోతులతో శిథిలావస్థకు చేరి అధ్వానంగా మారిన చిన్నింపేట-చినశంకర్లపూడి ప్రధాన రహదారి దుస్థితిని నిరసిస్తూ సోమవారం సిరిపురం, చిన్నింపేట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. అల్లం ఆదినారాయణ, కొల్లూరి నరసింహమూర్తి, అచ్చే సీతారాం తదితర నాయకుల నేతృత్వంలో సిరిపురం, చిన్నింపేట గ్రామాలకు చెందిన పలువురు ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో అనుపమకు రోడ్డు దుస్థితి, ప్రజల ఇబ్బందులపై వినతిపత్రాలు అందించారు. రోడ్డు దుస్థితిని చూసి తమ గ్రామాలకు ఆటోలు, స్కూల్ బస్సులు రావడం లేదని నిరసన తెలిపారు. కార్యక్రమంలో టిబిరిశెట్టి గణేష్, శిడగం రాజు, దొడ్డి శ్రీనివాసరావు, మదినే వీరబాబు, బోడపాటి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



బి.సావరంలో సొసైటీ సభ్యులకు విరాళాలు అందజేస్తున్న ఎంఈవో గోపాలకృష్ణ

విద్యార్థుల దాతృత్వం ప్రశంసనీయం

రాజోలు: చిన్న వయసులోనే విద్యార్థుల దాతృత్వం ప్రశంసనీయమని ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ అన్నారు. బి.సావరంలో శోభన స్కూలు విద్యార్థులు సేకరించిన రూ.1,09,242 విరాళాన్ని స్వరనయన రిహాబిలేషన్ డిజిబుల్ సొసైటీ సభ్యులు ఇ.తారకేశ్వరరావు, వై.రాంబాబులకు ఫాదర్ కె.ఆంటోనీ, ప్రిన్సిపాల్ కిస్టర్ మిదీషా ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలు అలవరుచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విరాళాలు సమకూర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.



బీబీ పట్నంలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులందరికి ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలి

రౌతులపూడి: విద్యార్థులందరికి ఎంఆర్ వ్యాక్సిన్లు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈవో ఎస్వీ నాయుడు కోరారు. బీబీ పట్నంలో విద్యార్థులకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్లు వేయగా, ఎంఈవో ఎస్వీ నాయుడు దీన్ని ప్రారంభించారు. బలరామపురం, గిడజాం, లచ్చిరెడ్డిపాలెం, ఎస్.అగ్రహారం, డీజే పురం గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో యామల సూరిబాబు సర్పంచ్‌లు పైల పైడిరాజు, సూరిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పాఠశాలల చట్టం 2017 రద్దు చేయాలి

రౌతులపూడి: స్వయం పోషక స్వాతంత్ర్య పాఠశాలల చట్టం 2017 రద్దు చేయాలని విద్యావికాస వేదిక జిల్లా కన్వీనర్ కేవీ రమణ డిమాండ్ చేశారు. రౌతులపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు గాడి కొండబాబు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేవీ రమణ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి కార్పొరేట్ పాఠశాలలపై నియంత్రణ ఉందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు దీనిపై న్యాయ పోరాటం చేయటం లేదన్నారు. యాజమాన్యాలు ప్రతి సంవత్సరం 12 శాతం ఫీజులు పెంచుకోవచ్చునని తెలిపారు. విద్యకు వ్యాపారందా లాభాన్ని గ్యారంటి చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌వీఆర్ మూర్తి, ఎన్.రామచంద్రరావు, వై.శ్రీను, బి.తాతబాబు, ఎ.వీర్రాజు, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కేవీ రమణ

సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతపరచాలి

ప్రత్తిపాడు: మదర్‌థెరిసా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతపరచాలని సంఘం అధ్యక్షుడు పత్రి రమణ కోరారు. సోమవారం రాత్రి సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే సంఘం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ముఖ్యంగా చెరువుగట్టు ప్రాంతంలో కుర్చీలు వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సమావేశంలో మదర్‌థెరిస్సా సంక్షేమ సేవా సంఘం సభ్యులు గానాల గంగాధర్, గొడే హరిష్, బి.కృష్ణ, గండే బుజ్జియ్య, జె.చలంరాజు, కె.రాజబాబు, మలకల శివయ్య, రాపర్తి సుబ్రహ్మణ్యం, బి.వెంకట్రావు, సీంద్రపు భాస్కరరావు, కేతినీటి రాంబాబు, పీలా సుబ్రహ్మణ్యం, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	జయ జానకి నాయక

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

దుర్గాడ శివాలయంలో ప్రత్యేక పూజలు



గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ శివాలయంలో శ్రావణ అమావాస్యను పురస్కరించుకుని సోమవారం విశేషపూజలు జరిగాయి. పంచాయతన సమేత ఉమారామలింగేశ్వరస్వామికి అభిషేకం జరిపి శ్వేతపుష్పార్చన నిర్వహించారు. తెలుపురంగు పుష్పాలతో స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

'విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలి'



గొల్లప్రోలులో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఏంఈవో నాగేశ్వరరావు



పిఠాపురంలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై జరిగిన టెలికాన్ఫరెన్స్‌కు హాజరయిన ఉపాధ్యాయులు

పిఠాపురం: విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్వశిక్షా భియాన్ అకడమిక్ మోనటరింగ్ అధికారి చామంతి నాగేశ్వరరావు సూచించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు నిర్వహించే అభ్యసనా పరీక్షా ఫలితాలను అంచనా వేసి సమీక్షించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై సోమవారం పిఠాపురం పట్టణంలోని ఎమ్మార్సీలో ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కాన్ఫరెన్స్‌ను ఏఎంవో చామంతి పరిశీలించారు. తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జక్టుల్లో విద్యార్థులను ఏలా సన్నద్ధం చేయాలనే అంశంపై సూచనలు ఇచ్చారు. మూడురోజులు పాటు జరిగే ఈ టెలికాన్ఫరెన్స్‌కు తొలిరోజున పిఠాపురం పట్టణం, మండలానికి చెందిన ప్రాథమిక ఉపాధ్యాయుల్లో 50శాతం మంది హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఈవో వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై అవగాహన

గొల్లప్రోలు: నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించే అభ్యసన పరీక్ష ఫలితాలను ఈ సర్వే ద్వారా పరిశీలించి అంతర్గత సామర్థ్యాన్ని పర్యవేక్షించే సర్వేపై సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఎస్ఎస్ఏ ఏఎంవో చామంతి నాగేశ్వరరావు పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో సలాది సుధాకర్ తదితరులు ఉన్నారు.

పాదగయకు భక్తుల తాకిడి

కుక్కుటేశునికి అభిషేకాలు పోలాల అమావాస్య పూజలు



పాదగయలో స్వామిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. శ్రావణమాసం చివరిలో వచ్చే అమావాస్య పోలాల అమావాస్యను భక్తులు పర్వదినంగా భావిస్తారు. శివుడికి ప్రీతికరంగా భావించే సోమవారం నాడు పోలాల అమావాస్య రావడంతో భక్తులు పోటెత్తారు. పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. కుక్కుటేశ్వరస్వామికి అభిషేకాలు, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం రాజరాజేశ్వరీదేవి, పురుహూతికాఅమ్మవార్లను, దత్తాత్రేయస్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

నరసింగపురం చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

పిఠాపురం రూరల్: మండలంలోని నరసింగపురం గ్రామంలో జరిగిన చోరీ సంఘటనకు సంబంధించి ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అందుకు సంబంధించిన వివరాలను రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు సోమవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. గ్రామానికి చెందిన పిట్లా భద్రావతి ఇంటిలో ఈ నెల 16వ తేదిన గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీకి పాల్పడి బంగారం, వెండి వస్తువులు అపహరించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి నరసింగపురం గ్రామానికి చెందిన ముంజవరపు ప్రతాప్, వెంకటేష్, పెదపాటి సతీష్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి టీవీ, వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. బంగారు వస్తువులు అమ్మేసినట్లు నిందితులు వెల్లడించారు. వారిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.



నిందుతులను అరెస్టు చూపుతున్న రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు

హోటళ్లు, తినుబండారాల షాపుల్లో తనిఖీలు

నిల్వపదార్థాలు స్వాధీనం



స్వీట్ షాపులో తనిఖీ చేస్తున్న మునిసిపల్ అధికారులు

పిఠాపురం: పట్టణంలోని హోటళ్లు, తినుబండారాల షాపులపై పిఠాపురం పురపాలకసంఘానికి చెందిన న్యూసెన్స్ అండ్ డిటెన్షన్ స్క్వాడ్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించారు. పిఠాపురం పట్టణ పోలీస్‌స్టేషన్, గోల్డ్‌మార్కెట్, మెయిన్‌రోడ్డు, మార్కెట్, చర్చి సెంటర్, ఉప్పాడ, కోటగుమ్మం సెంటర్ తదితర ప్రాంతాల్లోని హోటళ్ళు, బ్రాందిషాపులు, బేకరీలు, పండ్ల దుకాణాలు, స్వీట్‌షాపులను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్, గ్లాసులు, దుకాణాల లైసెన్సులు తదితర అంశాలను పరిశీలించారు. హోటళ్లలో నిల్వ ఉన్న తినుబండారాలను స్వాధీనం చేసుకున్నారు. నిల్వ పదార్థాలు విక్రయించినా, పారిశుధ్యం సరిగా లేకున్నా లైసెన్సులు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు వినియోగించవద్దని సూచించారు. తనిఖీల్లో స్క్వాడ్ అధికారి సుగుణదీన కుమారి, వెంకట్రావు, శానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.

రుణాల కోసం అర్హుల ఎంపిక



రుణాల కోసం అర్హులను ఎంపిక చేస్తున్న అధికారులు

ఉప్పాడ(కొత్తపల్లి): బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుకు సోమవారం అర్హుల ఎంపిక కార్యక్రమం జరిగింది. బ్యాంక్‌ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ బోరుగడ్డ శ్రీనివాస్, ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక బ్రాంచ్ లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులు ఏర్పాటు చేసుకోబోయే యూనిట్, విద్యార్హత పత్రాలను పరిశీలించారు. రుణాలకు మొత్తం 400మంది దరఖాస్తుచేయగా, వారిలో 160మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

తీరంలో కొనసాగుతున్న అలల ఉధృతి



ఉప్పాడ తీరంలో ఎగసిపడుతున్న కెరటాలు

ఉప్పాడ(కొత్తపల్లి): ఉప్పాడ తీరంలో అలల ఉధృతి కొనసాగుతోంది. సుమారు మీటరు నుంచి రెండు మీటర్ల ఎత్తుకు కెరటాలు ఎగసి పడుతున్నాయి. మండలంలోని మాయాపట్నం, సుబ్బంపేట, కొత్తపట్నం గ్రామాల తీరం వద్ద సోమవారం బీచ్‌రోడ్డు రక్షణకు నిర్మించిన బండరాళ్లను తాకుతూ కెరటాలు ఎగసిపడ్డాయి. తీరంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. దీంతో తీరప్రాంత గ్రామాల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళేందుకు సాహసించలేదు. ముందుజాగ్రత్తగా తమ వలలు, బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించుకున్నారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణ	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్య	నేనేరాజు నేనేమంత్రి

శ్రీపాదవల్లభుడికి వైభవంగా లక్షబిల్వార్చన

పిఠాపురం: పట్టణంలోని శ్రీపాదవల్లభ మహాసంస్థానంలో శ్రీపాదశ్రీవల్లభులకు లక్షబిల్వార్చన వైభవంగా జరిగింది. శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాల్లో భాగంగా సోమవారం అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య బిల్వార్చన నిర్వహించారు. శ్రీపాదవల్లభుడి, దత్తాత్రేయస్వామిని విశేషంగా అలంకరించారు. అనంతరం మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకం, సర్వపుష్ప పూజ, శ్రీసూక్త, పురుష సూక్తములతో సహస్రనామార్చన, మంగళహారతి, వేదపారాయణ, రుత్విక్కులచే దత్త మూలమంత్ర అనుష్ఠానము, గురుచరిత్ర పారాయణ, శ్రీపాద శ్రీవల్లభ చరితామృత పారాయణం జరిగాయి. శ్రీపాదవల్లభ మహాసంస్థానం, సేవాసంఘ్ అధ్యక్షులు రెడ్డెం బాబులు, చక్కా చలపతిరావు, కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీపాదశ్రీవల్లభులకు లక్షబిల్వార్చన నిర్వహిస్తున్న అర్చకులు

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

ఎంపీపీ విజయలక్ష్మి



కోలంకలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ విజయలక్ష్మి

పిఠాపురం రూరల్: పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిఠాపురం ఎంపీపీ ముంజవరపు విజయలక్ష్మి కోరారు. వెలుగు ఆధ్వర్యంలో రహదారుల వెంబడి 13.5కిలోమీటర్ల పొడవునా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పిఠాపురం మండలం కోలంక గ్రామంలో సోమవారం ఆమె ప్రారంభించారు. మొక్కలు నాటిన తర్వాత సంరక్షణ బాధ్యతను డ్వాక్రా సంఘాల సభ్యులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ ఎలుబండి రాజారావు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

రామచంద్రపురం: పాఠశాలల ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధనలో మెళకువలు, బోధనా విధానాన్ని ఎస్ఎస్ఏ అధికారులు వివరించారు. విద్యార్థులకు సమాజంలో నిత్యం ఎదురయ్యే అంశాలను జోడించి, పాఠ్యాంశాల బోధన తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈవో ఎం.శ్రీనివాస్, మున్సిపల్ ఇన్‌చార్జీ కమిషనర్ జీ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో రేడియో పాఠాలు ప్రారంభం



పిల్లావారి స్కూల్‌లో రేడియోపాఠాన్ని వినిపిస్తున్న ఉపాధ్యాయులు

రామచంద్రపురం: ప్రభుత్వ పాఠశాలల్లో రేడియో పాఠాలు ప్రారంభమయ్యాయి. సోమవారం విందాం నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా ఉదయం 11గంటలకు వినాయకచవితి పాఠం ప్రసారమైంది. జూన్‌లోనే పాఠశాలలను తెరవగా ఈ విద్యా సంవత్సరంలో విందాం నేర్చుకుందాం కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ప్రస్తుతం నవంబర్ 21 వరకూ ఏరోజు ఏపాఠం ప్రసారమవుతుందన్న వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా ఎంఈవో ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు రేడియో పాఠాలను క్రమం తప్పకుండా వినిపించాలని, సంబంధిత రికార్డులలో నమోదు కూడా చేయాలన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై పర్యవేక్షణ చేయాలి: ఆర్డీవో





సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కే సుబ్బారావు, హాజరైన ఉద్యోగులు

రామచంద్రపురం: జిల్లాను అక్టోబర్ 31నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించాలన్న సంకల్పం నేపథ్యంలో డివిజన్‌లోని అన్ని మండలాలను అందుకనుగుణంగా తీర్చిదిద్దాలని ఆర్డీవో కె.సుబ్బారావు పిలుపునిచ్చారు. సోమవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో సుబ్బారావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో రామచంద్రపురం, కె.గంగవరం మండలాలు ఈవిషయంలో చాలా వెనుకబడి ఉన్నాయన్నారు. రామచంద్రపురం మండలంలో ఉన్న 25పంచాయతీలకు 11పంచాయతీలను, కె.గంగవరం మండలంలో ఉన్న 26పంచాయతీలకు 14పంచాయతీలను ఇంకా బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా ప్రకటిచాల్సి ఉందన్నారు. అదేవిధంగా రామచంద్రపురం మండలంలో 1537, కె.గంగవరం మండలంలో 2849 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవలసి ఉందన్నారు. వ్యక్తిగత పర్యవేక్షణ లోపం కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. వాటి నిర్మాణ పనులను వెంటనేప్రారంభింపజేయాలని ఆధికారులను ఆయన ఆదేశించారు. నెలవారి ఇచ్చిన టార్గెట్లను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీలలో ఉన్న వీఆర్వో, మహిళాశక్తిసంఘాలు, అంగన్‌వాడీలు ఇతర సిబ్బంది సహకారంతో పర్యవేక్షణ చేపట్టి ఇప్పటి వరకూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టకపోవడానికి గల కారణాలను గుర్తించాలన్నారు. మరుగుదొడ్లను కట్టుకోవడానికి అవసరమైన స్థలం లేకపోతే అటువంటి వారిని గుర్తించి, గ్రామంలో సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. డబ్బులేనివారికి కాంట్రాక్టర్‌ను నియమించడం ద్వారా మరుగుదొడ్లను కట్టించాలని, అదీ కుదరని పక్షంలో ముందుగానే నగదు ఇస్తామని ఆర్డీవో తెలిపారు. ఇందుకు కలెక్టర్ రూ.5లక్షలు ముందుస్తు నిర్మాణాలకు మంజూరు చేశారని, తన పరిధిలో(ఆర్డీవో) ఖర్చు చేసేందుకు మరో రూ.2లక్షలు ఇచ్చారన్నారు. డబ్బులులేక కట్టుకోలేని వారికి డబ్బులు ముందుగానే ఇస్తామన్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. కట్టుకోకపోతే వచ్చే నష్టాలను వారికి తెలియజేయాన్నారు. ఇందుకు మహిళాశక్తి సంఘాలు, వైద్య సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లను నిర్మించుకోకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఇంటింటికీ తిరిగి కారణాలతో కూడిన జాబితాను తయారుచేయాలన్నారు. ఈవిషయంలో నిరంతర పర్యవేక్షణ చేస్తామని, సంబంధిత అధికారులంతా పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పుస్తకాలను పంపిణీచేస్తున్న బీజేపీ నాయకులు

రామచంద్రపురం: మండల పరిధిలోని కాపవరం మండలపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బీజేపీ నాయకులు పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. సోమవారం ఆ పాఠశాలలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకుడు కందర్ప శ్రీరామమూర్తి జ్ఞాపకార్థం వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొట్టువాడ హరిబాబు, నాయకులు ఆసపు కన్నారావు, వెన్నపు ధనరాజు, పెయ్యల రాంబాబు, టేకుమూడి సత్యనారాయణ, సూరంపూడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీనియర్ సిటిజన్లకు సన్మానం



సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రామచంద్రపురం: ఉద్యోగ విరమణ చేసినప్పటికీ విశ్రాంత ఉద్యోగులు నిరంతర సేవకులేనని, వారి సేవలు సమాజానికి ఆవశ్యకమని రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వి.కామేశ్వరరావు అన్నారు. సోమవారం సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా రామచంద్రపురం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి, అందరి మన్ననలను పొందడమే కాకుండా విశ్రాంత ఉద్యోగులుగా కూడా సమాజానికి సేవలందిస్తున్న వారిని సన్మానించడం ఎంతైనా అభినందనీయమన్నారు. అనంతరం సమాచార శాఖ రిటైర్డు ఉద్యోగి, అసోసియేషన్ అధ్యక్షుడు బొలిశెట్టి సుబ్బారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శీలం రామచంద్రరావు, రిటైర్డు మున్సిపల్ ఆర్ఐ ముడే మాలయ్య, రిటైర్డు మున్సిపల్ ఉద్యోగి సిద్దాబత్తుల మారయ్యలను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తటవర్తి రాఘవరాజు, విల్లూరి కృష్ణానందమూర్తి, భ్రమరేశ్వరరావు, అంపోలు సత్యనారాయణ, వుండవల్లి సత్యనారాయణ, ఏలూరిపాటి వెంకటరమణ, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 'తపాలా' సమ్మె



సమావేశంలో మాట్లాడుతున్న రామగంగాధరం

రామచంద్రపురం: తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 23వ తేదీన చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఫెడరేషన్‌ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బొంతు రామగంగాధరం, టపా పుల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో జరిగిన డివిజన్‌స్థాయి తపాల ఉద్యోగుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన అలవెన్స్‌ల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని వారు విమర్శించారు. కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలుచేయాలన్న డిమాండ్‌తో గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెలో ఉన్నారని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈమేరకు శాఖ ఉద్యోగులు వారికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. తపాల ఉద్యోగులంతా ఐక్యంగా సమ్మెను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ప్రధాన తపాలా అధికారి ఎస్ సీతారామ్మూర్తి, డిప్యూటీ పోస్టు మాస్టర్ నాగమోహనరావు, యూనియన్ కోశాధికారి కె.సూర్యనారాయణ, నాయకులు నాగబాబు, సుబ్రహ్మణ్యం, టి.శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, ఆర్.శ్రీనివాసరావు, కృష్ణమోహన్, అనిల్, ప్రియాంకలక్ష్మి, వాణి, సుజాత, శ్రీలక్ష్మి, సతిరుష, సత్యనారాయణ పాల్గొన్నారు.

అపస్మారక స్థితిలో ఉన్న మహిళ ఆస్పత్రికి తరలింపు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయం సమీపంలో 50ఏళ్ల వయ స్సు కలిగిన ఒక గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో పడి ఉందని త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం సంఘటనా స్థలానికి చేరుకున్న త్రీటౌన్ పోలీసులు అపస్మారకస్థితిలో పడిఉన్న ఆ మహిళను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వివరాలు తెలియలేదు.

టార్గెట్‌బాల్‌పోటీలకు దంగేరు విద్యార్థులు





ప్రసాద్, గోపాలస్వామి

కె.గంగవరం: జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు దంగేరు ఉన్నత పాఠశాల విద్యార్థులు వరప్రసాద్, గోపాలస్వామి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ తెలిపారు. పదో తరగతి చదువుతున్న శీలం ఆనంద వరప్రసాద్, తొమ్మిదో తరగతి చదువుతున్న వేణుగోపాలస్వామి గత నెలలో వైజాగ్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఆ విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుంచి 30 వరకూ లక్నోలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.. విద్యార్థులను పీఈఈలు స్వామి, కామేశ్వరి, ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రావిపాటి వెంకట దుర్గాప్రసాద్, సర్పంచ్ జనిపెల్ల సాయి తదితరులు అభినందించారు.

బోధన అంశంపై టెలీకాన్ఫరెన్స్



టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

కె.గంగవరం: విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం ఎలా ఉండాలి? దీనికి ఉపాధ్యాయులు ఏ విధంగా బోధన చేయాలని అనే అంశాలపై గంగవరం కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మన టీవి ద్వారా డైరెక్టర్ జి.శ్రీనివాస్, ఎం.వి.రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. దీనిలో ఎంఈవో ఏ.నాగరాజు, కాంప్లెక్స్ చైర్మన్ ప్రదీప్‌కుమార్, కార్యదర్శి మేడిశెట్టి పుల్లయ్య, సీఆర్‌పీ వెంకన్న బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24మంది ఎంపిక

రాజమహేంద్రవరం: రాజీవ్‌గాంధీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో జీవీకే ఇన్‌ఫర్‌మేటిక్స్ అనుబంధ సంస్థ ఎరెటీట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ జరిపిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:	
అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా
ద్రాక్షారామ:	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై

భక్తిశ్రద్ధలతో పోలాంబ వ్రతం

దివాన్‌చెరువు: సంతానం, సౌభాగ్యం కోరుతూ మహిళలు సోమవారం పోలాంబ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ప్రతిఏటా శ్రావణ బహుళ అమావాస్య రోజున మహిళలు పోలాంబ వ్రతాన్ని ఆచరించడం ఆన వాయితీగా వస్తోంది. వేకువజామునేలేచి శుచిగా తయారై కంద మొక్కను పూజించి పోలాంబ కథను చదువుకుని అక్షింతలను తలపై ధరించారు. అలాగే అమ్మవారికి పిండివంటలతో నైవేద్యాలు సమర్పించారు. ఈవిధంగా అమ్మవారిని పూజించడం వల్ల తమ సంతానం నిండు నూరేళ్లు సుఖశాంతులతో జీవిస్తారని భక్తుల విశ్వాసం. వ్రతాలు, నోములు మాసంగా పిలవబడే శ్రావణ మాసం పోలాంబ వ్రతంతో సోమవారంతో ముగిసింది.

అధికారులు లేకుండా గ్రీవెన్స్‌



ఖాళీగా ఉన్న అధికారుల కుర్చీలు

సీతానగరం: మండలస్థాయి అధికారులు లేకుండానే సోమవారం గ్రీవెన్స్‌సెల్‌ నడిచింది. అర్జీదారులు ఎక్కువ మందే వచ్చినా ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు వారి సమస్యలకు సంబంధించి దరఖాస్తులు తీసుకున్నారు. తహసీల్దార్‌, ఎంపీడీవోలు వారి కార్యాలయాలలో వారి శాఖలకు సంబంధించిన సమావేశాలలో బిజీగా ఉండడంతో మండలస్థాయి అధికారుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా హౌసింగ్‌లోన్లు, సర్వేలపైనే దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌ 27న పర్యాటక దినోత్సవ పోటీలు

దివాన్‌చెరువు: నన్నయ్య విశ్వవిద్యాలయం, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వచ్చేనెల 27న పర్యాటక దినోత్సవం పోటీలను నిర్వహిస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా నోడల్‌ అధికారి డాక్టర్‌ ఎన్‌.ఉదయభాస్కర్‌ సోమవారం తెలిపారు. ఈకార్యక్రమానికి ఆచార్య ఎస్‌.టేకి, సమన్వయకర్తగా వ్యవహరిస్తారన్నారు. ఈసందర్భంగా ఉభయగోదావరి జిల్లాల్లోని విద్యార్థులకు పెయింటింగ్‌ క్విజ్‌, టూరిజం, ఫొటోగ్రఫీ, పేపర్‌, ప్రెజెంటేషన్‌ తదితర అంశాలలో పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ కోఆర్డినేటర్‌ జి.రాజేంద్ర ప్రసాద్‌, అధ్యాపకులు డాక్టర్‌ ఎం.రమేష్‌, ఐఎస్‌ఎన్‌ రాజు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి

భూపాలపట్నం సొసైటీ అధ్యక్షుడు వేపకాయల



రుణాలు అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు వేపకాయల

దివాన్‌చెరువు: రైతులు తాము పొందిన రుణాలను సక్రమంగా చెల్లించాలని భూపాలపట్నం సొసైటీ అధ్యక్షుడు వేపకాయల విష్ణుమూర్తి కోరారు. భూపాలపట్నంలోని పీఏసీఎస్‌లో సోమవారం రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ రైతులతోపాటు రుణాలను కోరే కౌలు రైతులకు కూడా సొసైటీ ద్వారా అప్పులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆసక్తి, అర్హత ఉన్న కౌలు రైతులు సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈసందర్భంగా 12మంది రైతులకు భూమి అభివృద్ధి నిమిత్తం రూ.25లక్షలను దీర్ఘకాలిక రుణాలుగా అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

దాడి హేయం

కోరుకొండ: కోరుకొండ మండలంలోని పలు ప్రైవేట్‌ పాఠశాలలు సోమవారం బంద్‌ పాటించాయి. కర్నూలు ప్రాంతంలో ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్యంపై విద్యార్థి సంఘం నాయకులు దాడిచేయడాన్ని ఖండిస్తూ ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్యాలు ఈ బంద్‌ను పాటించాయి. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్య సంఘాల నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బంద్‌ను పాటించి తమ నిరసన తెలిపారు.

వర్సిటీలు యువత పాలిట దేవాలయాలు

అక్కు వీసీ ముత్యాలనాయుడు



ఏయూ రిజిస్ట్రార్‌ ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న నన్నయ్య వీసీ ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు: రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలు యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దే దేవాలయాలని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. నన్నయ్య విశ్వవిద్యాలయాన్ని సోమవారం ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్‌ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్‌ను వీసీ ముత్యాలనాయుడు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఏయూ, అక్కులు విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య, వర్సిటీల అభివృద్ధి అనే అంశాలపైనే దృష్టిసారించి ముందుకు వెళుతున్నాయన్నారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్‌ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే అక్కు ఎంతో అభివృద్ధిలోకి వచ్చిందన్నారు. యూనివర్సిటీలోని రోడ్లు, భవనాలు ప్రణాళికాబద్ధంగా ఉన్నాయన్నారు. ఉభయగోదావరి జిల్లాల విద్యార్థుల అభివృద్ధికి తగినట్టు మంచి విశ్వవిద్యాలయం నిర్మాణం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు కె.శ్రీరమేష్‌, ఎ.మట్టారెడ్డి, కె.సుబ్బారావు, డీన్‌లు ఆచార్య ఎస్‌.టేకి, పి.సురేష్‌వర్మ, పి.వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌ టి.మురళీధర్‌ పాల్గొన్నారు.



ఐసీడీఎస్‌ కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంఈవో స్వామినాయక్‌



సమయం: ఉదయం 11గంటలు : ఇద్దరు పిల్లలతోనే నడుస్తున్న భవిత కేంద్రం

భవిత కేంద్రం పనితీరుపై ఎంఈవో ఆగ్రహం

సీతానగరం: భవిత కేంద్రం పనితీరుపై ఎంఈవో స్వామినాయక్‌ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రాకపోవడం, మధ్యాహ్నం 11దాటినా విద్యార్థులు రాకపోవడం, భవిత కేంద్రంలో టీచర్లు లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలను నిర్వహిస్తుంటే కేంద్రంలో ఉండకుండా కార్యాలయాల చుట్టూ పని ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. 11గంటలు దాటినా పిల్లలు రాకపోతే పిల్లలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఇది కాకుండా ఫిజియోథెరపీ పనితీరును కూడా ఆయన పరిశీలించారు. ఇదిలా ఉండగా ఇక్కడి ఫిజియోథెరపిస్ట్‌ విజయరాణి మరికొన్ని చోట్ల కూడా డిప్యూటేషన్‌ చేస్తున్నారు. దీంతో చికిత్స నిర్వహించవలసిన రోజున నిర్వహించడంలేదు. దీని వల్ల బయట ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలు అందడంలేదు. ఈవిషయమై ఐఆర్‌టీ టీచర్‌ శైలజను వివరణ కోరగా పలుచోట్ల ఆమె డిప్యుటేషన్‌ చేస్తుండడం వల్ల ఆమె వచ్చినప్పుడు మాత్రమే సేవలందుతున్నాయన్నారు. ఈవిషయంపై ఎంఈవోను వివరణ కోరగా భవిత కేంద్రం నిర్వహణ అధ్వానంగా ఉన్నమాట వాస్తవమని, నివేదికను పైఅధికారులకు పంపించనున్నట్టు పేర్కొన్నారు.

ప్రైవేట్‌ పాఠశాలల బంద్‌

రాజానగరం: కర్నూలు జిల్లాలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనలో పరామర్శించేందుకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌ ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్యాల కార్యదర్శి పుల్లయ్యపై విద్యార్థి సంఘాల దాడిని నిరసిస్తూ రాజానగరంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సోమవారం స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మండల కేంద్రమైన రాజానగరంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రైవేట్‌ పాఠశాలలను మూసివేసి రాజానగరం గాంధీబొమ్మ సెంటర్‌లో తన నిరసన తెలియజేశారు. పరామర్శించేందుకు వెళ్లిన నాయకులపై ఇటువంటి దాడులు చేయడం అన్యాయమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అసోసియేషన్‌ తరపున తీర్మానించారు. గాంధీబొమ్మ సెంటర్‌ నుంచి సాయిబాబా మందిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రైవేట్‌ స్కూల్స్‌ అధ్యక్షుడు



గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న కాన్వెంట్స్‌ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు

వై.నాగేశ్వరావు, కార్యదర్శి వీరవెంకట్రావు, కోశాధికారి జయరాజ్‌, గౌరవ అధ్యక్షుడు ఆర్‌వీఎస్‌ఎస్‌ ప్రసాద్‌, శ్రీను, దివ్య స్కూల్‌, హర్షవర్ధన స్కూల్‌తోపాటు మండలంలో వివిధ గ్రామాల్లోని కాన్వెంట్స్‌ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్‌ సరుకులు సక్రమంగా అందించండి

తహసీల్దార్‌ కనకం చంద్రశేఖరరావు



డీలర్లతో సమావేశమైన తహసీల్దార్‌

సీతానగరం: ప్రజలకు రేషన్‌ సరుకులు సక్రమంగా అందించాలని తహసీల్దార్‌ కనకం చంద్రశేఖరరావు సూచించారు. సోమవారం తహసీల్దార్‌ కార్యాలయంలో డీలర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌ ఇబ్బందుల వల్ల, వృద్ధులు, కష్టపడి పనిచేసేవారి వేలిముద్రలు త్వరగా రావని అందుచేత డీలర్లు అందరూ ఓపికగా వేలిముద్రలు తీసుకుని వారికి సరుకులు అందేలా చూడాలన్నారు. గతంలో గొడౌన్‌ నుంచి డీలర్లు అరువు తీసుకున్న వాటికి చెల్లించిన సొమ్ములకు బ్యాంకు స్టేట్‌మెంట్‌ ఇవ్వాలని ఎఎస్‌వో రామారావు కోరారు. ఈకార్యక్రమంలో మండలంలోని డీలర్లందరూ పాల్గొన్నారు.

జాతీయస్థాయి విద్యార్థుల సాధన సర్వే

సీతానగరం: నవంబర్‌ 13న జతీయ సాధన సర్వే జరగనున్నదని సీతానగరం ఎంఈవో స్వామినాయక్‌ తెలిపారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ విద్యార్థులు నేషనల్‌ అచీవ్‌మెంట్‌ సర్వే-2017 ద్వారా విద్యార్థులలో అభ్యసన ఫలితాలు పరీక్షించనున్నాయన్నారు. విద్యార్థులు ఎంతవరకు నేర్చుకున్నారో తెలుసుకోవడం కోసం జాతీయస్థాయిలో సర్వే నిర్వహించనున్నారు. దీనిపై 21, 22, 23 తేదీలలో టెలికాన్ఫరెన్స్‌ జరుగుతుందన్నారు. ఈకాన్ఫరెన్స్‌కు ఉపాధ్యాయులందరూ హాజరుకావాలన్నారు. ఈ సర్వే నిమిత్తం దేశంలోని ప్రతి జిల్లాలోను కొన్ని పాఠశాలలను ఎంపికచేసి మొత్తం 30లక్షల మందికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సర్వేగా కేంద్రం చెబుతోందన్నారు. ఈ పరీక్ష ప్రాథమిక స్థాయిలో 3, 5 తరగతులు, ప్రాథమికోన్నతస్థాయిలో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తారన్నారు. ఈ పరీక్షలలో తెలుగు, ఆంగ్లం, గణితం, సామాన్యశాస్త్రం, సాంఘీక శాస్త్రం, ఉర్దూ సబ్జెక్టులలో విద్యార్థులను పరీక్షిస్తారన్నారు. పరీక్ష అనంతరం వాటిని మూల్యాంకనం చేసి జిల్లాల వారీగా పరిస్థితిపై నివేదికలు పంపనున్నామన్నారు.

బంద్‌ విజయవంతం

దివాన్‌చెరువు: ఆంధ్రప్రదేశ్‌ స్టేట్‌ ప్రైవేట్‌ స్కూల్స్‌ మేనేజ్‌మెంట్‌ అసోసియేషన్‌(అప్సా) రాష్ట్ర నాయకులపై దాడికి నిరసనగా తాము ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో సోమవారం ప్రైవేట్‌ పాఠశాలల బంద్‌ విజయవంతమైందని తూర్పుగోదావరి జిల్లా ప్రైవేట్‌ పాఠశాలల అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి వీఆర్‌ తిక్కన తెలిపారు. సోమవారం దివాన్‌చెరువు గ్రామంలో ఆయన విలేఖర్లతో మాట్లాడారు. కర్నూలులో ఓ ప్రైవేట్‌ పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని, ఆ మృతదేహాన్ని చూడటానికి వెళ్లి ఆంధ్రప్రదేశ్‌ ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్‌(అప్సా) నాయకులపై కొన్ని విద్యార్థి సంఘాలు దాడికి దిగడాన్ని నిరసిస్తూ తాము ఈ బంద్‌కు పిలుపు నిచ్చామన్నారు. ఈ పిలుపు మేరకు అన్ని ప్రైవేట్‌ పాఠశాలలు సోమవారం మూసివేసి బంద్‌ పాటించాయని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.

గ్యాస్ సమస్యలకు పరిష్కారం

కోరుకొండ: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో వంటగ్యాస్ పంపిణీలో ఎదురైన సమస్యలకు పరిష్కారం లభించింది. గ్రామంలో ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేయడంలేదని అదనంగా సొమ్ము వసూలు చేస్తున్నారంటూ శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు సమాచార హక్కు చట్టం బృందానికి ఫిర్యాదు చేశారు. దీనిపై సంబంధిత బృందం గ్రామంలో ఎంఎస్‌వో రామారావు సమక్షంలో బృందం నాయకులు నాగేశ్వరరావు, విజయ భారతి, శ్రీలక్ష్మి, ఎస్.కుటుంబరావు తదితరులు గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరిపారు. ఎట్టకేలకు నిబంధనల ప్రకారం ఇంటింటికీ గ్యాస్ అందజేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం దొరికింది.

ఏడీబీ రోడ్డు విస్తరణ.. భూసేకరణకు ప్రతిపాదనలు

రాజానగరం: ఏడీబీ రోడ్డు విస్తరణలో భాగంగా సామర్లకోట నుంచి రాజానగరం వెళ్లే మార్గాన్ని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ, రహదారిని ఆనుకుని ట్రంపెట్ రోడ్డు వేసేందుకు రైతులు నుంచి అవసరమైన భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు రాజానగరం తహసీల్దార్ జి.అనంతలక్ష్మి సత్యవతిదేవి సోమవారం తెలిపారు. మండలంలో కానవరం శివారు రామస్వామిపేటలో సర్వే నంబరు 705/1ఎ, 708/2బి వగైరాలు, రాజానగరంలో 200/1; 2001/1ఎ; 122/1బి, 2 వగైరాలు నుంచి ప్రభుత్వం భూసేకరణకు ప్రతిపాదించిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా గ్రామాల్లోని రైతులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత రైతులంతా ఈనెల 23, 24, 31 తేదీల్లో రాజమహేంద్రవరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి హాజరై భూమిపై హక్కును రుజువుచేసే ధ్రువపత్రాలు దాఖలు చేయాల్సి ఉంటుందని రైతులంతా సహకరించాలని ఈసందర్భంగా తహసీల్దార్ కోరారు.

ప్రజావాణికి పలు దరఖాస్తులు

కోరుకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి మీకోసం కార్యక్రమంలో పలువురు సమస్యలపై ఫిర్యాదు చేశారు. మండలంలోని పలుగ్రామాల నుంచి రేషన్‌కార్డులు కావాలని, పింఛన్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ భగవాన్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామరెవెన్యూ అధికారులు ఐపీఎస్ సీవో సీతారామలక్ష్మి, పంచాయతీరాజ్ జేఈ రామకృష్ణ పాల్గొన్నారు.

రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

కోరుకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీరంగపట్నం గోదావరి గ్రామీణ బ్యాంక్, విజయాబ్యాంక్, బూరుగుపూడి విజయా బ్యాంక్ పరిధిలోని గ్రామాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో ఎంపీపీ బుద్దా నూకరత్నం, జెడ్పీటీసీ మళ్ల వెంకటరత్నం, జన్మభూమి కమిటీ సభ్యులు అడపా వీరబాబు, ఇసుపాటి ప్రదీప్‌కుమార్, దిడ్డి మాదవరావు, రెయిలేసి లక్ష్మి, బూసి ధర్మారావు, తెలగాశెట్టి వెంకటలక్ష్మి, అల్లు జయశ్రీ, బుద్ధాబాపూజీ, మళ్ల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : నక్షత్రం
రామదుర్గ : పటేల్ సార్
కోరుకొండ:
రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక



శిథిలావస్థలో దర్శనమిస్తున్న మార్కెట్ యార్డులోని మరో షెడ్డు



నూతనంగా నిర్మించిన మార్కెట్ షెడ్డును చూపుతున్న పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు

మార్కెట్ యార్డు షెడ్ల పునర్నిర్మాణానికి

నిధులు మంజూరు

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

రాజానగరం: నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని శిథిలావస్థకు చేరుకున్న మార్కెట్ యార్డులోని షెడ్ల పునర్నిర్మాణానికిగాను రూ.9లక్షలు నిధులు మంజూరైనట్టు పంచాయతీ కార్యదర్శి కె.హనుమంతరావు తెలిపారు. 'పునా(అ)దిలోనే నిలిచిపోయిన మార్కెట్ యార్డు నిర్మాణం' శీర్షికతో సోమ వారం 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనంపై పంచాయతీ కార్యదర్శి స్పందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో బ్రిటీష్ కాలం నాటి నిర్మించిన మార్కెట్ షెడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. షెడ్ల పునర్నిర్మించేందుకుగాను విలేజ్ హట్ పథకంలో ఇటీవల ప్రభుత్వం ఇటీవల రూ.9లక్షలు మంజూరయ్యాయన్నారు. వీటిలో70శాతం నిధులు మహాత్మాగాంధీ జాతీయఉపాధి హామీ పథకం కాగా, మిగిలిన 30శాతం నిధులు గ్రామ పంచాయతీ భరిస్తుందన్నారు. ఈ నిధులతో ఇప్పటికే ఒక షెడ్డు నిర్మించగా, మరో షెడ్డును కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఇంకా నిధులు మిగిలి ఉంటే శిథిలావస్థలో ఉన్న మరో షెడ్డును తొలగించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామన్నారు. అలాగే గతంలో పోల్చితే మార్కెట్‌లో సాగుతున్న వారపు సంతలు నిర్వహణ ద్వారా పంచాయతీకి భారీగా ఆదాయం సమకూరుతుందన్నారు.

మాంసం దుకాణాలు తరలిస్తాం

రాజానగరం సంత మార్కెట్‌లోకి వెళ్లే ప్రధాన మార్గాలు ప్రారంభంలో ఉన్న మాంసం దుకాణాలను మార్కెట్‌లో వెనుకవైపునకు తరలించే దిశగా చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు తెలిపారు. వారపు సంతలు సమయంలోనే కాకుండా నిత్యం మార్కెట్‌లో కోడి, మేక మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, దీంతో మార్కెట్‌కు వచ్చే శాఖాహారులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మాంసాహార దుకాణాలను వెనుక భాగంలో ఉన్న చేపల దుకాణాల చెంతకు తరలిస్తామన్నారు.

బ్యాంకు రుణాలకు 52మంది అభ్యర్థుల ఎంపిక

రాజానగరం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ రుణాలు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 52మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఈవోపీఆర్ అండ్‌ఆర్డీ జాన్ మిల్టన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన రాజానగరంలోని ఎస్‌బీఐ, ఐవోబీ, కెనరా బ్యాంకు మేనేజర్లు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. దీనిలో భాగంగా మండలంలోని జి.యర్రంపాలెం, నామవరం, కలవచర్ల, సీతారాంపురం గ్రామాల్లో వివిధ యూనిట్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 52 మంది అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. ఈ ఇంటర్వ్యూల్లో జడ్పీటీసీ సభ్యులు కొల్లం రత్నం, మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు



విశ్వేశ్వరునికి ఏకాదశ రుద్రాభిషేకం దృశ్యం

విశ్వేరునికి ఏకాదశ రుద్రాభిషేకం

కోరుకొండ: స్థానిక అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామివారికి సోమవారం శ్రావణ ఆగమశాస్త్రం ప్రకారం ఆలయ ప్రధానార్చకులు కాళ్లకూరి మూలేశ్వరశర్మ ఆధ్వర్యంలో నమకచమకాలతో స్వామివారి ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచామృతాలు, వివిధ రకాల పండ్ల రసాలు, మంచిగంధం, పన్నీరు, సుగంధ ద్రవ్యాలు, విభూది వట్టివేళ్లతో స్వామివారి అభిషేకం భక్తి ప్రపత్తులతో జరిగింది. అనంతరం స్వామివారికి సహస్ర మారేడు దళాలతో అర్చన నిర్వహించారు. అమ్మవారికి సహస్రకుంకుమార్చన జరిగింది. అనంతరం సేవాకాలం తీర్థప్రసాదగోష్టి జరిగింది. అదేవిధంగా మండలంలోని గాదరాడ ఓంశివశక్తిపీఠంలో గల తారకేశ్వరస్వామివారికి, కణుపూరు పంచముఖ మల్లికార్జున స్వామివారికి, బూరుగుపూడి భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామివారికి, బుచ్చింపేట, దోసకాయలపల్లి కోటికేశవరం, రాఘవాపురం శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిగాయి.

బడి బడిలో స్వచ్ఛ ఉత్సవం

సీతానగరం: పాఠశాలల్లో స్వచ్ఛ ఉద్యమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మానవవనరుల అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ కార్యక్రమాల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాన్ని ప్రారంభిస్తుందని ఎంఈవో స్వామినాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటి నుంచి 15వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఇందుకోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించారన్నారు. సెప్టెంబరు 1న ప్రతి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించేలా క్షేత్రస్థాయి ఆదేశాలు జారీచేశారన్నారు. ఇందుకుగాను ప్రేరణాత్మక వీడియోలు, ప్రతిజ్ఞ, యూట్యూబ్‌లో 6 రకాల పాటలు, పాఠశాలల్లో నిర్వహించాల్సిన రోజువారీ కార్యక్రమాల వివరాలు రాజధాని అమరావతి నుంచి విడుదల అయ్యాయన్నారు. ఈమేరకు సెప్టెంబరు 1న స్వచ్ఛ విద్యాలయంపై మండలస్థాయిలో జడ్పీటీసీ సభ్యులు ఎంపీపీ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, ఉపాధ్యాయులతో అవగాహన సదస్సు, 4న పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ ఛైర్మన్, ఎస్‌ఎంసీ సభ్యులు, ఏఎన్‌ఎం, ఏడబ్ల్యూడబ్ల్యూ మహిళా సభ్యులచే అవగాహన ర్యాలీ, 5న వనమహోత్సవం, మొక్కలను నాటడం, నాటిన మొక్కలను దత్తత తీసుకోవడం, 6న పాత దస్త్రాలు, పాడైన ఫర్నిచర్, ఉపయోగపడని పరికరాలు, సామగ్రిని పాఠశాల నుంచి తొలగించడం, 7న పాఠశాల తరగతి గదులను అలంకరించడం, 8న విద్యార్థులకు స్వచ్ఛతపై వ్యాసరచన, క్విజ్ పోటీల నిర్వహణ, 11న పాఠశాల సముదాయ స్థాయిలో పోటీల నిర్వహణ, బహుమతులు ప్రదానం, 12న మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం, రన్నింగ్ వాటర్ సదుపాయం, చేతులు శుభ్రపరిచే దినోత్సవంగా కార్యక్రమాల నిర్వహణ, 13న మండలస్థాయిలో విద్యార్థులకు పోటీలు, 14నస్వచ్ఛతకోసం జరిగిన కార్యక్రమాలపై ఫొటో ప్రదర్శన, 15న మండలస్థాయిలో విజేతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

25 నుంచి వరసిద్ధి వినాయక ఉత్సవాలు ప్రారంభం

దివాన్‌చెరువు: లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో వెంచేసి ఉన్న శ్రీవరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 25 నుంచి ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సోమవారం తెలిపింది. 25నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలు 2 వరకు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 3న స్వామివారి ఊరేగింపు, నిమజ్జనోత్సవం ఉంటుందని అలాగే అదే నెల 10న భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు. వినాయక చవితి పర్వదినాన ప్రతిఇంటికి స్వామివారి ప్రసాదం, వ్రతకల్ప అక్షితలు, పెన్నులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరం హైస్కూల్లో విధులు నిర్వర్తించి, ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన 15మంది ఉపాధ్యాయులను స్థానిక ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా సత్కరించారు. అలాగే ఇతర పాఠశాలలు నుంచి 20మంది ఉపాధ్యాయులను ఘనంగా స్వాగతించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోటకూర నాగేశ్వరరావు, పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ఉల్లిబాబూరావు, నాయకులు కొంతం నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 4
రాజమహేంద్రవరం సిటీ
మంగళవారం 22/8/2017
రాజమహేంద్రవరం సిటీ । అర్బన్ । దేవీచౌక్ । ప్రకాష్‌నగర్ । కల్చరల్ । లీగల్

వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరుచోట్ల సోమవారం జరిగిన రోడ్డుప్రమాదాల్లో నలుగురు గాయపడ్డారు. శాటిలైట్ సిటీనుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను అదే రోడ్డులోని క్రిస్టియన్ ఆస్పత్రి వద్ద ఒక వాహనం ఢీకొట్టింది. డ్రైవర్ శివతోపాటు మరో ఇద్దరు గాయపడ్డారు. క్వారీ సెంటర్‌లో బిక్కవోలుకు చెందిన నీలపాల వీరబాబు బైక్‌పై వెళ్తుండగా ఏపీ05బీహెచ్5214 నెంబర్‌గల బైక్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడు గాయపడ్డాడు. బొమ్మూరు, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమ చికిత్సపై..

ఆర్ట్సు కళాశాలలో శిక్షణ తరగతులు ప్రారంభం



శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్‌కుమార్

రాజమహేంద్రవరం అర్బన్: నగరంలోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 'ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమచికిత్స' అనే అంశంపై మూడురోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ సెట్రాజ్ సీఈవో వైవీ రమణ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో పాల్గొని సమాజ సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మనుషులందరిలోను మానవత్వం పెంచవచ్చన్నారు. యువత అందరికీ ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమచికిత్సపై శిక్షణ చాలా ఉపయోగపడుతుందన్నారు. యువజన సర్వీసులశాఖ యువతను బలోపేతం చేయడానికి ఎన్నో రకాలైన పథకాలను ప్రారంభిస్తోందని, వారిలో స్కిల్స్ పెంపొందిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ప్రపంచంలో అత్యంత గొప్పదన్నారు. సేవా కార్యక్రమాల్లో అందరికంటే ముందుండి మనుషుల ప్రాణాలు కాపాడుతుందన్నారు. యువత ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని, ప్రతి ఏడాదిలానే ఈసారి కూడా మెగా రక్తదానశిబిరం నిర్వహించి రెడ్‌క్రాస్ కార్యక్రమాలను విద్యార్థులకు చేరేలా చూస్తామని స్పష్టం చేశారు. రెడ్‌క్రాస్ రీజనల్ కోఆర్డినేటర్ గంటా వెంకటరవికుమార్ మాట్లాడుతూ ప్రథమచికిత్స అనేది ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్నారు. ఇది మనిషికి ఒక సాధనం వంటిదని, దీని వల్ల ఆపదలో ప్రాణాలను ఏవిధంగా కాపాడాలో తెలుస్తుందని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణలో కృత్రిమశ్వాస, హార్టు ఎటాక్, సీపీఆర్, డీఆర్ఏబీసీ, చేతులు, కాళ్లు విరిగినప్పుడు కట్లు, శరీరం కాలినప్పుడు తీసుకోవాల్సిన మెళకువలు తెలియజేశారు. వరదలు, తుపానులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా వివరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డి.రుద్ర, డాక్టర్ ఎం.గౌతమ్, కోఆర్డినేటర్ రమేష్, డీఎఫ్‌వో ఎస్.మల్లేశ్వరరావు, డాక్టర్ పి.షణ్ముఖరావు, జె.యాకోబ్, రీసోర్సుపర్సన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

లాటరీ ద్వారా ఇళ్ల కేటాయింపు: ప్రజావాణిలో సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: ఇళ్లు కావాలని ఒకసారి దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే నవంబర్ నాటికి అర్హులైన 3,300మంది లబ్ధిదారులకు లాటరీద్వారా ఇళ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఆయా వార్డుల్లో లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సివిల్ తగాదాలు పరిష్కరించబోమని, సివిల్ తగాదాలు న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆలమూరు మండలానికి చెందిన సుంకం కృష్ణార్జునుడు మండలానికి సంబంధించిన లంక భూములను సాగు చేసుకోడానికి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరానికి చెందిన బద్దె నారాయణమ్మ కుమారుడు జార్జి ఆంటోని తన తండ్రికి మాజీ సైనికుల కోటాలో రాజానగరంలో నాలుగెకరాల భూమిలో మట్టిని చదును చేసుకోడానికి అనుమతి ఇప్పించాలని కోరారు. రాజమహేంద్రవరం రూరల్ రాజవోలు గ్రామానికి చెందిన మణికంఠ తనతండ్రి రామకృష్ణుడు స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు పంచాయతీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, అనుమతి ఇప్పించాలని దరఖాస్తు చేశారు. రత్నంపేటకు చెందిన దాసరి అనంతలక్ష్మి చాలా పేద కుటుంబమని, ఆమెకు ఇల్లు మంజూరు చేయాలని కార్పొరేటర్ విజయభారతి దరఖాస్తుదారుతో కలిసి వినతిపత్రం అందజేశారు. తుమ్మలావకు చెందిన పడాల మణెమ్మ భర్త చనిపోయి 14ఏళ్లు అయ్యిందని, అప్పట్లో చనిపోయిన ధ్రువీకరణ పత్రం తీసుకున్నామని, అగ్నిప్రమాదంలో ఈ ఘరణ ధ్రువీకరణపత్రం కాలిపోయిందని, తిరిగి ఆ పత్రం అందజేసి వితంతు పింఛను ఇప్పించాలని కోరారు. అన్నపూర్ణమ్మపేటకు చెందిన సీహెచ్ చిన్నారి, కె.శ్యామల, గోరక్షణపేటకు చెందిన మహంతి విమల, రూరల్ మండలం శాటిలైట్ సిటీకి చెందిన సయ్యద్ ఫియాబేగం, తాడితోటకు చెందిన రెడ్డి సీత, ధవళేశ్వరంనకు చెందిన బి.శ్యామల తమ ఇళ్లు నిర్మించి ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో డీఎస్ శర్మ, తహసీల్దార్ టి.రాజేశ్వరరావు, ఏఎస్‌ఓ కె.ప్రసాద్, ఏఎస్‌డబ్ల్యుఓ కె.డేవిడ్‌రాజు, బీసీ సహాయ సంక్షేమ అధికారిణి సీహెచ్ నాగలక్ష్మి, హౌసింగ్ ఏఈ ఎన్‌వీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో మహిళలపై దాడులు

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక చర్చిపేటకు చెందిన రూప అనే మహిళపై ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చారు. ప్రకాష్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. చర్చిపేటకు చెందిన రూపా అనే మహిళ ప్రకాష్‌నగర్‌లో చక్రవర్తి అపార్ట్‌మెంట్ వద్ద పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అపార్ట్‌మెంట్‌వద్ద పనిచేస్తుండగా ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సాంబశివరావుపేటకు చెందిన పొన్నాడ లలిత అనే మహిళ ఇంట్లో హనుమంత్, కుమారి అనే ఇద్దరు అద్దెకుంటున్నారు. వారు ఖాళీ చేయకుండా లలితతో గొడవలు పడుతున్నారు. సోమవారం ఆమెతో గొడవపడి గాజు పెంకుతో దాడి చేశారు. దీంతో ఆమెను బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	ఆనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	ఆనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ

బీమాతోనే కార్మికుల జీవితాలకు ధీమా

టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న నక్కా చిట్టిబాబు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): కార్మికుల సంక్షేమంకోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ఉపయోగించుకుని బీమా పథకాల్లో చేరితే కార్మికుల కుటుంబాలకు ధీమా ఉంటుందని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం నెలవారీ సమావేశం ఆయన కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవలకాలంలో తొర్రేడుకు చెందిన సెంట్రింగ్ కార్మికుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా నగరానికి చెందిన కార్మికుడు ఒకరు భవనంపైనుంచి పడి అపస్మారకస్థితిలో ఉన్నారన్నారు. ఇలాంటి ప్రమాదకర సంఘటనల్లో కార్మికుల కుటుంబాలు అన్యాయమైపోకుండా బీమా కొంత ఆర్థిక దన్నుగా ఉంటుందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘంతో కలిసి ఉన్న 13 కార్మిక సంఘాలు టీఎన్‌టీయూసీకి అనుబంధమయ్యాయని తెలిపారు. వీటన్నింటికీ స్వంత భవనాల నిర్మాణానికి ఒక్కో సంఘానికి 150 చదరపు గజాల స్థలాన్ని కేటాయించడానికి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య హామీ ఇవ్వడమే కాకుండా ఆ దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్న ప్రభుత్వానికి సహాయసహకారాలు అందించాలన్నారు. పేదలకు పెద్దఎత్తున చేపడుతున్న గృహాల్లో కార్మికులకు కూడా ఇళ్లు మంజూరు చేయాలని తీర్మానించామన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ విధిగా రూ.110 చెల్లించి సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరి వివిధ ప్రయోజనాలు వినియోగించుకోవాలని కోరారు. చంద్రన్న బీమాలో జిల్లావ్యాప్తంగా 26లక్షలమంది కార్మికులు చేరారని తెలిపారు. దీనిలో కూడా కార్మికుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తీడ నరసింహమూర్తి, ఏఆర్‌వీ మల్లేశ్వరరావు, బండారు వెంకట నరసింహరావు, యాళ్ల శ్రీనివాసరావు, పెదగాడ సూరాచార్యులు పాల్గొన్నారు.

రేపు సీతారామ కథాసుధా-సుందరకాండ ఆవిష్కరణ

గోదావరి సిటీ: సీనియర్ జర్నలిస్టు దీక్షితుల సుబ్రహ్మణ్యం సులభ శైలిలో అందించిన శ్రీమద్రామాయణసారం సీతారామ కథాసుధా ఐదో భాగం సుందరకాండ ఆవిష్కరణ సభ ఈనెల 23వ తేదీ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఆనం రోటరీ హాల్‌లో జరుగుతుందని ఆర్ఆర్ పబ్లిషర్స్ నిర్వాహకులు జమ్మారమేష్ రాజా తెలిపారు. సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ విశిష్టఅతిథిగా హాజరై గ్రంథావిష్కరణ చేసి అనుగ్రహభాషణం గావిస్తారని, దేవాదాయశాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు హాజరుకానున్నారని, సభకు ప్రముఖ రోటేరియన్ పట్టపగలు వెంకట్రావ్ అధ్యక్షత వహిస్తారని డాక్టర్ టీవీ నారాయణరావు గ్రంథ సమీక్ష గావిస్తారని, దుబాయ్ తెలుగు సంఘం ప్రతినిధులు జాఫర్ ఆలీ, పొట్రురాజు, ఆదిత్యా విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, షిరిడీసాయి విద్యానికేతన్ డైరెక్టర్ తంబాబత్తుల శ్రీధర్, ట్రిప్స్ విద్యాసంస్థ డైరెక్టర్ బాలాత్రిపురసుందరి, నలందా విద్యాసంస్థ డైరెక్టర్ డి.నిర్మలా, రిటైర్డ్ న్యాయాధికారి వెంపాటి విశ్వనాథం, విశ్వహిందూపరిషత్ ప్రతినిధి గొల్లపూడి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, ఇతర నగర ప్రముఖులు హాజరుకానున్నారని.. సాహిత్యాభిమానులు, పురప్రముఖులు ఈ సభను జయప్రదం చేయాలని దీక్షితుల సుబ్రహ్మణ్యం, జె.రమేష్‌రాజా కోరారు.

అపస్మారక స్థితిలో ఉన్న మహిళ ఆస్పత్రికి తరలింపు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయం సమీపంలో 50ఏళ్ల వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో పడి ఉందని త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం సంఘటనా స్థలానికి చేరుకున్న త్రీటౌన్ పోలీసులు అపస్మారకస్థితిలో పడిఉన్న ఆ మహిళను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వివరాలు తెలియలేదు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

21-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	20-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

దళితులపై వేధింపులు తగవు: ఆర్‌పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్

దేవీచౌక్: దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆర్‌పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులపై వేధింపులు తగవన్నారు. కొన్ని సంఘటనలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఇటీవల దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ముందుగా అంబేద్కర్ చూపిన విద్యావిలువలు, సంస్కరణల గురించి తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమానికి పొట్నూరి అప్పలస్వామి అధ్యక్షత వహించగా దుడ్డే త్రినాథ్, డీవీ రమణమూర్తి, ఆరికె చెట్టి, లంక దుర్గాప్రసాద్, కాసా రాజు పాల్గొన్నారు.

'చవితికి మట్టి విగ్రహాలే వినియోగించండి'

రాజమహేంద్రవరం సిటీ: వినాయక చవితికి ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని మేయర్ పంతం రజనీ శేషసాయి పిలుపునిచ్చారు. స్థానిక పుష్కరాలరేవు వద్ద స్వాతి ప్రమోటర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకపక్క పర్యావరణంపై ప్రజలకు అవగాహన పెంచడంతోపాటు వేలాది మట్టివిగ్రహాలను రాజమహేంద్రవరంలో ప్రజలకు ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతరులు కూడా ముందుకు రావాలన్నారు. సంస్థ ప్రతినిధి పి.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం ద్వారా నదీ జలాలు కలుషితం కాకుండా పరిరక్షించుకోవచ్చని చెప్పారు. ఈ చైతన్య స్ఫూర్తిస్థాయిలో ప్రజలకు వచ్చే వరకు ఉచితంగా ప్రతిఏడాది మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ కృష్ణారెడ్డి ఆశయమని చెప్పారు. కార్యక్రమంలో జి.రామారావు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మేయర్ రజనీశేషసాయి

ప్రతి పేదవాడికి ఇల్లు రావాలి: మేయర్ రజనీ


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

రాజమహేంద్రవరం సిటీ: ప్రతి పేదవాడికి ఇల్లు రావాలనే ఆలోచనతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మేయర్ పంతం రజనీ శేషసాయి అన్నారు. 39వ డివిజన్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం జరిగిన సమావేశంలో అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకుని చలానాలు కట్టిన లబ్ధిదారులకు మేయర్ రశీదులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు ఇళ్లు రావడం ఆనందంగా ఉందని, ఇంకా మిగిలి ఉన్న కొంతమంది తమకు ఇళ్లు రాలేదని నిరాశ చెందవద్దని, మలివిడతలో అందరికీ ఇళ్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశానికి వచ్చిన వారందరికీ తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇచ్చే ప్రక్రియపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వనం-మనంలో భాగంగా 500మొక్కలను పంచారు. మూడేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ ప్రచార పరిషత్ పరీక్షల్లో
ఉత్తీర్ణులకు బహుమతులు

గోదావరి సిటీ: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్, జిల్లా ధర్మ ప్రచార మండలి ఆధ్వర్యంలో 34వ సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో పరిషత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. 6, 7 తరగతులకు సంబంధించి ధర్మ పరిచయం విభాగాల్లో ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి జడ్‌పీపీ హైస్కూల్ 7వ తరగతి విద్యార్థి ఎం.సూర్యగణేష్ ప్రథమ బహుమతి సాధించగా రామచంద్రపురం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 6వ తరగతి విద్యార్థిని సీహెచ్ వాసవి ద్వితీయ బహుమతిని, అయినవిల్లి మండలం కొంకుదురు జడ్‌పీపీ హైస్కూల్ 6వ తరగతి విద్యార్థిని ఎం.సంప్రీత తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. 8, 9, 10వ తరగతులకు సంబంధించి ధర్మ ప్రవేశిక విభాగంలో కపిలేశ్వరపురం మండలం అంగర జడ్‌పీపీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని ఎస్.శృతి ప్రథమ బహుమతిని సాధించగా, రాయవరం మండలం ఎస్ఎస్ జడ్‌పీపీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని జి.సాయిదుర్గ ద్వితీయ బహుమతిని, రామచంద్రపురం వాగ్దేవి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని కె.బేబి లావణ్య తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఇంజనీర్ టి.లక్ష్మీనారాయణ విజేతలకు బహుమతులను అందజేసి టీటీడీ నిర్వహించే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని మరిన్ని బహుమతులు సాధించాలన్నారు. జిల్లా ధర్మ ప్రచార మండలి అమలాపురం సభ్యులు జి.నాగరాజు, హిందూధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఓరుగంటి నరసింహయోగి, ధర్మ ప్రచార మండలి సభ్యులు జి.నాగరాజు, డి.ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.


ప్రథమ బహుమతి విజేత సూర్యగణేష్‌కి సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

హీరోల స్ఫూర్తితో అభిమానుల సేవలు ప్రశంసనీయం

రాజమహేంద్రవరం సిటీ: మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో ఆయన అభిమానులు ఈ సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను చిరు అభిమానుల సంఘ నాయకులు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కంబాలచెరువు చిరంజీవి బస్‌స్టాండ్ వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణుగోపాలరాయుడు అధ్యక్షత వహించారు. దీనికి ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల, గుడా చైర్మన్ గన్ని కృష్ణ, వైసీపీ గ్రేటర్ అధ్యక్షుడు కందుల దుర్గేష్, కాంగ్రెస్ నాయకులు ఎన్వీ శ్రీను, అయ్యలగోపి, యెనుముల రంగబాబు, వై.శ్రీను, ఏడిద వెంకటేష్, గీతా ఫిలిప్స్ శాస్త్రీ, నందెపు శ్రీను, బోడా వెంకట్, రాయవరపు చిన్నా, అరిగెల బాబు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, మళ్ల వెంకట్రాజు అతిథులుగా హాజరయ్యారు. తొలుతగా గీతా ఫిలిప్స్ శాస్త్రి, గంటా వసుంధరరావు, పురంశెట్టి వీరబాబు, సతీష్, బొడ్డు రాము, ఆసూరి సుధాకర్, వై.బాబురావు, జూనియర్ ఆర్టిస్టు తదితరులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల మాట్లాడుతూ సమాజంలో సినీ హీరోల ప్రభావం చాలా ఉంటుందన్నారు. హీరోలను ఆదర్శంగా తీసుకుని సేవలు చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం గుడా చైర్మన్ గన్నికృష్ణ మాట్లాడుతూ ఏఎన్ఆర్, ఎన్టీఆర్ తర్వాత సమాజానికి సేవలందిస్తున్న హీరోలు చిరంజీవి, బాలకృష్ణలని అన్నారు. చిరంజీవి అభిమానులు ప్రతి ఏటా నగరంలో అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని, ఇటువంటి సేవలను నిర్వహిస్తున్న పడాలను ప్రత్యేకంగా అభినందించారు. యర్రా వేణుగోపాలరాయుడు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా చిరంజీవి అభిమానుల సంఘం నాయకులు పడాల శ్రీనివాస్, వై.శ్రీను తమ అభిమాన హీరో చిరంజీవి పుట్టినరోజు వేడుకలను వైభవంగా చేస్తున్నారని కొనియాడారు. దుర్గేష్ మాట్లాడుతూ చిరు అభిమానులు ఈ ఏడాది కళాకారులను, వివిధ రంగాల ప్రముఖులను సత్కరించడం, పేద వృద్ధులకు గొడుగులు పంచడం అభినందనీయమన్నారు. అనంతరం ముఖ్యఅతిథులు పేదలకు గొడుగులు పంచారు. చిరంజీవి అభిమానులు మధు, జాను, వల్లీ, అప్పలరాజు, నాగు, వెంకటేష్, నరసారావు, యశోదా ఫ్రెండ్ సర్కిల్ పడాల వెంకటేష్, నాగరాజు, రాంబే సాయి, వీరబాబు, బద్రి, శ్రీధర్, రాంబాబు పాల్గొన్నారు.


జూనియర్ ఆర్టిస్టును సత్కరిస్తున్న దృశ్యం

చిరు జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24మంది ఎంపిక

దేవీచౌక్: రాజీవ్‌గాంధీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో జీవీకే ఇన్ఫర్మేటిక్స్ అనుబంధ సంస్థ ఎరిటెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ జరిపిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 24మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరిని ఆ సంస్థ హైదరాబాద్ బ్రాంచ్‌లో నియమించిందన్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో తమ కళాశాల విద్యార్థులే కాకుండా ఇతర కళాశాలలవిద్యార్థులూ ఉండడం ఆనందదాయకమని చైర్మన్ జీవీ హర్షకుమార్ అన్నారు.

లయన్స్‌క్లబ్ కళ్లజోళ్ల పంపిణీ

గోదావరి సిటీ: కంటి వైద్యంపట్ల అవగాహన, కంటిశస్త్ర చికిత్సలకు సహాయం అందించాలన్నది లయన్స్ ఇంటర్నేషనల్ పిలుపని లయన్స్ పూర్వపు గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు తెలిపారు. స్వర్ణాంధ్రలో జరిగిన సమావేశానికి లయన్స్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. లయన్స్‌క్లబ్, స్వర్ణాంధ్ర సేవా సంస్థ, తుమ్మిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆగస్టు 6న జరిగిన ఉచిత వైద్యశిబిరంలో ఎంపికచేసిన 63 మందికి కళ్లజోళ్లను అందించారు. వాటి కొనుగోలుకు తుమ్మిడి చారిటబుల్ ట్రస్టు రూ.10వేల ఆర్థిక సహాయం చేసిందన్నారు. 18మందికి క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు చేయించి వారికి ఇతర ఖర్చులనిమిత్తం ఆర్థికసాయం అందించామన్నారు. లయన్స్‌క్లబ్ సభ్యులు కె.బుచ్చిరాజు, తుమ్మిడి అరుణ్‌కుమార్, శ్రీనివాస్, దుర్గాదేవి పాల్గొన్నారు. వైద్యశిబిరాలకు సహకరిస్తున్న చక్రధర్, పరమ హంస నేత్రాలయం, సీఆర్‌డీ డెంటల్ ఆస్పత్రి యాజమాన్యాలకు గుబ్బల కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి: కమిషనర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో పారిశుధ్య నిర్వహణలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ విజయరామరాజు ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఆయన కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలన్నారు. జోనల్ అధికారులుగా కార్పొరేషన్‌లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను నియమించామని, వారే బాధ్యత తీసుకుని ఆరోగ్యశాఖ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల విధులను పర్యవేక్షించాలన్నారు. ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగకుండా చర్యలు వేగవంతంగా తీసుకోవాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసి తనకు నివేదిక ఇవ్వాలని సూచించారు. సమావేశంలో రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ విజయరామరాజు.. హాజరైన అధికారులు

వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో నలుగురికి గాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో వేర్వేరుచోట్ల సోమవారం జరిగిన రోడ్డుప్రమాదాల్లో నలుగురు గాయపడ్డారు. శాటిలైట్ సిటీనుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను అదే రోడ్డులోని క్రిస్టియన్ ఆస్పత్రి వద్ద ఒక వాహనం ఢీకొట్టింది. డ్రైవర్ శివతోపాటు మరో ఇద్దరు గాయపడ్డారు. క్వారీ సెంటర్‌లో బిక్కవోలుకు చెందిన నీలపాల వీరబాబు బైక్‌పై వెళ్తుండగా ఏపీ05బీహెచ్5214 నెంబర్‌గల బైక్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడు గాయపడ్డాడు. బొమ్మూరు, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమ చికిత్సపై..

ఆర్ట్సు కళాశాలలో శిక్షణ తరగతులు ప్రారంభం

రాజమహేంద్రవరం అర్బన్: నగరంలోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలలో 'ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమచికిత్స' అనే అంశంపై మూడురోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ సెంట్రాజ్ సీఈవో వైవీ రమణ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో పాల్గొని సమాజ సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మనుషులందరిలోను మానవత్వం పెంచవచ్చన్నారు. యువత అందరికీ ప్రకృతి వైపరీత్యాలు, ప్రథమచికిత్సపై శిక్షణ చాలా ఉపయోగపడుతుందన్నారు. యువజన సర్వీసులశాఖ యువతను బలోపేతం చేయడానికి ఎన్నో రకాలైన పథకాలను ప్రారంభిస్తోందని, వారిలో స్కిల్స్ పెంపొందిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ ప్రపంచంలో అత్యంత గొప్పదన్నారు. సేవా కార్యక్రమాల్లో అందరికంటే ముందుండి మనుషుల ప్రాణాలు కాపాడుతుందన్నారు. యువత ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని, ప్రతి ఏడాదిలానే ఈసారి కూడా మెగా రక్తదానశిబిరం నిర్వహించి రెడ్‌క్రాస్ కార్యక్రమాలను విద్యార్థులకు చేరేలా చూస్తామని స్పష్టం చేశారు. రెడ్‌క్రాస్ రీజనల్ కోఆర్డినేటర్ గంటా వెంకటరవికుమార్ మాట్లాడుతూ ప్రథమచికిత్స అనేది ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్నారు. ఇది మనిషికి ఒక సాధనం వంటిదని, దీని వల్ల ఆపదలో ప్రాణాలను ఏవిధంగా కాపాడాలో తెలుస్తుందని తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణలో కృత్రిమశ్వాస, హార్టు ఎటాక్, సీపీఆర్, డీఆర్‌ఏబీసీ, చేతులు, కాళ్లు విరిగినప్పుడు కట్లు, శరీరం కాలినప్పుడు తీసుకోవాల్సిన మెళకువలు తెలియజేశారు. వరదలు, తుపానులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా వివరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డి.రుద్ర, డాక్టర్ ఎం.గౌతమ్, కోఆర్డినేటర్ రమేష్, డీఎఫ్‌వో ఎస్.మల్లేశ్వరరావు, డాక్టర్ పి.షణ్ముఖరావు, జె.యాకోబ్, రీసోర్సుపర్సన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్‌కుమార్

లాటరీ ద్వారా ఇళ్ల కేటాయింపు: ప్రజావాణిలో సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం అర్బన్: ఇళ్లు కావాలని ఒకసారి దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే నవంబర్ నాటికి అర్హులైన 3,300మంది లబ్ధిదారులకు లాటరీద్వారా ఇళ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఆయా వార్డుల్లో లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సివిల్ తగాదాలు పరిష్కరించబోమని, సివిల్ తగాదాలు న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆలమూరు మండలానికి చెందిన సుంకం కృష్ణార్జునుడు మండలానికి సంబంధించిన లంక భూములను సాగు చేసుకోడానికి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరానికి చెందిన బద్దె నారాయణమ్మ కుమారుడు జార్జి ఆంటోని తన తండ్రికి మాజీ సైనికుల కోటాలో రాజానగరంలో నాలుగెకరాల భూమిలో మట్టిని చదును చేసుకోడానికి అనుమతి ఇప్పించాలని కోరారు. రాజమహేంద్రవరం రూరల్ రాజవోలు గ్రామానికి చెందిన మణికంఠ తనతండ్రి రామకృష్ణుడు స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు పంచాయతీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, అనుమతి ఇప్పించాలని దరఖాస్తు చేశారు. రత్నంపేటకు చెందిన దాసరి అనంతలక్ష్మి చాలా పేద కుటుంబమని, ఆమెకు ఇల్లు మంజూరు చేయాలని కార్పొరేటర్ విజయభారతి దరఖాస్తుదారుతో కలిసి వినతిపత్రం అందజేశారు. తుమ్మలావకు చెందిన పడాల మణమ్మ భర్త చనిపోయి 14ఏళ్లు అయ్యిందని, అప్పట్లో చనిపోయిన ధ్రువీకరణపత్రం తీసుకున్నామని, అగ్నిప్రమాదంలో ఈ ధ్రువీకరణపత్రం కాలిపోయిందని, తిరిగి ఆ పత్రం అందజేసి వితంతు పింఛను ఇప్పించాలని కోరారు. అన్నపూర్ణమ్మపేటకు చెందిన సీహెచ్ చిన్నారి, కె.శ్యామల, గోరక్షణపేటకు చెందిన మహంతి విమల, రూరల్ మండలం శాటిలైట్ సిటీకి చెందిన సయ్యద్ ఫియాబేగం, తాడితోటకు చెందిన రెడ్డి సీత, ధవళేశ్వరంనకు చెందిన బి.శ్యామల తమ ఇళ్లు నిర్మించి ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో డీఎస్ శర్మ, తహసీల్దార్ టి.రాజేశ్వరరావు, ఏఎస్ఓ కె.ప్రసాద్, ఏఎస్‌డబ్ల్యుఓ కె.డేవిడ్‌రాజు, బీసీ సహాయ సంక్షేమ అధికారిణి సీహెచ్ నాగలక్ష్మి, హౌసింగ్ ఏఈ ఎన్‌వీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో మహిళలపై దాడులు

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక చర్చిపేటకు చెందిన రూప అనే మహిళపై ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చారు. ప్రకాష్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. చర్చిపేటకు చెందిన రూపా అనే మహిళ ప్రకాష్‌నగర్‌లో చక్రవర్తి అపార్ట్‌మెంట్ వద్ద పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అపార్ట్‌మెంట్‌వద్ద పనిచేస్తుండగా ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సాంబశివరావుపేటకు చెందిన పొన్నాడ లలిత అనే మహిళ ఇంట్లో హనుమంత్, కుమారి అనే ఇద్దరు అద్దెకుంటున్నారు. వారు ఖాళీ చేయకుండా లలితతో గొడవలు పడుతున్నారు. సోమవారం ఆమెతో గొడవపడి గాజు పెంకుతో దాడి చేశారు. దీంతో ఆమెను బంధువులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

బీమాతోనే కార్మికుల జీవితాలకు ధీమా

టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): కార్మికుల సంక్షేమంకోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ఉపయోగించుకుని బీమా పథకాల్లో చేరితే కార్మికుల కుటుంబాలకు ధీమా ఉంటుందని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం నెలవారీ సమావేశం ఆయన కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవలకాలంలో తొర్రేడుకు చెందిన సెంట్రింగ్ కార్మికుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా నగరానికి చెందిన కార్మికుడు ఒకరు భవనంపైనుంచి పడి అపస్మారకస్థితిలో ఉన్నారన్నారు. ఇలాంటి ప్రమాదకర సంఘటనల్లో కార్మికుల కుటుంబాలు అన్యాయమైపోకుండా బీమా కొంత ఆర్థిక దన్నుగా ఉంటుందని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘంతో కలిసి ఉన్న 13 కార్మిక సంఘాలు టీఎన్‌టీయూసీకి అనుబంధమయ్యాయని తెలిపారు. వీటన్నింటికీ స్వంత భవనాల నిర్మాణానికి ఒక్కో సంఘానికి 150 చదరపు గజాల స్థలాన్ని కేటాయించడానికి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య హామీ ఇవ్వడమే కాకుండా ఆ దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్న ప్రభుత్వానికి సహాయసహకారాలు అందించాలన్నారు. పేదలకు పెద్దఎత్తున చేపడుతున్న గృహాల్లో కార్మికులకు కూడా ఇళ్లు మంజూరు చేయాలని తీర్మానించామన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ విధిగా రూ.110 చెల్లించి సంక్షేమ బోర్డులో



సమావేశంలో మాట్లాడుతున్న నక్కా చిట్టిబాబు

సభ్యులుగా చేరి వివిధ ప్రయోజనాలు వినియోగించుకోవాలని కోరారు. చంద్రన్న బీమాలో జిల్లావ్యాప్తంగా 26లక్షలమంది కార్మికులు చేరారని తెలిపారు. దీనిలో కూడా కార్మికుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తీడ నరసింహమూర్తి, ఏఆర్‌వీ మల్లేశ్వరరావు, బండారు వెంకట నరసింహరావు, యాళ్ల శ్రీనివాసరావు, పెదగాడ సూరాచార్యులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

21-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	20-00
టమాట	38-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	ఆనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	ఆనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ

రేపు సీతారామ కథాసుధా-సుందరకాండ ఆవిష్కరణ

గోదావరి సిటీ: సీనియర్ జర్నలిస్టు దీక్షితుల సుబ్రహ్మణ్యం సులభ శైలిలో అందించిన శ్రీమద్రామాయణసారం సీతారామ కథాసుధా ఐదో భాగం సుందరకాండ ఆవిష్కరణ సభ ఈనెల 23వ తేదీ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఆనం రోటరీ హాల్‌లో జరుగుతుందని ఆర్‌ఆర్ పబ్లిషర్స్ నిర్వాహకులు జమ్మారమేష్ రాజా తెలిపారు. సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ విశిష్టఅతిథిగా హాజరై గ్రంథావిష్కరణ చేసి అనుగ్రహభాషణం గావిస్తారని, దేవాదాయశాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు హాజరుకానున్నారని, సభకు ప్రముఖ రోటేరియన్ పట్టపగలు వెంకట్రావ్ అధ్యక్షత వహిస్తారని డాక్టర్ టీవీ నారాయణరావు గ్రంథ సమీక్ష గావిస్తారని, దుబాయ్ తెలుగు సంఘం ప్రతినిధులు జాఫర్ ఆలీ, పొట్రురాజు, ఆదిత్యా విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, షిరిడీసాయి విద్యానికేతన్ డైరెక్టర్ తంబాబత్తుల శ్రీధర్, ట్రిప్స్ విద్యాసంస్థ డైరెక్టర్ బాలాత్రిపురసుందరి, నలందా విద్యాసంస్థ డైరెక్టర్ డి.నిర్మలా, రిటైర్డ్ న్యాయాధికారి వెంపాటి విశ్వనాథం, విశ్వహిందూపరిషత్ ప్రతినిధి గొల్లపూడి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, ఇతర నగర ప్రముఖులు హాజరుకానున్నారని.. సాహిత్యాభిమానులు, పురప్రముఖులు ఈ సభను జయప్రదం చేయాలని దీక్షితుల సుబ్రహ్మణ్యం, జె.రమేష్‌రాజా కోరారు.

అపస్మారక స్థితిలో ఉన్న మహిళ ఆస్పత్రికి తరలింపు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయం సమీపంలో 50ఏళ్ల వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని మహిళ అపస్మారక స్థితిలో పడి ఉందని త్రీటౌన్‌పోలీసులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం సంఘటనా స్థలానికి చేరుకున్న త్రీటౌన్ పోలీసులు అపస్మారకస్థితిలో పడిఉన్న ఆ మహిళను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వివరాలు తెలియలేదు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

మలికిపురం: లక్కవరం స్టేట్ బ్యాంకులో సోమవారం కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు నిర్వహించారు. అభ్యర్థులకు రుణాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాభవానీ, ఎంపీడీవో పీవీఎస్ఎస్ ప్రసాద్, మేడిచర్ల శ్రీనివాస్, ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.



ఈ రోడ్డు వెంట వెళ్లాలంటే నరకయాతనే

రాజోలు: పొన్నమండలో శ్మశానవాటిక సమీపంలో ఉన్న రోడ్డు అధ్వానంగా మారడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయంటూ ప్రయాణికులు, స్థానికులు వాపోతున్నారు. రోడ్డు కూడలిలో కంకరలేని గుంటలు ఏర్పడడంతో ప్రయాణం నరకంగా మారిందంటున్నారు. ప్రతిరోజు వందలాది మంది ప్రయాణించే ఈ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. కాట్రేనిపాడు, పొన్నమండ, గోగన్నమఠం గ్రామాలకు ఈ రోడ్డు అనుసంధానంగా ఉండడంతో అధిక సంఖ్యలో ప్రయాణికులు ఈ రోడ్డుమార్గం గుండానే ప్రయాణిస్తుంటారు. విద్యార్థులు కూడా రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు గుంతలుగా మారడంతో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణం నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.





బి.సావరంలో సొసైటీ సభ్యులకు విరాళాలు అందజేస్తున్న ఎంఈవో గోపాలకృష్ణ

విద్యార్థుల దాతృత్వం ప్రశంసనీయం

రాజోలు: చిన్న వయసులోనే విద్యార్థుల దాతృత్వం ప్రశంసనీయమని ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ అన్నారు. బి.సావరంలో శోభన స్కూలు విద్యార్థులు సేకరించిన రూ.1,09,242 విరాళాన్ని స్వరనయన రిహాబిలేషన్ డిజిబుల్ సొసైటీ సభ్యులు ఇ.తారకేశ్వరరావు, వై.రాంబాబులకు ఫాదర్ కె.ఆంటోనీ, ప్రిన్సిపాల్ కిస్టర్ మిదీషా ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలు అలవరుచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విరాళాలు సమకూర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.



డిగ్రీ కళాశాలలో ఇస్లాంపై ప్రసంగిస్తున్న సయ్యద్ రసూల్

ఇస్లాం అంటే శాంతిబాట

మలికిపురం: ప్రపంచవ్యాప్తంగా యువతీ, యువకులకు మతసామరస్యంపై ప్రపంచ శాంతి కోసం ప్రబోధిస్తున్న అహ్మదీయ ముస్లిం అంతర్జాతీయ సంస్థకు చెందిన ఇన్‌చార్జి హఫీజ్ సయ్యద్ రసూజ్ మలికిపురం ఎంవీఎన్ జేఎస్ అండ్ ఆర్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో ఇస్లాంపై ప్రబోధించారు. ఇస్లాం అంటే శాంతి అని, కొంతమంది స్వార్థపరులు ఇస్లాం పేరుతో అల్లర్లకు దిగుతున్నారని, జిహాద్ పేరుతో విధ్వంసాలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిహాద్ అంటే కృషి చేయడం, తమను తాము సంస్కరించడం అని చెప్పారు. విధ్వంసాలకు, అల్లర్లకు ఇస్లాం వ్యతిరేకమని, ప్రపంచంలోని 210 దేశాల్లో ఎవ్వరినీ ద్వేషించకు అనే నినాదంతో ఇస్లాం ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ ఆనంద్, ఎస్.వెంకటరత్నం, ఆర్.వెంకట్, పి.రవి, ఎన్.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలు రేపటికి వాయిదా

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో నేడు జరగాల్సిన కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు బ్యాంకు సమ్మె కారణంగా 23వ తేదీకి వాయిదా పడినట్టు ఎంపీడీవో వరప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రా బ్యాంకు బ్రాంచ్Xలో జరగబోయే రుణాల ఇంటర్వ్యూలు 23వ తేదీన బ్యాంకు మేనేజర్ల సమక్షంలో యదావిధిగా జరుగుతాయని తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

రాజోలు: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో ఉన్న బ్యాంకుల మూసివేతలను వ్యతిరేకిస్తూ యునైటెడ్ ఫామ్ ఆఫ్ బ్యాంకు యూనియన్లు మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చారు. ఎన్ఐఏల భారాన్ని, చార్జీలు పెంచడం ద్వారా సామాన్యులు ఇబ్బందిపడకూడదని బంద్ చేయనున్నామని తెలిపారు. ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి, ఏడీబీ, ఆంధ్రాబ్యాంకు యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో రాజోలు బ్యాంకుల వద్ద నిరసన తెలిపి నినాదాలు చేశారు. కార్యక్రమంలో అన్ని బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం

మలికిపురం: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పలువురు వక్తలన్నారు. శంకరగుప్తం గుండాబత్తులవారిమెరక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలుపాటు ఉపాధ్యాయునిగా పనిచేసిన గుబ్బల మురళీకృష్ణ బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కేవీ రాధాకృష్ణ, రేకపల్లి సీతారామయ్య, ఆదినారాయణ, గుండాబత్తుల బాబి, పాటి మహేశ్వరి, రేకపల్లి సూర్యభారతి, భవానీ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న బండారు సంజీవ్

ప్రజలకు అందుబాటులో ఉంటా

రావులపాలెం రూరల్: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తపేట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగు యువత మండల అధ్యక్షుడు కాసురెడ్డి ఆధ్వర్యంలో సంజీవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆయన కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, మండల పరిషత్ ప్రతిపక్షనేత కుడుపూడి శ్రీనివాస్, మైగాపుల గురవయ్యానాయుడు, పడాల బులికొండారెడ్డి, ఆణె ముసలయ్య, సర్పంచ్ కుడుపూడి వెంకటేశ్వర్లు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు వెలగల శ్రీనివాసరెడ్డి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొబ్బరి ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం

కొత్తపేట: కొబ్బరిపంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మరింత ప్రోత్సాహాన్ని అందించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కాపు కల్యాణ మండపం ఆవరణలో ఉభయ గోదావరి జిల్లాల కొబ్బరి వ్యాపారుల సంఘం ఆత్మీయ సమావేశం సంఘ అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటస్వామినాయుడు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కోనసీమలో కొబ్బరిపంటకు ఎంతో ప్రాధాన్యత ఉందని, కొబ్బరి నుంచి వివిధ రకాల ఉత్పత్తులను అందించడం ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కలుగుతుందన్నారు. అనంతరంరెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు సత్యానందరావులను అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు.



మండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు సత్యానందరావులను సత్కరిస్తున్న కోకోనట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఆనందో బ్రహ్మ
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	థర్టీ ప్రేమ

లక్కవరం:

వేణుగోపాల	జయ జానకీ నాయక

శివాలయాలలో పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం: ప్రసిద్ధి చెందిన పలు శివాలయాల్లో సోమవారం భక్తులు పోటెత్తారు. వేకువజామునే శివాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, వాడపల్లి, వసంతవాడ, ర్యాలి, బొబ్బర్లంక తదితర శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. శివునికి అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. వాడపల్లి వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.



టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎంఈవో షేక్ బాబ్జి



హాజరైన ఉపాధ్యాయులు

● మినీ ఇంటర్వ్యూ



దొంగతనాల నియంత్రణకు చర్యలు

పట్టణ ఎస్ఐ బి.జగన్మోహన్‌రావు

● పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో పర్యవేక్షిస్తున్నాం.

● దొంగతనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

పట్టణ శివారు ప్రాంతాల్లో నైట్‌బీట్‌ల నిర్వహణ, పెట్రోలింగ్ తనిఖీలు చేస్తున్నాం.

● ప్రమాదాల నివారణకు తీసుకునే చర్యలు?

సీటుబెల్ట్, హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

● తుని

దోమల బీభత్సం - నివారణ శూన్యం

తుని: పట్టణంలో దోమల బీభత్సం సృష్టిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీల నిర్వహణ, దోమల నివారణ చర్యలను అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారానికి ఒక్కసారి కూడా వార్డుల్లో డ్రైనేజీ పూడికతీత పూర్తిగా తీయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దోమల వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. చీకటి పడితే చాలు దోమల మోతే. ఇంటా బయటా కూర్చోలేని పరిస్థితి. పట్టణంలో అన్ని వార్డుల్లోను ఇదే దుస్థితి. సుఖంగా నిద్రపోవాలంటే దోమల మందు పెట్టుకోవల్సిందే. దోమల పెరగడానికి డ్రైన్లను సక్రమంగా శుభ్రం చేయకపోవడం, పట్టణంలో ఇళ్ల మధ్యలో ఖాళీస్థలాల్లో మురుగునీరు నిల్వ ఉండిపోవడం, శానిటేషన్ అధ్వానంగా ఉండడమే కారణమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏటా పురపాలక సంఘం లక్షల రూపాయలు వెచ్చిస్తోంది. డ్రైన్స్ పొంగి పొర్లడంతో పాటు మురుగునీరు రోడ్లపై కొచ్చి చేరుతోంది. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు పురపాలక సంఘం లక్షల్లో నిధుల బడ్జెట్ కేటాయిస్తోంది.



నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో చేరిన మురుగునీరు

అయితే ఈ నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ

తొండంగి అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై సోమవారం ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. స్థానిక ఎంఆర్సీ భవనంలో ఏర్పాటు చేసిన టెలీకాన్ఫరెన్స్‌లో మండలంలోని నాలుగు కాంప్లెక్సులకు విద్యాశాఖ విధించిన నిబంధనల ప్రకారం సగం మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. మిగిలిన సంగం మంది పాఠశాలల్లో ఉండిపోయారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసే విధానంపై ఉన్నతాధికారులు సమగ్రంగా వివరించారు. ఉపాధ్యాయులు నిబంధనలు పాటించాలన్నారు. ఎంఈవో షేక్ బాబ్జి, కొంజర్ల రమణ, కొయ్యా శ్రీనుబాబు మాట్లాడారు.

‘1న చలో విజయవాడ’



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

తుని రూరల్: ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏపీసీపీఎస్ఈఏ) ఆధ్వర్యంలో స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో ఎంఈవో గీతాదేవి పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. నూతన పెన్షన్ స్కీం వల్ల ఉద్యోగులు ఎంతో నష్టపోతున్నారని, ఈ పద్ధతిని తొలగించి పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలంటూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు భారీ ఎత్తున వచ్చేనెల 1న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుష్కర నీరు విడుదలతో..

ఖరీఫ్ సాగు పనుల్లో రైతుల నిమగ్నం

తునిరూరల్: మెట్ట రైతులకు నీరందించే పుష్కరకాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేయడంతో మండలంలో గవరపేట, తిమ్మాపురం, కొత్తూరు సమీప పంట భూములకు సాగునీరందడంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆకు మడులు సిద్ధం చేసుకున్న రైతులు దమ్ములు చేపట్టి, ఉడుపు పనులు పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు. సకాలంలో పుష్కర కాలువ మరమ్మత్తు పనులు చేపట్టి డెలివరి ఛానల్స్‌ను మెరుగుపరచడంతో అనుకున్నసమయానికి మండలానికి నీరొచ్చి చేరింది. దీంతో పంటకు డోకా ఉండకపోవచ్చంటూ రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.



నాట్లు వేసే పనిలో నిమగ్నమైన రైతు కూలీలు



తిమ్మాపురంలో దమ్ము చేపడుతున్న రైతు

కనకదుర్గ ఆలయంలో లలితా సహస్ర హోమం



హోమం నిర్వహిస్తున్న రుత్విక్‌లు

అన్నవరం: సత్యదేవుని తొలి పావంచా వద్ద కనకదుర్గమ్మ ఆలయంలో అమావాస్య పర్వదినం పురస్కరించుకుని లలితా సహస్ర హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకులు గాడేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో రుత్విక్‌లు క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురోహితులు ముత్య సత్యనారాయణ, చళ్ళపిళ్ళ ప్రసాద్‌శర్మ నిర్వహించగా, యాగకర్తగా ఇంద్రగంటి బెనర్జీ వ్యవహరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విత్తనోత్పత్తి పథకంపై అవగాహన సదస్సు

తుని రూరల్: విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కార్యక్రమం తేటగుంటలో జరిగింది. వ్యవసాయాధికారి అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జునరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. విత్తనోత్పత్తి పథకంలో భాగంగా మండలంలోని పి.పోలవరం, తేటగుంట గ్రామాలను ఎంపిక చేశామన్నారు. రైతులను చైతన్యపరుస్తు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. 20ఎకరాల రైతులను పథకంలో చేర్చి వ్యవసాయశాఖ అధికారుల సూచనలతో విత్తనోత్పత్తి చేసే దిశగా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. దిగుబడికి వచ్చిన విత్తనాలను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర ఇస్తుందని మల్లికార్జునరావు అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, ఆత్మ కమిటీ ఛైర్మన్ గొల్లపల్లి రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లపల్లి నూకరాజు పలువురు రైతులున్నారు.



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రహదారి విస్తరణకు సహకరించాలి

వ్యాపారస్తులతో రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారుల సమావేశం

కోటనందూరు: కోటనందూరు నుంచి తుని రహదారి విస్తరణకు వ్యాపారస్తులందరూ సహకరించాలని తహసీల్దార్ ఏడబ్ల్యూ రూజ్‌వెల్ట్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారులు వ్యాపారస్తులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి రోడ్డు శిథిలావస్థలో ఉన్న సంగతి గుర్తెరిగి విస్తరణకు వ్యాపారస్తులందరూ సహకరించాలన్నారు. ఆర్అండ్‌బీ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ ఈ రోడ్డు విస్తరణకు రూ.18కోట్లతో టెండర్లు పిలిచామన్నారు. ముందుగా కాకరాపల్లి, కోటనందూరులో భాగంగా నాలుగు లైన్లు రోడ్లు వేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ముందుగా రెవెన్యూ సిబ్బంది సహకారంతో రోడ్డు సర్వే చేస్తున్నామన్నారు. ఇందుకు రెండు గ్రామాల వ్యాపారస్థులు సహకరించాలన్నారు. ఈ రోడ్డు సర్వేను సోమవారం నుంచి ప్రారంభమవుతుందని, ఈ నెలలో పనులు మొదలు పెట్టేందుకు అన్నీ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఆర్అండ్‌బీ స్థలంలో ఎంత వరకు ఉంటే అంతవరకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఉప్పరగూడెం నుంచి తుని వరకు 7.5 మీటర్లు చొప్పున రోడ్డును విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో శేషగిరిరావు, తిరుమలరావు, వ్యాపారస్తులు కొండలరావు, కృష్ణ, రమణ, సూరిబాబు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

అయినవిల్లి: వినాయకచవితి పర్వదినం రోజునుంచి 9రోజులపాటు భక్తుల రద్దీ పెరగనున్న దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు, దేవాదాయశాఖ చర్చలు నిర్వహించారు. శనివారం అయినవిల్లి ఎస్ఐ జానీభాషా, ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా జరిగే ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొదటిరోజు ఆలయం వద్ద 30మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్టు కార్యనిర్వహణాధికారి తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తొమ్మిదిరోజులు భారీ వాహనాలను బైపాస్‌రోడ్డు వైపు మళ్లించడం జరుగుతుందని, భక్తులు, గ్రామస్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



సహస్ర దీపాలంకరణ సేవకు గ్రీన్ సిగ్నల్

అన్నవరం: సత్యదేవునికి తిరుపతి వేంకటేశ్వరునికి నిత్యం జరిగే సహస్ర దీపాలంకరణ సేవ ఏవిధంగా జరుగుతుందో ఆవిధంగా నిర్వహించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. రెండు నెలల క్రితం అప్పటి ఈవో కె.నాగేశ్వరరావు ఈసేవను ప్రారంభిం చాలని నిర్ణయించారు. దీనిపై కొందరు అభ్యంతరాలను వ్యక్తం చేయడంతో దేవస్థానం ఆగమ నియమాలు పర్యవేక్షించే శృంగేరి పీఠాధిపతులకు లేఖ రాయగా అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా సహస్ర దీపాలంకరణ చేప ట్టుకోవచ్చునని ప్రత్యుత్తరం ఇచ్చారు. అయితే ఎక్కడ చేపట్టాలో త్వరలో నిర్ణయించి అంచనాలు రూపొందించనున్నట్లు ఈవో జగన్నాథరావు తెలిపారు. దాతలు ముందుకొస్తే వారి సహకారం తీసుకుంటామన్నారు. ఈ ప్రక్రియ మొదలు కావడానికి మూడు నెలలు పడు తుందని అధికారులు చెప్పారు.

కాలుష్య భూతంగా మారుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

● విచక్షణారహితంగా వాడకం ● ఇష్టానుసారం డంపింగ్ ● ప్రకృతితో చెలగాటం

తొండంగి అర్బన్: ఒక పక్క పచ్చదనం కోసం ప్రభుత్వం వనంతో మనం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నా మనిషి తన అవసరాల కోసం విచక్షణారహితంగా వాడుతున్న ప్లాస్టిక్‌పై ఎటువంటి నియంత్రణా లేకపోతుండడంతో పర్యావరణం మొత్తం కాలుష్యకాసారంగా మారిపోతోంది. మారిన జీవన విధానంలో మనిషి తన అవసరాల కోసం కొత్త ఉపకరణాలను కనిపెట్టే క్రమంలో తనను తానే ధ్వంసం చేసుకోవడానికి పుట్టించిన పదార్థంగా ప్లాస్టిక్‌ను చెప్పకోవచ్చు. ఆహారం, తాగునీరు, కనీసం పిల్లలు తినే చాక్లెట్‌ను సైతం ప్లాస్టిక్ ప్యాక్ నుంచి తీసి తినే రోజులను మనం కళ్లారా చూస్తున్నాం. కోట్లమంది రోజు వారీ వినియోగం నుంచి వచ్చిపడుతున్న టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు తీవ్ర కాలుష్యాన్ని కలుగజేస్తూ పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. వీటికి మించి ఎవరికి వారు వాడి వదిలి వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడపడితే డంపింగ్ చేయడం వల్ల పచ్చని పరిసరాలు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఎన్నేళ్లయినా మట్టిలో కలిసిపోని గుణమున్న ప్లాస్టిక్ భూమి పైపొరలలోనే ఉండిపోతుంది. వర్షపునీటిని కూడా భూమిలోకి ఇంకకుండా చేస్తూ భూగర్భజలాల సమస్యను కూడా సృష్టిస్తున్నాయి. వర్షాభావ స్థితిని తెచ్చిపెట్టి కరువుకాటకాలకు కారణమవుతోంది. ప్లాస్టిక్‌ను తగ్గించాలని ప్రచారం తప్ప వాటి తయారీని తగ్గించడంలో ఎటువంటి నియంత్రణ లేదు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై చట్టాలు ఏమంత పదునుగా లేవు. ఇవిగాక విందులు, వినోదాల్లో ప్లాస్టిక్ వినియోగం మరింత అధికంగా ఉంటోంది. టేబుల్‌పై వేసే ప్లాస్టిక్ షీట్లు, ప్లేట్లు కేజీల కొద్దీ ఉంటున్నాయి. వీటివల్ల మరింత ప్రమాదకర పరిణామాలు జరుగుతున్నాయి. ఒక్క పెళ్లిళ్ల సీజన్‌లోనే రోజుకు లారీల కొద్దీ ప్లాస్టిక్ షీట్ల వ్యర్థాలు బయటకు వస్తున్నాయి. వీటిని రీసైక్లింగ్ చేసే ప్రక్రియపై సరైన విధానం లేదు. వాటిని డంప్ చేసే ప్రదేశాల్లో కనీసం గడ్డి కూడా మొలకెత్తడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా రూపుమాపకపోతే భవిష్యత్తులో ప్రకృతి సమతుల్యతకు మరింత ప్రమాదం తప్పదని పర్యావరణ వేత్తలు అంటున్నారు.


ఇష్టానుసారం వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డు పక్కన పడేసిన దృశ్యం

జీఎస్టీ అమలు తీరుపై గందరగోళం

● దేవస్థానం సిబ్బంది మధ్య చిచ్చురేపుతున్న పన్ను విధానం
● అవగాహన సదస్సులో బయటపడ్డ విభేదాలు

అన్నవరం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ విధానం ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో గందరగోల పరిస్థితి నెలకొంది. కొన్ని బిల్లులకు సంబంధించి చెల్లింపుల వ్యవహారంలో అకౌంటింగ్ అధికా రులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ విభేదాలు అవగాహన సదస్సులో బయటపడ్డాయి. సోమవారం కమర్షియల్ ట్యాక్స్ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యోగులు లేవనెత్తిన పలు అభ్యంతరాలను వారు నివృత్తి చేశారు. అయితే చిన్న చిన్న బిల్లులకు జీఎస్టీ పరిధిలో లేని వాటికి బిల్లులకు పెండింగ్ పెడుతుండడంపై సిబ్బంది మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరించారు. సిబ్బంది అంతా మీలో మీరు పడంటూ అన్న విధంగా వ్యవహరించారని సమావేశం అనంతరం పలువురు ఉద్యోగులు బాహటంగా చర్చించుకున్నారు. అయితే జీఎస్టీ విధానంతో అన్నవరం దేవస్థానానికి భారీ మొత్తంలో పన్నులు చెల్లించే పరిస్థితులు ఉన్నాయి. వీటిని దేవస్థానం భరించకుండా సంబంధిత చెల్లింపుల వ్యక్తుల నుంచే వసూలు చేసే విధంగా నిబంధనలను పెటాల్సి ఉంది. కార్యక్రమంలో కమర్షియల్ ట్యాక్స్ అధికారి లోకేష్, అకౌంటెంట్ యనమల అప్పారావు సిబ్బంది ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


జీఎస్టీ అధికారుల నడుమ సిబ్బంది వాదోపవాదనలు

లబ్ధిదారుల ఎంపికలో భాగస్వాములు కావాలి

● క్రమశిక్షణకు మారుపేరు టీడీపీ కార్యకర్తలు ● తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణన్



తొండంగిలో కార్యకర్తల వాహనాన్ని ప్రారంభిస్తున్న యనమల


తునిలో కార్యకర్తలతో కలసి గ్రామంలో పర్యటిస్తున్న యనమల

తొండంగి అర్బన్: టీడీపీ నాయకులు, కార్యకర్తలంతా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. సోమవారం ఆయన కార్యకర్తలతో కలిసి శృంగవృక్షం, దానవాయిపేట, ఒంటిమామిడి గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు ప్రజాదరణే ముఖ్యమని గ్రహించాలన్నారు. పార్టీ సీనియర్ నాయకులు చూపిన బాటలో పయనించి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీని పటిష్టపరచాలన్నారు. సారిపల్లి బాబూరావు, పేకేటి హరికృష్ణ, యజమాని, సిద్ధా ముత్యాలరావు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి పాటు పడుతున్నామన్నారు. కోట్ని నాగేశ్వరరావు, గునిమానికల వెంకట్రాజు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు, బంటుపల్లి అన్వేష్, నేమాల దండుబాబు, పిల్లి బాబ్జి, జ్యోతుల కాశీ పాల్గొన్నారు.

తుని: స్థానిక కార్యాలయం నుంచి తణుకు శిక్షణా తరగతులకు వెళ్లే కార్యకర్తల వాహనాన్ని శివరామకృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ కార్యకర్తలకు నాయకత్వ లక్షణాలను అలవర్చేందుకే పార్టీ అధిష్టానం తణుకులో శిక్షణా తరగతులు నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తలపైన ఉందన్నారు. రోడ్లు నిర్మాణంలో ప్రభుత్వ భవనాలు నిర్మించడంలో, పింఛన్లు అందించడంలో, గృహ నిర్మాణ పథకంలో ఇళ్లు మంజూరు కావడంలో నియోజకవర్గానికి అధికసంఖ్యలో తీసుకొచ్చిన ఘనత ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఏఎంసీ చైర్మన్X యనమల కృష్ణుడుల దేనన్నారు. శిక్షణకు వెళ్లిన కార్యకర్తలు గ్రామాల్లో కార్యకర్తలను చైతన్య పర్చాలన్నారు. కార్యక్రమంలో మళ్ళ గణేష్,దిబ్బ శ్రీను, జల్లు వాసు, సప్పా సత్యనారాయణ, చందక భాస్కరరావు, రంగాల గోవిందు, గురజాపు సత్యదేవ్, బంగారు సింహాచలం, బోడపాటి నాగమణి, అల్లు రాజు, పల్లేల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో లాభసాటి వ్యవసాయం

కోటనందూరు: రైతులు ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయశాఖ ఏడీ డీకే మల్లిఖార్జునరావు అన్నారు. సోమవారం కోటనందూరులో రైతులతో విత్తనోత్పత్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవాలన్నారు. ఈ విధంగా తయారు చేసుకోవటం వల్ల విత్తనాల సమస్య ఉండదని, నకిలీ విత్తనాల బెడద తగ్గుతుందని అన్నారు. అలాగే రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ వాడాలని సూచించారు. రసాయన ఎరువుల వల్ల భూసారం తగ్గి, దిగుబడులు తగ్గుతాయన్నారు. భూసారం పూర్తిగా పాడవుతుందన్నారు. రైతులు ఈ విషయాలను గ్రహించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవోలు వాణి, నరసింహం, ఎంపీటీసీ చింతల వెంకటరమణ, ఏఏవో జగ్గప్పరావు పాల్గొన్నారు.


విత్తనోత్పత్తి సమావేశంలో మాట్లాడుతున్న ఏడీ మల్లికార్జునరావు

అంగన్‌వాడీ సెంటర్లలో కూరగాయల పంటలు

కోటనందూరు: అంగన్‌వాడీ సెంటర్ న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటుకు అంగన్‌వాడీ రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని తహసీల్దార్ రూజ్‌వెల్ట్ అన్నారు. సోమవారం కార్యాలయంలో రెవెన్యూ, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూజ్‌వెల్ట్ మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్ వద్ద కూరగాయల పంటలు పండించాలని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమణమ్మ, వీఆర్వోలు కృష్ణ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాణా, భవాని, రాంబాబు పాల్గొన్నారు.

ఫొటో రైటప్: (21కోటనందూరు

మూడు రోజుల పాటు విద్యుత్ నిలిపివేత

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడులో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించి మరమ్మతుల నిమిత్తం ఈనెల 22నుంచి 24 వరకూ ఉదయం 7గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఏఈ చల్లా రవిశంకర్ తెలిపారు. రైతులు గ్రామస్థులు సహకరించాలని కోరారు.

కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూ తేదీల మార్పు

రాజమహేంద్రవరంరూరల్: ఈ నెల 22వ తేదీని వివిధ కార్పొరేషన్‌ల కింద సబ్సీడీతో కూడిన ఇంటర్వ్యూలు ఈనెల 23వ తేదీకి మార్చినట్లు రూరల్ ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. ఇండియాఓవర్‌సీస్ బ్యాంక్ బాలాజీపేట, స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా కోలమూరు, మోరంపూడిలలో నిర్వహించవలసిన ఇంటర్వ్యూలు బ్యాంక్‌ల సమ్మెకారణంగా వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఇంటర్వ్యూలు నిర్వహించే బ్యాంకుల వివరాలు ఐవోబీ బాలాజీపేట బ్రాంచ్ ఉదయం 10గంటలకు, ఐవోబీ కోలమూరు బ్రాంచ్ మధ్యాహ్నం 2.30కి, ఎస్‌బీఐ మోరంపూడి సాయంత్రం 4గంటలకు ఆయా బ్రాంచీల వద్ద, బీవోబీ హుక్కుంపేట, సెంట్రల్ బ్యాంక్ ధవళేశ్వరం, సెంట్రల్‌బ్యాంక్ కాతేరు, ఎస్‌బీఐ హుక్కుంపేటలకు సంబంధించి మధ్యాహ్నం 2.30కి మండల కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రమణారెడ్డి తెలిపారు.

ఇళ్లపట్టాల కోసం దివ్యాంగుల వినతి

రాజమహేంద్రవరం రూరల్: దివ్యాంగులమైన తమకు ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలంటూ రూరల్ మండలం కోలమూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు కొడమంచిలి కోటిబాబు జిల్లాకలెక్టర్‌కు వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 65మంది దివ్యాంగులు ఉన్నారని తమకు ఎలాంటి ఆధారం లేదని సహృదయంతో తమకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కోలమూరు గ్రామంలో పీడబ్ల్యూడీ, దేవాదాయశాఖ, అసైన్డ్ భూములు సుమారు 9.50ఎకరాలు ఉన్నాయని వాటిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి దర్జాగా అమ్ముకుంటున్నారని తెలిపాడు. పీడబ్ల్యూడీకి చెందిన 560/1బి నుంచి 565/1బిలోగాని దేవాదాయశాఖకు సంబంధించి 541లోగాని 1977లో అసైన్డ్ చేసిన ఆర్ఎస్ నెంబర్ 660 లోగాని ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు చెప్పాడు.

పారిపోయిన విద్యార్థిని ప్రిన్సిపాల్‌కు అప్పగింత

తుని: వెస్ట్ బెంగాల్ హిమాలి బోర్డింగ్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న శెమిమ్ అలామ్ ఈ నెల 19న పాఠశాల నుంచి పారిపోయాడు. తుని రైల్వే స్టేషన్‌లో తిరుగుతుండగా నైట్‌బీట్ కానిస్టేబుల్ బాలుడుని గుర్తించాడు. వివరాలు అడుగగా కోల్‌కతా నేతాజీ నగర్‌కు చెందిన బషీర్‌అలాం కుమారుడినని చెప్పాడు. పాఠశాల నుంచి పారి పోయి వచ్చినట్టు చెప్పడంతో ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌కు జీఆర్‌పీ ఎస్ఐ బి.రోహిణిపతి సమాచారం చేరవేశాడు. దీంతో సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్‌కు అప్పగించారు.

● సినిమా గైడ్

వీఎస్ మహల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

అభివృద్ధి ఆ గ్రామాలకేనా?

రోడ్లు వేశారు అప్రోచ్‌లు వదిలారు ● ఇళ్లలోనే నిలిచిపోతున్న మురుగు నీరు

రాజమహేంద్రవరం రూరల్: మండలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద సుమారు రూ.11కోట్ల నిధులు వచ్చినా అధికారుల అలసత్వంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. కార్యాలయంలో కూర్చుని కొంతమంది నాయకులు, జన్మభూమి కమిటీ సూచించిన పనులకే ప్రాధాన్యాన్నిస్తున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటికి ఎస్టిమేట్లు తయారు చేసి ప్రతిపాదనలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని తొర్రేడు దళితవాడలో లక్షలాది రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. అయితే డ్రైనేజీల ద్వారా వచ్చే మురుగునీరు పోవడానికి మాత్రం ప్రధాన డ్రైనేజీకి కలపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. వర్షం పడితే మరింత దారుణంగా ఉంటుందని, మురికినీరు పోయే మార్గం లేకపోవడంతో డ్రైనేజీ నీరు ఇళ్ళలోకి చేరుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మీదకు వెళ్ళాలంటే కొబ్బరిమట్టలు వేసుకుని వాటిపై నడుచుకుని వెళ్ళాల్సిన పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా కొన్ని కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు లేవు. మరికొన్ని ప్రాంతాల్లో డ్రైన్లు లేవు.

అధికారుల దృష్టంతా కొన్ని గ్రామాలపైనే

రూరల్ మండల పరిషత్ అధికారుల దృష్టి, అభివృద్ధి ఆ రెండు గ్రామాలపైనే ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు.



తొర్రేడులోని దళితవాడలో అప్రోచ్ లేని రోడ్డు

రూరల్ మండల పరిధిలో 10గ్రామాలున్నాయి. వాటిలో శాటిలైట్ సిటీ, హుకుంపేట డి-బ్లాక్, రామకృష్ణనగర్‌లోని కొన్ని ప్రాంతాలు, వరలక్ష్మి కాలనీ, ధవళేశ్వరంలోని కొన్ని ప్రాంతాలు, తొర్రేడు, కాతేరు, పిడింగొయ్యి తదితర గ్రామాల్లోని కొన్ని ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. అలా కాదని, మండల పరిషత్ నిధుల నుంచి కోలమూరు పంచాయతీ పరిధిలోను, రాజవోలు గ్రామానికి సింహభాగం కేటాయిస్తూ తమ గ్రామాలను విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ గ్రామాల్లో కూడా మండల పరిషత్ నిధుల నుంచి నాయకులు సూచించిన చోటే ప్రతిపాదనలు చేస్తున్నారు గాని ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని కోలమూరు వాసులు వాపోతున్నారు. తమ ప్రాంతానికి మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ ఎంపీడీవో, గ్రామ కార్యదర్శికి వినతి పత్రం ఇచ్చామని వారు వివరించారు. ఈ విషయమై రూరల్ ఎంపీడీవో రమణారెడ్డిని వివరణ కోరగా తమకు ఎలాంటి వినతిపత్రం రాలేదని చెప్పారు. అధికారులు తమ స్వప్రయోజనాలు ఆశించకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేస్తే బాగుంటుందని గ్రామస్థులు కోరుతున్నారు.

సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లు నెలకొల్పాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎంఆర్వో, ఎంపీడీవో

రాజమహేంద్రవరం రూరల్: మండల పరిధిలోని పది గ్రామాల్లోను సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లు నెలకొల్పాలని రూరల్ తహసీల్దార్ పోసియ్య, ఎంపీడీవో రమణారెడ్డి అధికారులకు తెలిపారు. మీ కోసం కార్యక్రమం అనంతరం పంచాయతీ కార్యదర్శులతోను, వీఆర్వో, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతోను సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని వెంకటనగరం గ్రామంలో మాత్రమే యూనిట్ పూర్తయి మంచి ఫలితాలనిస్తోందన్నారు. హుకుంపేట, శాటిలైట్ సిటీ గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయన్నారు. కొన్ని గ్రామాల్లో స్థల సేకరణ కూడా కాలేదని, వీఆర్వోలు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ యూనిట్లు త్వరితగతిన పూర్తి అయ్యేలా చొరవ చూపాలని కోరారు. మీ కోసం కార్యక్రమంలో 11అర్జీలు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్కులు



సమాచార కేంద్రం దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్: మండలపరిధిలోని బొమ్మూరులో గల తహసీల్దార్ కార్యాలయంలో సమాచార కేంద్రాలు (హెల్ఫ్ డెస్కులు) ఏర్పాటు చేసినట్టు రూరల్ తహసీల్దార్ పోసియ్య తెలిపారు. మండలంలోని తమ సమస్యలపై వచ్చిన లబ్ధిదారులకు ఏ సమస్యకు, ఏ అధికారిని కలవాలో సులభంగా తెలుసు కునేందుకు వాటిని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అధికారులు ఫీల్డ్ విజిట్‌కి వెళ్ళి, కార్యాలయంలో అందుబాటులో లేని సమయంలో అర్జీలను కూడా స్వీకరించేలా త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని రిజిస్టర్‌లో నమోదు చేస్తామని తహసీల్దార్ పోసియ్య చెప్పారు.

హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా సత్తిరాజు



అధ్యక్షుడు సత్తిరాజు కార్యదర్శి జయ్‌కుమార్

ధవళేశ్వరం: సర్‌ఆర్థర్ కాటన్ గోదావరి ఇరిగేషన్ ఎంప్లాయిస్ పరస్పర సహాయక గృహనిర్మాణ సహకార సంఘం అధ్యక్షుడిగా సిరిగినీడి సత్తిరాజు, కార్యదర్శిగా ఎస్.జయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2015-16లో నిర్వహించిన సొసైటీ ఎన్నికల్లో సత్తిరాజు ప్యానల్ అత్యధిక మెజారిటీలో గెలుపొందారు. 2017-18వ సంవత్సరానికి సొసైటీ కార్యవర్గం ఎంపికకు సంబంధించి ఎన్‌జీవో అసోసియేషన్ హాలులో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడిగా ఎస్.సత్తిరాజు, కార్యదర్శిగా ఎస్.జయ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎస్.డాలియోల్, కోశాధికారిగా పీఎస్ శేషుకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జేఏసీ ఛైర్మన్ బొబ్బిలి శ్రీనివాసరావు, కన్వీనర్ బి.లక్ష్మణుడు, జిల్లా ఎన్‌జీవో ఉపాధ్యక్షుడు, పి.రాజబాబు, టెక్నికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వీ సూర్యనారాయణరాజు, ఐఎన్‌టీయూసీ నాయకుడు డి.కృపారావు, సీఐటీయూ నాయకుడు వై.రామభద్రరావు, ఎం.ఏడుకొండలు, పలువురు ఉద్యోగులు అభినందించారు.

ఉపాధ్యాయులు సాంకేతిక విధానాల్ని అలవర్చుకోవాలి

కడియం: ఉపాధ్యాయులు ఆధునిక సాంకేతిక విధానాలను సద్వినియోగం చేసుకుని పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యేలా బోధించడానికి స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు ఉపయోగపడతాయని ఎంఈవో వి.లజపతిరాయ్ అన్నారు. వీరవరం ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన స్కూల్ కాంప్లెక్సు సమావేశం, మన టీవీ ద్వారా ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధనలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. తరగతిగదిలో బోధనలో విజయవంతం అయ్యేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్సు ఛైర్మెన్ జయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్కూల్ కాంప్లెక్సు సమావేశం

'పలుకు' పాఠశాలలో చిరంజీవి జన్మదిన వేడుకలు



పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ధవళేశ్వరం: సినీనటుడు చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు స్థానిక పలుకు మూగా, చెవిటి దివ్యాంగుల ఆశ్రమపాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ అధ్యక్షుడు కేవీ చలపతిరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ వేడుకల్లో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు. విద్యార్థుల మధ్య కేక్ కట్‌చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

గ్యాస్ సమస్యలకు పరిష్కారం

కోరుకొండ: మండలం శ్రీరంగపట్నం గ్రామంలో వంట గ్యాస్ పంపిణీలో ఎదురైన సమస్యలకు పరిష్కారం లభించింది. గ్రామంలో ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేయడంలేదని అదనంగా సొమ్ము వసూలు చేస్తున్నారంటూ శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు సమాచార హక్కు చట్టం బృందానికి ఫిర్యాదు చేశారు. దీనిపై సంబంధిత బృందం గ్రామంలో ఎంఎస్‌వో రామారావు సమక్షంలో బృందం నాయకులు నాగేశ్వరరావు, విజయబారతీ, శ్రీలక్ష్మి, ఎస్.కుటుంబరావు తదితరులు గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరిపారు. ఎట్టకేలకు నిబంధనల ప్రకారం ఇంటింటికీ గ్యాస్ అందజేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం దొరికింది.

ఏడీబీ రోడ్డు విస్తరణ.. భూసేకరణకు ప్రతిపాదనలు

రాజానగరం: ఏడీబీ రోడ్డు విస్తరణలో భాగంగా సామర్లకోట నుంచి రాజానగరం వెళ్లే మార్గాన్ని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరణ, రహదారిని ఆనుకుని ట్రంపెట్ రోడ్డు వేసేందుకు రైతులు నుంచి అవసరమైన భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు రాజానగరం తహసీల్దార్ జి.అనంతలక్ష్మి సత్యవతిదేవి సోమవారం తెలిపారు. మండలంలో కానవరం శివారు రామస్వామిపేటలో సర్వే నంబరు 705/1ఎ, 708/2బి వగైరాలు, రాజానగరంలో 200/1; 2001/1ఎ; 122/1బి, 2 వగైరాలు నుంచి ప్రభుత్వం భూసేకరణకు ప్రతిపాధించిందన్నారు. ఇందుకు సంబంధించి ఆయా గ్రామాల్లోని రైతులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత రైతులంతా ఈనెల 23, 24, 31 తేదీల్లో రాజమహేంద్రవరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి హాజరై భూమిపై హక్కును రుజువుచేసే ధ్రువపత్రాలు దాఖలు చేయాల్సి ఉంటుందని రైతులంతా సహకరించాలని ఈ సందర్భంగా తహసీల్దార్ కోరారు.

ప్రజావాణికి పలు దరఖాస్తులు

కోరుకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి మీకోసం కార్యక్రమంలో పలువురు సమస్యలపై ఫిర్యాదు చేశారు. మండలంలోని పలుగ్రామాల నుంచి రేషన్‌కార్డులు కావాలని, పింఛన్లు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపీడీవో ఇ.మహేశ్వరావు, ఈవోపీఆర్‌డీ భగవాన్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామరెవెన్యూ అధికారులు ఐపీడీఎస్ సీవో సీతారామలక్ష్మి, పంచాయతీ రాజ్ జేఈ రామకృష్ణ పాల్గొన్నారు.

రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు

కోరుకొండ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీరంగపట్నం గోదావరి గ్రామీణ బ్యాంక్, విజయాబ్యాంక్, బూరుగుపూడి విజయా బ్యాంక్ పరిధిలోని గ్రామాల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూల్లో ఎంపీపీ బుద్దా నూకరత్నం, జెడ్పీటీసీ మళ్ల వెంకటరత్నం, జన్మభూమి కమిటీ సభ్యులు అడపా వీరబాబు, ఇసుపాటి ప్రదీప్‌కుమార్, దిడ్డి మాదవరావు, రేయిలేసి లక్ష్మి, బూసి ధర్మారావు, తెలగంశెట్టి వెంకటలక్ష్మి, అల్లు జయశ్రీ, బుద్దాబాపూజీ, మళ్ల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్

కోరుకొండ: కోరుకొండ మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు సోమవారం బంద్ పాటించాయి. కర్నూలు ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై విద్యార్థి సంఘం నాయకులు దాడిచేయడాన్ని ఖండిస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఈ బంద్‌ను పాటించాయి. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు బంద్‌ను పాటించి తమ నిరసన తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ వారా పాప



పాల్గొన్న మహిళలు

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

కడియం: మహిళలు స్వయంకృషితో ఎదిగినపుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమని కడియపులంక సర్పంచ్ వారా పాప తెలిపారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుర్రిలంకలో మహిళలకు ఉచితకుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆమె సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగాలలో రాణించాలని అపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉండమట్ల సుబ్బలక్ష్మి, జీఎంఆర్ ప్రతినిధి జె.మనోహర్, హెచ్ఎం విజయలక్ష్మి పలువురు మహిళలు పాల్గొన్నారు.

25 నుంచి వరసిద్ధి వినాయక ఉత్సవాలు ప్రారంభం

దివాన్‌చెరువు: లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 25 నుంచి ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సోమవారం తెలిపింది. 25నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్స వాలు 2 వరకూ జరుగుతాయన్నారు. సెప్టెంబరు 3న స్వామివారి ఊరేగింపు, నిమజ్జనోత్సవం ఉంటుందని అలాగే అదే నెల 10న భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు. వినాయక చవితి పర్వదినాన ప్రతిఇంటికి స్వామివారి ప్రసా దం, వ్రతకల్ప అక్షితలు, పెన్నులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఉత్సవా లు జరిగే తొమ్మిది రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది.

దామిరెడ్డిపల్లి ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం

కడియం: మండల పరిధిలోని దామిరెడ్డిపల్లి గ్రామంలో నెంబర్-1, నెంబర్-2 ప్రాథ మిక పాఠశాలలలో పనిచేసి ఇటీవల బదిలీపై వేరే పాఠశాలలకు వెళుతున్న ఉపాధ్యాయులను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ షేక్ తానీషాబేగం మాట్లాడుతూ సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని కొనియాడారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన సేవలు అభినందనీయం అన్నారు. ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి అయినా మీరు ఏ ప్రాం తంలో ఉన్నా మా ఊరిని మా బడిని మర్చిపోవద్దంటూ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎన్.లలిత, జి.నాగవేంద్రరావు, ఎన్.శివరామకృష్ణను శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ తానీషాబేగం, షేక్ సిద్దయ్య, ఎంపీటీసీ రంపం గోపాలకృష్ణ, ముద్రగడ జమీ, బొర్రా వీరవెంకట సత్యనారాయణ, ధర్మాసనం శివ, గాజుల రత్తయ్య, జి.స్వామి, ఎంఈవో వి.లజపతిరాయ్, పాస్టర్ రతన్‌రాజు, వీరవరం హెచ్ఎం జయలక్ష్మి, పి.సుజాత, జేపీ రాము. తదితరులు పాల్గొన్నారు.

‘ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం’

కడియం: ప్రతి ఒక్కరు ఐకమత్యంతో మెలగాలని అపుడే అభివృద్ధి సాధ్యమని వేమగిరి మాజీ సర్పంచ్ డా.వెలుగుబంటి వెంకటాచలం(నాని) తెలిపారు. టీడీపీ ఎస్సీసెల్ నాయకులు కాగిత సన్యాసిరాజు జన్మదిన వేడుకలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో డా.నాని మాట్లాడుతూ సన్యాసిరాజు అందరితోను ఎంతో సోదరభావంతో మెలగుతారని తెలిపారు. ఈ సందర్భంగా సన్యాసిరాజును ప్రజాప్రతినిధులు గజమాలతో ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావిపాటి భూపతిరాజు, జంగా శ్యామ్, ఈడుపుగంటి అబ్బాస్, అల్లంపల్లి వీరబాబు, మాకే భూషణం, గొల్లపల్లి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



సన్యాసిరాజును గజమాలతో సత్కరిస్తున్న వేమగిరి ప్రజాప్రతినిధులు

ఆహ్లాద బోధనకు ‘విందాం.. నేర్చుకుందాం’



కడియం పాఠశాలలో ‘విందాం- నేర్చుకుందాం’ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో

కడియం: పాఠశాలల్లో ఆహ్లాదబోధనకు ‘విందాం.. నేర్చుకుందాం..’ అనే కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఎంఈవో వి.లజపతిరాయ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాస్కర్‌నగర్ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో నేటి నుంచి ప్రారంభమయ్యే రేడియో పాఠాలు ఉపాధ్యాయులు, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా చేశారని ఎంఈవో లజపతిరాయ్ అన్నారు. రేడియో పాఠాన్ని పిల్లలు ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టి.నాగమణి, కె.లక్ష్మణకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల బంద్



గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న కాన్వెంట్స్ యాజమన్యాలు, ఉపాధ్యాయులు

రాజానగరం: కర్నూలు జిల్లాలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటనలో పరామర్శించేందుకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల కార్యదర్శి పుల్లయ్యపై విద్యార్థి సంఘాల దాడిని నిరసిస్తూ రాజానగరంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సోమవారం స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈసందర్భంగా మండల కేంద్రమైన రాజానగరంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలను మూసి వేసి రాజానగరం గాంధీబొమ్మ సెంటర్‌లో తన నిరస న తెలియజేశాయి. పరామర్శించేందుకు వెళ్లిన నాయకులపై ఇటువంటి దాడులు చేయడం అన్యాయమని వారు వాపోయారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అసోసియేషన్ తరపున తీర్మానించారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి సాయి బాబా మందిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, కార్యదర్శి వీరవెంకట్రావు, కోశాధికారి జయరాజ్, గౌరవ అధ్యక్షుడు ఆర్‌వీఎస్ఎస్ ప్రసాద్, శ్రీను, దివ్య స్కూల్, హర్షవర్ధన వివిధ గ్రామాల్లోని కాన్వెంట్స్ యాజమన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.